RNI No.TELTEL/2005/16755
# ప్రజాబలం
PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక
Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ | 05 సెప్టెంబర్ 2025 శుక్రవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:81

## ప్రజలకు సమస్యలు వచ్చినప్పుడు రాజకీయాలకు అతీతంగా మానవత్వంతో వ్యవహరించాలి రేవంత్ రెడ్డి






**కామారెడ్డి ,నిజామాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** ప్రజలకు సమస్యలు వచ్చినప్పుడు రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ మానవత్వంతో వ్యవహరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. వరదల కారణంగా నష్టపోయిన కామారెడ్డి జిల్లాలో తీసుకునే చర్యలు సంక్షోభ నివారణలో ఒక మాడల్ జిల్లాగా నిలవాలని అన్నారు. సహాయక చర్యలకు సంబంధించి అధికారులు పరిష్కారాలతో అంచనాలు సిద్ధం చేయాలని చెప్పారు. వారి అంచనాల ఆధారంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని, 15 రోజుల తర్వాత మరోసారి పరిస్థితులను సమీక్షిస్తామని చెప్పారు. వరదల వల్ల దెబ్బతిన్న ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం ముఖ్యమంత్రి సమీకృత కలెక్టరేట్ భవనంలో ఉన్నతస్థాయి సమావేశంలో పరిస్థితులను సమీక్షించారు. ప్రజలను ఆదుకోవడానికి తీసుకోవలసిన చర్యలపై అదికారులకు పలు సూచనలు చేశారు. ఇలాంటి విపత్కర పరిస్థితులు తలెత్తినప్పుడు ప్రభుత్వానికి సంబంధించి అన్ని శాఖల మధ్య సమన్వయం చాలా అవసరమని నొక్కి చెప్పారు. వరదలొచ్చినప్పుడు దాని ప్రభావం, పర్యవసనాలు నీటి పారుదల, వ్యవసాయం, విద్యుత్, రోడ్లు భవనాలు, మున్సిపాలిటీ.. ఇలా ఒకదానిపై ఇంకొకటి ఆధారపడి ఉంటుందని అన్నారు. శాఖల మధ్య సమన్వయం లోపిస్తే ఇబ్బందులు తలెత్తుతాయని పలు అంశాలను ఉదహరించారు.

వరదల వల్ల ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో జరిగిన నష్టంపై ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో రోజంతా ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి చర్చించాలని ఇంచార్జీ మంత్రి ధనసరి సీతక్క కి సూచించారు. ఉమ్మడి జిల్లాకు సంబంధించి జరిగిన నష్టంపై అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అంచనాలు రూపొందించి, ప్రతిపాదనలు తయారు చేయాలని చెప్పారు. అధికారుల ప్రతిపాదనలపై తక్షణం నిధులను విడుదల చేసి ప్రజలను ఆదుకుంటామన్నారు. కామారెడ్డిలో గతంలో ఎప్పుడూ లేనంత వర్షం కురవడం, భారీ వరదల సమయంలో ఎమ్మెల్యే , ఎస్టీఆర్ఎఫ్ (SDRF), ఆయా శాఖల అధికారులు ప్రజలకు సహకరించారని చెబుతూ, ఆపత్కాలంలో సిబ్బంది రోజుకు 24 గంటలు పని చేశారంటూ ముఖ్యమంత్రి వారికి అభినందనలు తెలిపారు. సిబ్బంది బాగా స్పందించినప్పటికీ శాఖల మధ్య కొంత సమన్వయ లోపం కనిపించిందన్నారు.

ఎరువుల విషయంలోనూ క్షేత్రస్థాయిలో గందరగోళ పరిస్థితులు తలెత్తకుండా చూడాలని, ముఖ్యంగా రైతు వేదికల వద్ద సమావేశాలు ఏర్పాటు చేసి ముందుగానే టోకెన్లు జారీ చేయడం వంటి చర్యలు తీసుకోవాలని చెప్పారు. యూరియా అందుబాటులో ఉన్నా ఒక్కసారిగా ఎక్కువ మంది లైన్లో నిలబెట్టడం ద్వారా చివరన ఉన్న వారు సహనం కోల్పోయే పరిస్థితి ఉత్పన్నమవుతుందని, యూరియాకు సంబంధించి స్థానికంగా సమన్వయం చేసుకోవాలని చెప్పారు. వరదలొచ్చినప్పుడు ఎదుర్కొనడానికి తక్షణం తాత్కాలిక చర్యలు తీసుకున్నప్పటికీ భవిష్యత్తులో ఇలాంటిసందర్భాలను నివారించడానికి, ప్రణాళికా బద్ధమైన శాశ్వత పరిష్కారాలు ఉండాలన్నారు. విపత్తు సహాయం విషయంలో నిబంధనల మేరకు కేంద్రం నుంచి నిధులు రాబట్టుకోవాలని అధికారులకుచెప్పారు. వరదల్లోచిక్కుకుని ప్రాణాలు కోల్పోయివారికుటుంబాలకు ఈ సందర్భంగా పరిహారానికిసంబంధించినపత్రాలను అందించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు ధనసరి అనసూయ సీతక్క , పొంగులేటి శ్రీనివాస రెడ్డి , సలహాదారు షబ్బీర్ అలీ , ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ , ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ , ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస రెడ్డి , మదన్ మోహన్ రావు , సుదర్శన్ రెడ్డి , కాటిపల్లి వెంకట రమణారెడ్డి , తోట లక్ష్మీకాంతరావు , జిల్లా కలెక్టర్ , ఎస్పీ తో పాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో అమిత్ షా ను కలిసి వినతి పత్రం ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి బృందం



వార్తా 2 లో





**ఖైరతాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**

ఖైరతాబాద్ శ్రీ విశ్వ శాంతి మహాగణపతిని గురువారం దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె కేశవ రావు.

స్వాగతం పలికిన ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు.

## అందోల్ లో విద్యా ప్రగతికి పెద్దపీట మంత్రి దామోదర్ రాజనర్సింహ

### ప్రభుత్వ విద్యాసంస్థల్లో పారిశుద్ధ కార్యక్రమాల్లో మున్సిపల్ సిబ్బంది భాగస్వామ్యం చేయాలి



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 04 ( ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** అందోల్ నియోజకవర్గంలో విద్యా ప్రగతి పెద్దపీట వేస్తున్నామని, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు, గురువారం అందోల్,చౌటకూర్, మండలాల్లోని పలు అభివృద్ధి, సంక్షేమ, ప్రభుత్వ విద్యా సంస్థలలో, రూ, 31.24, కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు, ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడారు, రాష్ట్రంలో అందోల్ నియోజకవర్గాన్ని విజ్ఞాన భాండాగారంగా తీర్చిదిద్దేందుకు అన్ని రకాల విద్యాసంస్థలు, రానున్న మూడు సంవత్సరాలలో దశలవారీగా పటిష్టమైన ప్రణాళికతో ముందుకెళున్నట్లు మంత్రి తెలిపారు, విద్యాసంస్థలలో కావలసిన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు,



ముందుగా చౌటకూర్ మండలం సుల్తాన్పూర్ లో 6.20, కోట్లతో నిర్మించనున్న కేజీబీవీ, పాఠశాల భవనం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు, అనంతరం సుల్తాన్పూర్ లో రూ, 2.56, కోట్లతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు, అనంతరం అందోల్- జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో రూపాయలు,2, కోట్లతో నిర్మించనున్న స్వాగత తోరణం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు, అందులోని మహిళా నర్సింగ్ కళాశాల, మహిళా పాలిటెక్నిక్ కళాశాల, కేజీబీవీ విద్యాసంస్థల వద్ద 40, లక్షలతో నిర్మించిన, బస్సు షెల్టర్ ను మంత్రి ప్రారంభించారు అందోల్ కేజీబీవీ రూ, 2.20, కోట్లతో నూతనంగా నిర్మించిన, అదనపు తరగతి గదులను, మంత్రి ప్రారంభించారు, ఈ సందర్భంగా పాఠశాలలో సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన పేరెంట్స్ వెయిటింగ్ హాల్, టాయిలెట్ బ్లాక్ లను, మంత్రి ప్రారంభించారు అందోల్ లో రూ, 5.75, కోట్లతో నిర్మించనున్న రెవెన్యూ డివిజనల్, నూతన కార్యాలయ నిర్మాణ పనులకు, మంత్రి శంకుస్థాపన చేశారు, ప్రభుత్వ విద్యాసంస్థలు శానిటేషన్ సమస్య తలెత్తకుండా, అవసరమైన చర్యలు చేపట్టాలని, ఈ సందర్భంగా సిబ్బందికి మంత్రి దామోదర్ రాజనర్సింహ సూచించారు, వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ ఇండ్లను, మంత్రి ఘనంగా ప్రారంభించారు, ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేదలకు గౌరవప్రదమైన వసతి కల్పించడం, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు, ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి, సొంత ఇంటి కలలు నెరవేర్చేలా, ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు, కొత్త మోడల్ ఇళ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలకు ప్రాధాన్యతనిస్తూ, లబ్ధిదారుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని అన్ని సౌకర్యాలతో కూడిన, గృహాలు అందిస్తున్నామని తెలిపారు, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి, ప్రావిణ్య, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఆర్డీవో పాండు, ప్రజా ప్రతినిధులు, పిసిసి ఉపాధ్యక్షులు, మరెల్లి సంగమేశ్వర్, మార్కెట్ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ మక్త జగన్మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, సురేందర్ గౌడ్, ప్రదీప్ గౌడ్, పద్మనాభ రెడ్డి, పెద్దపెట్ల వినయ్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచులు మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు

## ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాం



హైదరాబాద్ :- గ్రామస్థాయిలో రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని గ్రామపాలనాధికారుల ( జీపీవో) నియామకంతో నిలబెట్టుకున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

భూ సమస్యలపై తెలంగాణ ప్రజానీకానికి ముఖ్యంగా రైతాంగానికి మరింత మెరుగైన సేవలందించడానికి రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని ఇందులోభాగంగా రెవెన్యూ సేవలను గ్రామ స్థాయి వరకు అందించడానికి జీపీవో సేవలను ఒకటి రెండు రోజుల్లో అందుబాటులోకి తీసుకువస్తున్నామని వెల్లడించారు.

గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ఈనెల 5వ తేదీ సాయంత్రం 4 గంటలకు జీపీవోలకు హైటెక్స్‌లో నియామక పత్రాలను అందజేయనున్నట్లు తెలిపారు.

గురువారం నాడు సచివాలయంలో రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్షలో మంత్రిగారు మాట్లాడుతూ జీపీవోలుగా విధులు నిర్వహించడానికి ఆసక్తి చూపిన విఆర్వో, వి.ఆర్.ఎ లకు రెండు విడతల్లో నిర్వహించిన రాత పరీక్షల్లో 5,106 మంది ఎంపికయ్యారని తెలిపారు. వీరి రాకతో గ్రామస్థాయిలో ప్రజలకు రెవెన్యూ సేవలు మరింత బాగా అందుతాయన్నారు. ఆనాటి ప్రభుత్వ పెద్దలు చెబితే వినలేదన్న అక్కసుతో విఆర్వో , విఆర్ఎ వ్యవస్థను రద్దు చేశారని, ఈ చర్య వలన గ్రామీణ ప్రాంతాల్లో సామాన్యులకు రెవెన్యూ సేవలు దూరమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.

గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆలోచనకు అనుగుణంగా రెవెన్యూ సేవలు గ్రామ స్థాయి వరకు అందించాలనే లక్ష్యంతో గ్రామ పరిపాలనాధికారులను నియమిస్తున్నామని ప్రకటించారు. చారిత్రాత్మకమైన భూభారతి చట్టం ద్వారా రాష్ట్రంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టామని తెలిపారు.

రెవెన్యూ, సర్వే విభాగానికి మధ్య అవినాభావ సంబంధం ఉందని సర్వే విభాగం బలోపేతం తోనే రెవెన్యూ వ్యవస్థలో మెరుగైన సేవలు అందించగలుగుతామని దీనిని దృష్టిలో పెట్టుకొని సర్వేవిభాగాన్ని బలోపేతం చేస్తున్నామని గత పదేళ్ళలో సర్వే విభాగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు.

రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాప్ తప్పనిసరి చేసిన నేపథ్యంలో ఇందుకు అవసరమైన లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను కూడా వచ్చేనెల మొదటివారం నాటికి అందుబాటులోకి తీసుకురాబోతున్నామని ప్రకటించారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే మొదటి విడతలో 7వేల మందికి శిక్షణ ఇవ్వడం అర్హత పరీక్ష నిర్వహించడం పూర్తయ్యాయని లో 40 రోజుల పాటు నిర్వహిస్తున్న అప్రెంటిస్ శిక్షణ కూడా త్వరలో పూర్తిచేసుకోబోతున్నారని తెలిపారు. గత నెల 18వ తేదీ నుంచి రెండవ విడతలో మూడు వేల మందికి 21 జిల్లాల్లో శిక్షణ ప్రారంభించడం జరిగిందన్నారు.

ప్రజాబలం

05 సెప్టెంబర్ 2025 శుక్రవారం

# క్రైస్తవ కవి పురుషోత్తమ చౌదరి

ఆంధ్రక్రైస్తవ సంకీర్తనా పితామహులు, తెలుగు క్రైస్తవ సంఘ పితామహుడు అని పిలువబడే కవిశేఖరుడు చౌదరి పురుషోత్తం పేరు వినని, ఆయన పాట గానం చేయని తెలుగు క్రైస్తవులు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. ప్రముఖ వాగ్గేకారుల, ముఖ్యంగా త్యాగరాయ కృతులతో గేయకవిత శిఖరాయమాన ప్రాభవాన్ని సంతరించుకొన్న 19వ శతాబ్దిలో, హిందూ దేవుళ్ళనే కీర్తించేందుకు కృతులుగాని, కీర్తనలు గాని కోకొల్లలుగా జన బాహుళ్యానికి అందుబాటులోకి వచ్చిన తరుణంలో 19వ శతాబ్ది పూర్వార్ధంలోనే మొట్ట మొదటి సారిగా అన్య మతానికి చెందిన దేవుని కీర్తించేందుకు కీర్తనలను రచించిన కవి పురుషోత్తమ చౌదరి. 19వ శతాబ్దిలో క్రైస్తవ మతాన్ని స్వీకరించి, మనసా, వాచా, కర్మణా, క్రైస్తవ మత ప్రచారార్ధం రచనలు చేసిన తొలి తెలుగు క్రైస్తవ కవి పురుషోత్తమ చౌదరి. అనేక క్రైస్తవ పద్య కృతులను, కీర్తనలను రచించి ఆంధ్రక్రైస్తవ సార్వభౌముడు'గా ఖ్యాతి నొందారు. పురుషోత్తం చౌదరి (సెప్టెంబరు 5, 1803 – ఆగష్టు 23, 1890) తెలుగు క్రైస్తవ పదకవితా పితామహుడు. తొలి తెలుగు క్రైస్తవ వాగ్గేయకారులు. సి.పి. బ్రౌన్, త్యాగరాజుకు సమకాలికులు. తాను రాసిన కీర్తన లను స్వయంగా గానం చేస్తూ ప్రజా బాహుళ్యానికి అందించారు. శ్రీకాకుళం జిల్లా తెంబూరు (పాతపట్నం) శివారు మదనాపురం (తెంబూరు (పాతపట్నం) లో 1803, సెప్టెంబరు 5 న బెంగాలీ బ్రాహ్మణ కుటుంబానికి చెందిన సుభద్రాదేవి, కూర్మానాథ చౌదరి దంపతులకు జన్మించారు. తల్లివీరి పూర్వీకులు పశ్చిమ బెంగాలు నుండి ఒరిస్సా ప్రాంతానికి వచ్చి స్థిరపడిన బెంగాల్ బ్రాహ్మణులు. తమ మతాచారాల ప్రకారం పురుషోత్తమ చౌదరికి ఏడు సంవత్సరాలప్పుడే ఉపనయన సంస్కారం జరిపి, గాయత్రీ మంత్రాన్ని ఉపదేశించారు. పురుషోత్తం చౌదరి బాల్యం నుండే మతనిష్ట కలిగి ఉండేవారు. నిరంతర విగ్రహారాధన, తీర్థ యాత్రలతో పాటు భుజాలపై వైష్ణవ మత సూచకాలైన శంఖు చక్రాల్ని కూడ కాల్పించు కొన్నారు. 1823 లో తన మేనమామ కుమార్తె యైన రాధామణి దేవిని వివాహం చేసికొన్నారు. సంస్కృతం, ఒరియా, తెలుగు భాషల్లో ప్రావీణ్యతను సంపాదించి, 20 సంవత్సరాలకే కవిత్వం రాయడం ఆరంభించారు. క్రైస్తవ్యాన్ని స్వీకరించక మునుపు చాలా హిందూ మత సంబంధిత భక్తి రచనల్ని చేశారు. ఆయన తన అన్న గారి పాఠశాలలో పనిచేస్తుండే వారు. అప్పుడే క్రైస్తవ్యం పట్ల ఆసక్తి కలిగి, దాని గురించి తెలుసు కోవాలనే తపనతో అన్వేషించడం మొదలు పెట్టారు. అదే సమయంలో ఆధునిక ప్రేషిత పితామహుడు గా పేరుగాంచిన విలియమ్ కేరీ తెలుగులో వ్రాసిన కరపత్రం ( %ఋతుఘ్‌% ) ఒకటి పురుషోత్తంకు చేతికి అందింది. అది చదివిన పురుషోత్తంకు క్రీస్తు గురించి మరి యెక్కువగా తెలుసు కోవాలని పించింది. దైవ సంకల్పం ప్రకారం మిషనరీ హెలెన్ నాట్, విలియమ్ డాసన్ మొదలైన క్రైస్తవ ప్రముఖులతో పరిచయం కలిగటం, అప్పటికే రెవ. ప్రిచెట్ (1818) తెలుగులో అనువదించిన నూతన నిబంధన తన చేతికందటంతో ఆయన ఆశ నెరవేరింది. పురుషోత్తం చౌదరి దాన్ని బాగా చదివారు. 1829 లో విశాఖపట్నంలో క్రైస్తవ సాహిత్యాన్ని అధ్యయనం చేశారు. 1833 అక్టోబరు 6 వ తేదీన క్రీస్తుని అనుసరించాలని నిర్ణయించు కొన్నారు. 1833లో 'కులాచార పరీక్ష' అనే పత్రికను రాసి, కులవ్యవస్థను ఖండించారు. 1833 అక్టోబరులో కటక్‌లో 'బాప్తిస్మం' తీసుకొని, క్రైస్తవ మత ప్రచారం ప్రారంభించారు. 18 రోజులు కాలినడకన పాటలు పాడుకుంటూ ప్రచారం చేస్తూ మద్రాసు వెళ్లారు. 1833 అక్టోబరు 6 వ తేదీన అదే రోజు తన తోటి క్రైస్తవులతో కలిసి ఆరాధిస్తూ..."మా యేసుక్రీస్తుని – మరుగు గల్గెనురా, నా యాత్మ ఘన రక్ష – నగము నెక్కెనురా"...అనే కీర్తనను పాడారు. అది తెలుగులో వెలువడిన మొట్టమొదటి క్రైస్తవ గీతం. పురుషోత్తం క్రైస్తవుడవ్వడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల నుండి ఎంతో వ్యతిరేకతను, మరెన్నో అవరోధాలను ఎదుర్కోవలసి వచ్చింది. కాని ఈ శోధనలన్నీ తనలో నిరాశను కలిగించడానికి బదులుగా తాను పొందిన రక్షణానుభవాన్ని ఇతరులకు ప్రకటించాలనే తృష్ణను పెంచాయి. 1836 ఏప్రిల్ 3 వ తేదీన ఆయన భార్య రాధామణి దేవి కూడా క్రైస్తవ్యాన్ని స్వీకరించారు. ఆ సంవత్సరమే చౌదరిని మిషనరీగా అభిషేకించారు. అనేక శ్రమలకు, తిరస్కారాలకు గురైనప్పటికీ, విశ్వాసంలో వెనుకడుగు వేయక, వేలకొలది మైళ్ళు కాలినడకను ప్రయాణించి, ఆంధ్ర దేశంలో అధికభాగం పర్యటిస్తూ విస్తృత సేవ చేసి, తెలుగు క్రైస్తవ సంఘ పితామహుడయ్యారు. చౌదరి విరచిత ఆణిముత్యాల లాంటి పాటలన్నీ కేవలం భక్తిపూరిత మైనవే కాకుండా, సాహితీ సంపదతో తుల తూగు తుంటాయి. కేవలం కీర్తనల్ని మాత్రమే గాక " క్రైస్తవ నీతి ప్రకాశం, సత్య వేద సార సంగ్రహం, "కులచార పరీక్ష" ఇత్యాది ఎన్నో గ్రంథాల్ని కూడా రచించారు. ఆయన రచనల్లో ఎక్కువగా విగ్రహారాధనని ఖండించారు. ఆయన వ్రాసిన ప్రతి పాట స్వీయ జీవితానుభవ లోతుల్లో నుండి పెల్లుబికినదే. అందుకే అవి ఈ నాటికీ తెలుగు క్రైస్తవ సాహిత్యంలో సజీవ సంకీర్తనలుగా నిలిచి పోయాయి. 1882 లో కనుచూపు పూర్తిగా మందగించిన సమయంలో తన కుమారైను పిలిపించుకొని, "సకలేంద్రియములారా – చాలు మీ పనిదీర" అనే పాటను పాడి, ఆమెచే వ్రాయించారు. చివరకు 1890, ఆగష్టు 26 న తన 87 వ యేట ప్రభువుని చేరుకొన్నారు. చౌదరి కవి ఎన్నో కీర్తనలు రచించారు. పద్య కావ్యాల రచనలలో పద్య కృతులు ఐదు లభిస్తున్నాయి. వాటిలో రెండు శతకాలు – ఒకటి 'యేసు నాయక శతకము'బీ రెండవది 'యేసు క్రీస్తు ప్రభు శతకము'. ఇక, 'పంచ చామర పద్యములు' పంచ చామర ఛందస్సులో మకుట సహితంగా యెహోవాను దలతున్" అన్న కీర్తనను పొందు పరిచారు కవి. సాగిన అర్థతతి. 'పంచ రత్నములు' ఐదు సీస పద్యాల సంకలనం. క్రైస్తవ నీతి ప్రకాశము, 'సత్యవేద సార సంగ్రహము' అనేవి పద్య కావ్యాలు, వీటిలో క్రీ.శ. 1845లో వెలువడిన 'యేసు నాయక శతకము' తెలుగు శతక వాఙ్మయంలో మొట్టమొదటి క్రైస్తవ శతకం. ప్రస్తుతం చౌదరి రాసిన కీర్తన వినిపించని చర్చి, క్రైస్తవుల ఇళ్లు లేవు. . 1933లో చౌదరి శతజయంతి ఉత్సవాలు ఆంధ్రా – ఒరిస్సాలో ఘనంగా నిర్వహించారు. పురుషోత్తమ చౌదరి స్మారకార్థం శ్రీకాకుళం చిన్న బజారులోని తెలుగు బాప్టిస్టు చర్చిని దాదాపు 150 ఏళ్ల క్రితం నిర్మించారు.

# 'గ్లోబల్ డిజిటల్, ఇన్నోవేషన్ హబ్' గా తెలంగాణ

**ఈ లక్ష్య సాధనలో కీలక భాగస్వామిగా ఉండండి**

**'ఏఐ' ఆర్అండ్ డీ సెంటర్ ను ఏర్పాటు చేయండి**

**డీప్-టెక్, ఏఐ స్టార్టప్ లలో పెట్టుబడులు పెట్టండి**

**'యూఏఈ' ప్రభుత్వాన్ని కోరిన మంత్రి శ్రీధర్ బాబు**



తెలంగాణను 'గ్లోబల్ డిజిటల్, ఇన్నోవేషన్ హబ్' గా మార్చాలని తమ ప్రభుత్వం సంకల్పించిందని, ఈ లక్ష్య సాధనలో యూఏఈ భాగస్వామ్యం కావాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆహ్వానించారు. యూఏఈ పర్యటనలో భాగంగా ఆ దేశ మినిస్టర్ ఆఫ్ స్టేట్ ఫర్ ఏఐ, డిజిటల్ ఎకానమీ అండ్ రిమోట్ వర్క్ అప్లికేషన్స్ ఓమర్ బిన్ సుల్తాన్ అల్ ఒలామాతో గురువారం ఆయన ప్రత్యేకంగా భేటీ అయ్యారు. తెలంగాణను 'ఏఐ కేపిటల్ ఆఫ్ ది గ్లోబ్' గా తీర్చి దిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టబోతున్న ఏఐ సిటీ, ఏఐ యూనివర్సిటీ, ఏఐ ఇన్నోవేషన్ హబ్ తదితర ప్రాజెక్టుల గురించి ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. దేశంలోనే తొలిసారిగా అందుబాటులోకి తెచ్చిన ఏఐ ఆధారిత 'తెలంగాణ డేటా ఎక్స్ ఛేంజ్' వల్ల ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, ప్రభుత్వ పాలన తదితర రంగాల్లో కలుగుతున్న ప్రయోజనాలను వివరించారు. హైదరాబాద్ లో తెలంగాణ భాగస్వామ్యంతో 'ఏఐ' ఆర్అండ్ డీ సెంటర్ ను ప్రారంభించేందుకు ముందుకు రావాలని యూఏఈ మంత్రి ఓమర్ బిన్ సుల్తాన్ అల్ ఒలామాను ఆహ్వానించారు. నానో జీసీసీలు, డిజిటల్ హబ్స్ ఏర్పాటుకు... లి 'తెలంగాణ భారతదేశంలో నాలుగో అతిపెద్ద యూఏఐ ఆర్థిక వ్యవస్థగా ఉంది. జూలై 2025 నాటికి ?1.26 లక్షల కోట్ల విలువైన లావాదేవీలు జరిగాయి. చెల్లింపులు, బ్లాక్‌చెయిన్, డిజిటల్ వాణిజ్యంలో కొత్త ఆవిష్కరణలకు ఫిన్‌టెక్ శాండ్‌బాక్స్ అందుబాటులో ఉంది. ఈ నేపథ్యంలో యూఏఈ డిజిటల్ ఆర్థిక సంస్థలకు భారత్ లో ప్రవేశ కేంద్రంగా హైదరాబాద్ అన్ని రకాలుగా అనుకూలంగా ఉంటుంది' అని మంత్రి శ్రీధర్ బాబు యూఏఈ మంత్రి యూఏఐ మంత్రి ఓమర్ బిన్ సుల్తాన్ అల్ ఒలామాకు వివరించారు. జీసీసీల ఏర్పాటుకు తెలంగాణ అన్ని రకాలుగా అనుకూలమని, ఇక్కడ యూఏఐ కంపెనీలు నానో- జీసీసీలు, డిజిటల్ హబ్స్ ను ప్రారంభించేలా చొరవ చూపాలని కోరారు. 'తెలంగాణ-యూఏఈ ఫ్యూచర్ స్కిల్స్ అకాడమీ'.. లి డీప్-టెక్, ఏఐ స్టార్టప్ లలో పెట్టుబడులు పెట్టడానికి యూఏఈ సావరిన్ ఫండ్స్, వెంచర్ క్యాపిటల్ సంస్థలకు మంచి అవకాశాలు ఉన్నాయని సూచించారు. 'ఏఐ, స్టార్టప్ సమ్మిట్‌ను యూఏఈతో కలిసి నిర్వహించేందుకు తెలంగాణ ఆసక్తిగా ఉందని, ఇందుకు సహకరించాలని కోరారు. స్మార్ట్ మొబిలిటీ, లాజిస్టిక్స్, గ్రీన్ ఎనర్జీ, గృహ నిర్మాణం, ఇ-గవర్నెన్స్ తదితర రంగాల్లో ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు పెట్టేందుకు యూఏఈ సంస్థలు మంచి అవకాశాలున్నాయని చెప్పారు. గేమింగ్‌లో 'తెలంగాణ%-%యూఏఈ ఫ్యూచర్ స్కిల్స్ అకాడమీ' ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని మంత్రి శ్రీధర్ బాబు యూఏఈ ప్రభుత్వాన్ని ఆహ్వానించారు. 'స్టార్ గేట్' ప్రాజెక్టులో భాగస్వామ్యం అవ్వండిలి యూఏఐ మంత్రి ఓమర్ బిన్ సుల్తాన్ అల్ ఒలామా లి తెలంగాణను 'గ్లోబల్ డిజిటల్, ఇన్నోవేషన్' హబ్ గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను యూఏఐ మంత్రి ఓమర్ బిన్ సుల్తాన్ అల్ ఒలామా ప్రశంసించారు. ఏఐ, డిజిటల్ ఎకానమీ, క్లౌడ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, గేమింగ్ తదితర రంగాల్లో తెలంగాణతో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. 100 బిలియన్ డాలర్ల అంచనా వ్యయంతో యూఏఈ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న ఏఐ ఆధారిత 'స్టార్ గేట్' ప్రాజెక్టు గురించి మంత్రి శ్రీధర్ బాబుకు వివరించారు. ఈ ప్రాజెక్టులో తెలంగాణ కీలక భాగస్వామిగా మారాలని ఆకాంక్షించారు. త్వరలో యూఏఐలో నిర్వహించనున్న 'ఫిన్ టెక్ స్టార్టప్స్' సమ్మిట్ లో తెలంగాణ కంపెనీలను కూడా భాగస్వామ్యం చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఢిల్లీలో అమిత్ షా ను కలిసి వినతి పత్రం ఇచ్చిన

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి బృందం

ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా తెలంగాణలో పంట, ఆస్తి, ప్రాణ నష్టం జరిగిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తక్షణమే సాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి బృందం కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కోరింది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏ.పీ. జితేందర్ రెడ్డి, ప్రభుత్వ ఉన్నతాధికారులు కలిసి గురువారం నాడు ఢిల్లీలో అమిత్ షా అధికారిక నివాసంలో కలిసి పూర్తి వివరాలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. "2025 ఆగస్టు 25,28 మధ్య తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాలు కురిశాయి. ముఖ్యంగా కామారెడ్డి, మెదక్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో వరదలు సంభవించి భారీ విధ్వంసం సృష్టించాయి. ఈ జిల్లాల్లో మౌలిక సదుపాయాలకు తీవ్రమైన నష్టం వాటిల్లింది. రాష్ట్రంలో ఇప్పటివరకు నమోదైన వర్షపాతం సాధారణం కంటే 25 శాతం అధికంగా ఉంది. ఎనిమిది జిల్లాల్లో 65 నుంచి 95 శాతం అదనపు వర్షపాతం నమోదైంది. వర్షాలు కొనసాగుతూనే ఉండటంతో ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులు, పంటలు, పశువులు, మానవ ప్రాణాలు నష్టపోయాయి" అని మంత్రులు వివరించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం మొత్తం వనరులను సమీకరించి సహాయ చర్యలు చేపడుతుందని, ఏడు ఎన్డీఆర్ఎఫ్, 15 ఎస్డీఆర్ఎఫ్ బృందాలు, సుమారు 100 మంది సైనిక సిబ్బంది సహాయకార్యకలాపాలలో పాల్గొంటున్నారని తెలిపారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణతో ప్రాణనష్టాన్ని సాధ్యమైనంతవరకు తగ్గించగలిగామని మంత్రులు పేర్కొన్నారు. అయితే, గత 72 గంటల్లో కురిసిన వర్షాల తీవ్రతతో రోడ్లు, రైల్వే ట్రాక్‌లు, కల్వర్టులు, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు వంటి మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, రాష్ట్రవ్యాప్తంగా సాధారణ జీవన విధానానికి అంతరాయం ఏర్పడిందని స్పష్టంచేశారు. ఈ పరిస్థితిని జాతీయ విపత్తుగా పరిగణించాలని కేంద్ర హోంమంత్రిని కోరారు. అదేవిధంగా, వరద ప్రభావిత ప్రాంతాలను స్వయంగా సందర్శించి నష్టాలను అంచనా వేయాలని, కేంద్ర ప్రభుత్వ బృందాన్ని తెలంగాణకు పంపాలని విజ్ఞప్తి చేశారు. ప్రాథమిక అంచనాల ప్రకారం ఇప్పటివరకు రాష్ట్రంలో 22 మరణాలు సంభవించాయని, పాడి పశువుల మరణాలు, గృహ నష్టాలు, పంట నష్టాల గణన కొనసాగుతోందని మంత్రుల బృందం వివరించింది. మౌలిక సదుపాయాల నష్టాలు (ప్రాథమిక అంచనాల ప్రకారం):

1. రోడ్లు 785.59 కోట్లు
2. ఇంధన శాఖ (విద్యుత్) 40.73 కోట్లు.
3. పంట నష్టం 236 కోట్లు
4. నీటిపారుదల 655.70 కోట్లు
5. పంచాయతీరాజ్ %ఇ% గ్రామీణాభివృద్ధి 377.43 కోట్లు
6. వైద్య %ఇ% ఆరోగ్య శాఖ 14.84 కోట్లు
7. పశుసంవర్ధక శాఖ 10 కోట్లు
8. మున్సిపల్ పరిపాలన 1025 కోట్లు
9. అత్యవసర మరమ్మతులకు తక్షణ నిధుల అవసరం 1500 కోట్లు
10. ఇతర శాఖలు / ప్రభుత్వ ఆస్తులు 300 కోట్లు
11. గృహనిర్మాణ శాఖ 25 కోట్లు
12. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమం 23.43 కోట్లు.

మొత్తం (ప్రాథమిక అంచనాలు): 5018.72 కోట్లు

(గమనిక: ఇవి ప్రాథమిక అంచనాలు మాత్రమే. వరదలు పూర్తిగా తగ్గిన తరువాత, పూర్తి గణన పూర్తయితే నష్టం మరింత పెరిగే అవకాశం ఉంది.)మంత్రులు గుర్తు చేశారు: గత ఏడాది ఖమ్మం, పరిసర జిల్లాల్లో భారీ వర్షాల కారణంగా రూ.11,713 కోట్ల సహాయం కోరినా, ఇప్పటివరకు నిధులు విడుదల కాలేదని. కేవలం సాధారణ నిధులే విడుదలయ్యాయని, దాంతో పునర్నిర్మాణంలో ఇబ్బందులు ఏర్పడ్డాయని వివరించారు. అందువల్ల గతంలో కోరిన రూ.11,713 కోట్లతో పాటు తాజా అంచనా రూ.5,018 కోట్లు ు మొత్తం రూ.16,732 కోట్లను కేంద్రం తక్షణమే విడుదల చేయాలని బృందం విజ్ఞప్తి చేసింది. ఈ విజ్ఞప్తికి కేంద్ర హోంమంత్రి శ్రీ అమిత్ షా సానుకూలంగా స్పందించారు. త్వరలో కేంద్ర ప్రభుత్వ అధికారుల బృందాన్ని తెలంగాణకు పంపి నష్టాలను అంచనా వేయిస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు. ఈ సమావేశంలో విపత్తు నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ) అర్వింద్ కుమార్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, కేంద్ర ప్రాజెక్టుల సమన్వయ కార్యదర్శి డా. గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

# జీఎస్టీ స్లాబ్‌లను సులభతరం చేయడం చారిత్రాత్మక నిర్ణయం

## బీజేపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు

హైదరాబాద్ సెప్టెంబర్ 4న్యూఢిల్లీలో జరిగిన 56వ వస్తుసేవల పన్ను (జీఎస్టీ) మండలి సమావేశంలో, దేశవ్యాప్తంగా సామాన్యులు, రైతులు, మధ్యతరగతి, యువతకు నేరుగా ఆర్థిక ఊరట కలిగించేలా జీఎస్టీ స్లాబ్‌లను సులభతరం చేసే చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు కొనియాడారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలకు మేలు జరిగేలా జీఎస్టీ ట్యాక్స్ తగ్గిస్తూ, జీఎస్టీ కౌన్సిల్ చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంది. 12%, 28% పన్నుస్లాబ్ లను పూర్తిగా రద్దు చేసింది. 12% స్లాబ్ రద్దు చేయడంతో, ఆ పరిధిలో ఉన్న అనేక నిత్యావసర వస్తువులు ఇప్పుడు 5% స్లాబ్ లలోకి రానున్నాయి. మరికొన్ని వస్తువులపై జీఎస్టీ శాతం జీరోకు తగ్గించబడింది.నరేంద్ర మోదీ ప్రభుత్వం, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గారి నేతృత్వంలో, జీఎస్టీ రేట్ల తగ్గింపు ద్వారా సామాన్యులు, రైతులు, విద్యార్థులు, మధ్యతరగతి ప్రజలు, మహిళలు, యువతకు నేరుగా ఆర్థిక ఊరట కల్పిస్తోంది. ఇది చారిత్రాత్మక నిర్ణయమన్నారు. మోదీ ప్రభుత్వం వినాయక చవితి, బతుకమ్మ, దసరా పండుగల వేళ బహుమతిగా... పేద, మధ్యతరగతి ప్రజలకు అత్యవసర వస్తువులపై ట్యాక్స్ తగ్గిస్తూ నిర్ణయం తీసుకోవడాన్ని బీజేపి తెలంగాణ రాష్ట్ర శాఖ స్వాగతిస్తూ, ప్రధాని నరేంద్ర మోదీ గారికి, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గారికి ధన్యవాదాలు తెలిపారు.సామాన్యులు, రైతులు, మధ్యతరగతి, మహిళలు, యువతకు నేరుగా లాభం చేకూర్చే జీఎస్టీ రేట్ల తగ్గింపు, సంస్కరణలు తీసుకురావడం జరిగింది.మోదీ ప్రభుత్వం వన్ నేషన్-వన్ ట్యాక్స్, వన్ నేషన్-వన్ లా వంటి సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు.ఇప్పటివరకు అమలులో వున్న బ్రిటీష్ చట్టాల స్థానంలో కేంద్రం కొత్త చట్టాలను తీసుకొచ్చిందని,బ్రిటీష్ర కాలంలో భారతదేశంలో రకరకాల ట్యాక్స్‌లు విధించి పేదప్రజలను భారం వేశారు. మోదీ ప్రభుత్వం వన్ నేషన్-వన్ ట్యాక్స్ సుకువచ్చిందన్నారు.జీఎస్టీ ద్వారా వ్యాట్, ఎక్సైజ్ వంటి వాటిని మాత్రమే రాష్ట్ర ప్రభుత్వాలకు వదిలిపెట్టి, దేశవ్యాప్తంగా సులభతర ట్యాక్స్ వ్యవస్థ అమలు చేసింది.భారతదేశంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, దేశ అభివృద్ధి కార్యక్రమాలకు వనరులు లభిస్తున్నాయి. ప్రపంచంలోనే భారత్ త్వరలో 5 ట్రిలియన్ ఎకానమీని చేరే దిశలో ఉందని,కేంద్రం 56వ జీఎస్టీ మండలి సమావేశంలో జీఎస్టీ సులభతరం, రేట్ల తగ్గింపు వంటి నిర్ణయాలు తీసుకుంది. దసరా, దీపావళికి ముందే పండగ సరుకులు ప్రజలకు తక్కువకే లభించనున్నాయి.పాలు, పనీర్, హేర్ ఆయిల్, పాల ఉత్పత్తులు, టూత్ బ్రష్‌లు, సబ్బులు, షాంపూలపై జీఎస్టీ తగ్గింపు జరిగింది. పేద, మధ్యతరగతి ప్రజలకు అత్యవసర వస్తువులపై 18% నుండి 5%, కొన్నింటిపై 12% నుండి 5%, మరికొన్ని జీరో శాతానికి తగ్గించడం చారిత్రాత్మక నిర్ణయం.మోదీ ప్రభుత్వం దేశాన్ని ఆత్మనిర్భర %ఇ% అభివృద్ధిచెందిన భారత్ గా తీర్చిదిద్దుతోంది.కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతమేదీ సాధించలేక, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారిపై విమర్శలు చేస్తోంది. ముఖ్యంగా, మోదీ గారి తల్లిగారిని దూషించేలా చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు.ప్రధాని నరేంద్ర మోదీ గారికి జీఎస్టీ తగ్గించినందుకు, పండుగ సమయంలో ఊరట ఇచ్చినందుకు బీజేపి తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో పాలాభిషేకం కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించింది.మహిళా మోర్చా, కిసాన్ మోర్చా, యువమోర్చా ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని మండలాల్లో పాలాభిషేకం కార్యక్రమాలు చేయాలి.ద హోం మంత్రి అమిత్ షా గారు తెలంగాణలోని భాగ్యనగర గణేష్ నిమజ్జన శోభాయాత్రకు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. మొజంజాహి మార్కెట్‌లో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆహ్వానానికి అనుగుణంగా శోభాయాత్రలో పాల్గొని, కొన్ని అభివృద్ధి కార్యక్రమాలను వర్చువల్ ద్వారా ప్రారంభించనున్నారు.భారతదేశం అమెరికా, రష్యా వంటి దేశాలపై ఆధారపడే దేశం కాదు. అమెరికా విధించే టారిఫ్ వల్ల ప్రపంచ దేశాలు భయపడుతున్నా, భారత్ మేడిన్ ఇండియా, మేకిన్ ఇండియా కాంక్లెప్టను ముందుకు తీసుకుని జీఎస్టీ రేట్లు తగ్గించింది. దీని ఫలితంగా పేదలు, మధ్యతరగతి ప్రజలకు నేరుగా లాభం కలిగింది. ప్రపంచంలో జీఎస్టీని ప్రవేశపెట్టిన ఇతర దేశాల్లో ఆ ప్రభుత్వం అధికారంలో నిలబడలేకపోయినా, భారత్‌లో వన్ నేషన్-వన్ ట్యాక్స్ అమలు చేసిన తర్వాత మోదీ ప్రభుత్వం రెండుసార్లు విజయవంతంగా అధికారంలోకి వచ్చి, సింప్లిఫైడ్ ట్యాక్స్ ద్వారా దేశాన్ని బలోపేతం చేసిందని,సింప్లిఫైడ్ టాక్స్ సిస్టమ్ వల్ల దేశ అభివృద్ధికి దోహదమైందన్నారు.. మేడిన్ ఇండియా, మేకిన్ ఇండియా కాన్సెప్ట్‌తో జీఎస్టీ తగ్గించడం ద్వారా పేదలు, మధ్యతరగతి ప్రజలకు నేరుగా లాభం జరుగుతోంది.తెలంగాణలో యూరియా కృత్రిమ కొరతను కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టిస్తోంది. మోదీ ప్రభుత్వం దేశ వ్యాప్తంగా అవసరమైన యూరియాను పంపిణీ చేస్తోంది. రాష్ట్రంలో బ్లాక్ మార్కెట్ ను అడ్డుకోలేకపోతోందని విమర్శించారు.

# పుస్తక పఠనాన్ని మళ్లీ ప్రోత్సహిద్దాం!

మన రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థుల్లో పఠన శక్తిని పెంచేందుకు 'నా పుస్తకం– నా కథ' అనే నినాదంతో పాఠశాల విద్యాశాఖ రీడింగ్ క్యాంపెయిన్‌కు ఇటీవల శ్రీకారం చుట్టింది. విద్య అనేది మనిషిని ఆలోచించడానికి, అభివృద్ధి చెందడానికి దోహదపడే అస్త్రం. అందులోనూ పఠనం అనేది విద్యార్థుల ఆంతరంగిక అభివృద్ధికి బలమైన పునాది. ఈ నేపథ్యంలో నే మన రాష్ట్ర ప్రభుత్వం విశిష్టమైన ఈ రీడింగ్ ప్రోగ్రామ్‌ని ప్రారంభించింది. ఈ క్యాంపెయిన్‌ని ప్రధానంగా విద్యార్థుల్లో పుస్తకాల పఠనాన్ని పెంపొందించడమే లక్ష్యంగా రూపొందించారు. ఆధునిక డిజిటల్ యుగంలో పిల్లలు మొబైల్ ఫోన్లు, వీడియో గేమ్స్, సోషల్ మీడియా వైపు ఆకర్షితులవుతుండగా, పఠనపు అలవాట్లు తగ్గిపోతున్నాయి. ఈ నేపథ్యంలో విద్యార్థులు మళ్లీ పుస్తకాల వైపు మళ్లేందుకు ఈ కార్యక్రమం ఒక స్ఫూర్తిదాయక ప్రయత్నంగా నిలుస్తోంది.

ఈ కార్యక్రమం ద్వారా పిల్లలు స్వతంత్రంగా చదవడమే కాక, సృజనాత్మకంగా ఆలోచించటం, తమ అభిప్రాయాలను వ్యక్తపరచడం నేర్చుకుంటున్నారు. ఇది వారి భవిష్యత్తుకు బలమైన అస్త్రంగా నిలుస్తుంది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమకు ఇష్టమైన ఒక పుస్తకాన్ని ఎంచుకొని చదవాలి. ఆ తర్వాత వారు ఆ పుస్తకం గురించి, ఆ పుస్తకం తమ జీవితంపై చూపిన ప్రభావం గురించి, లేదా దాని కథలోని పాత్రలతో తమ అనుభూతులను కలిపి ఒక చిన్న కథ, వ్యాసం లేదా అభిప్రాయాన్ని రాయాలి. ఇది విద్యార్థులకు తాము చదివిన పుస్తకాలపై తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్త పరిచేందుకు అవకాశాన్ని కల్పిస్తుంది. దీని ద్వారా వారు పఠనంతో పాటు రచనా సామర్థ్యాన్ని పెంపొందించుకుంటారు. గ్రంథ పాలకులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మార్గదర్శకులుగా నిలుస్తున్నారు. పాఠశాలల్లో పఠన మేళాలు, కథా ప్రదర్శనలు, పుస్తక సమీక్షల వర్క్‌షాప్ వంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో ఆసక్తి రేకెత్తిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో రాష్ట్ర విద్యా శాఖ అమలు పరుస్తోంది. విద్యార్థులందరికీ తమకు నచ్చిన పుస్తకాన్ని ఎంపిక చేసుకునే స్వేచ్ఛ ఉంది. వారు చదివిన తర్వాత, ఒక రచన (రిపోర్ట్, వ్యాసం, కథ లేదా అభిప్రాయం) రూపంలో తమ ఆలోచనలను వ్యక్తపరచాలి. కొన్నిచోట్ల పాఠశాలలు పుస్తక ప్రదర్శనలు, కథా పోటీలు, రీడింగ్ మేళాలు, వర్క్ షాపులు కూడా నిర్వహిస్తున్నాయి. గురువులు, గ్రంథ పాలకులు, పాఠశాల గ్రంథాలయాల సిబ్బంది విద్యార్థులకు పఠనానికి మార్గనిర్దేశకులుగా వ్యవహరిస్తున్నారు. పిల్లల ఎంపిక చేసిన పుస్తకాల ఎంపిక, పఠన పద్ధతులు, భావ ప్రకటనకు తగిన మార్గదర్శనం అందిస్తున్నారు. పుస్తక పఠనపు అలవాట్ల పెంపుతో విద్యార్థుల్లో పుస్తకాల పట్ల ఆసక్తి పెరిగి, ప్రతిరోజూ కొంత సమయం చదవడానికి కేటాయించడానికి ప్రేరణ కలుగుతుంది. సృజనాత్మకత వికాసంతో కథల ద్వారా తమ భావోద్వేగాలను వెలిబుచ్చే అవకాశం లభిస్తుంది. ఇది వారి భాషా నైపుణ్యాలను మెరుగు పరుస్తుంది. ఆత్మవిశ్వాసం పెంపుదలతో తాము చదివిన పుస్తకాన్ని ఇతరుల ముందు వివరించగలగడం ద్వారా సామూహిక నైపుణ్యాలు పెరుగుతాయి. సామాజిక చైతన్యంతో మంచి పుస్తకాలు మంచి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతాయి. విద్యార్థులు విలువలతో కూడిన పాఠ్యేతర జ్ఞానాన్ని అలవర్చుకుంటారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో మంచి స్పందన పొందుతోంది. చాలా మంది విద్యార్థులు తమకు నచ్చిన కథా పుస్తకాలు, బాల సాహిత్య రచనలు, జీవిత చరిత్రలు, స్ఫూర్తిదాయక వ్యక్తుల పుస్తకాలను చదివి, వాటిపై గొప్పగా రచనలు చేస్తున్నారు. ఈ కార్యక్రమం వారు చదివే ప్రతి పుస్తకాన్ని ఒక అనుభవంగా మార్చుతోంది. వారు రాసిన 'నా కథలు' పాఠశాల గోడ పత్రికలపై ప్రదర్శించబడుతున్నాయి. కొన్ని కథలు జిల్లా స్థాయిలోనూ, రాష్ట్ర స్థాయిలోనూ గుర్తింపు పొందుతున్నాయి. ఇది విద్యార్థుల స్వీయ గౌరవాన్ని పెంచుతున్నది. నా పుస్తకం – నా కథ వంటి క్యాంపెయిన్లు నేటి యువతలో చదవడం అనే గొప్ప శక్తిని మళ్లీ చిగురించడానికి చేసే ప్రయత్నాలు. ఇది తరం తరాల మధ్య జ్ఞాన వారసత్వాన్ని కొనసాగించే పునాది వలె ఉంటుంది. పుస్తకాలు మానవ జీవితాన్ని మలిచే సాధనమైతే, చదవడం ఆ మార్గంలో అడుగులు వేసే మొదటి పని. ఈ క్యాంపెయిన్‌లో విద్యార్థులు చదవడం అంటే బోరు కాదని, అది మనస్సును వికసింపజేసే ఓ ప్రయాణం అని అర్థం చేసుకుంటారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల జీవితాల్లో ఒక మైలురాయిగా నిలుస్తాయి. ఇది చదువులో నిమగ్నత, భాష పట్ల ప్రేమ, రచనా నైపుణ్యం, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. పుస్తకాలు చదవడం ఒక అలవాటు కాకుండా, ఒక ఆనందదాయక ప్రయాణంగా మారితే విద్యార్థుల భవిష్యత్తు మరింత వెలుగుగా మారుతుంది. పాఠశాల తరగతి టైం టేబుల్‌లో ఒక పిరియడ్ కేటాయించి ఈ బాధ్యతను గ్రంథ పాలకులకు కేటాయిస్తే ఈ కార్యక్రమం మంచి ఫలితాలు ఇస్తుంది. ఈ ఉద్యమాన్ని ప్రతి పాఠశాల, ప్రతి గ్రంథ పాలకుడు, ప్రతి ఉపాధ్యాయుడు, ప్రతి తల్లి–తండ్రి ప్రోత్సహించాలి. ఎందుకంటే ఒక మంచి పుస్తకం, ఒక మంచి ఆలోచన, ఒక మంచి రచన ఒక్కో విద్యార్థి జీవితాన్ని మారుస్తుంది.

## రెచ్చిపోతున్న సింహపురి గ్యాంగ్ లు

నెల్లూరు, సెప్టెంబర్ 4 నెల్లూరు ఒకప్పుడు ప్రశాంతంగా ఉండేది. పచ్చని పొలాలు.. పెన్నా నీటితో పండే ధాన్యపు సిరులతో కళకళలాడేది. అలాంటి నెల్లూరు ఇటీవల కాలంలో రౌడీషీటర్లకు నిలయంగా మారింది. నెల్లూరు కంటే పొరుగున ఉన్న ఒంగోలులో రౌడీషీటర్లు 1980వ దశకంలో ఎక్కువగా ఉండేవారు. సుపారీ గ్యాంగ్ లు కూడా ఒంగోలులో ఎక్కువగా ఉండేవి. హత్యలు, అత్యాచారాలు ఎక్కువగా ఒంగోలు ప్రాంతంలోనే జరిగేవి. కానీ మారుతున్న కాలక్రమంలో ఇప్పుడు ఆ జబ్బు ఒంగోలు నుంచి పక్కనే ఉన్న నెల్లూరుకు అంటుకున్నట్లే కనిపిస్తుంది. నెల్లూరులో రౌడీషీటర్లు ఎక్కువగా కనిపిస్తున్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వంటి రాష్ట్రాల్లోనూ సుపారీ గ్యాంగ్ లుగా నెల్లూరోళ్లనే ఎంచుకుంటున్నారు. ఒంగోలు కొద్దిగా శాంతి భద్రతల విషయంలో సరైన దారిలో పయనిస్తుండగా నెల్లూరు మాత్రం గాడి తప్పిందన్న వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. చెన్నైకి సమీపంలో ఉన్న నెల్లూరులో ఎక్కువగా వ్యవసాయంపై ఆధారపడే వారు ఎక్కువ. అలాగే బంగారు వ్యాపారులు కూడా అధికమే. అనేక మంది కళాకారులకు కూడా నాడు నెల్లూరు నిలయంగా ఉండేది. దివంగత ఎస్.పి బాలసుబ్రహ్మణ్యం అక్కడ జన్మించి తన పాటలతో దేశాన్ని ఉర్రూతలూగించారు. ఇక సినిమా నటులకు కూడా నెల్లూరులో కొరతలేదు. చెన్నై పక్కనే ఉండటంతో ఉపాధి కోసం కూడా యువత ఎక్కువగా అక్కడకు వెళ్లి కష్టపడి పనిచేసుకుంటూ జీవనం సాగించే వారు. కానీ నెల్లూరులో నేడు రౌడీ గ్యాంగ్ లు పెరిగిపోయాయి. రాజకీయ నాయకుల అండదండలతోనే ఈ రౌడీషీటర్లు చెలరేగిపోతున్నారంటున్నారు. ఇటీవల నెల్లూరు సుపారీ గ్యాంగ్ ఒంగోలులో తెలుగుదేశం పార్టీ నేత వీరయ్య చౌదరి హత్యలోనూ నెల్లూరు గ్యాంగ్ ప్రమేయం ఉందని అందరికీ తెలిసిందే. అలాగే మలక్ పేట్ లో జరిగిన చందు రాథోడ్ హత్య కేసులో కూడా నెల్లూరోళ్ల ప్రమేయం ఉందని పోలీసులు అనుమానించారు. ఇలా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ హత్యలు జరిగినా నెల్లూరు రౌడీ షీటర్ల ప్రమేయం ఉండటం కొంత ఆందోళన కలిగిస్తుంది. అక్కడ శాంతిభద్రతల వైఫల్యంతో పాటు రాజకీయ నాయకుల వైఖరి గతంలో కంటే మార్పు కారణమన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. ఇటీవల రౌడీషీటర్ శ్రీకాంత్, అరుణల వ్యవహారం కూడా నెల్లూరులో కలకలం రేపింది. ఈ ఇద్దరి వెనక రాజకీయ నేతలు, పోలీసు అధికారుల ప్రమేయం ఉందన్న విషయమూ గుర్తించారు. శ్రీకాంత్ పెరోల్ విషయమూ వివాదంగా మారిన నేపథ్యంలో తాజాగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ని హతమారిస్తే డబ్బులే డబ్బులంటూ రౌడీషీటర్లు మాట్లాడుకున్న వీడియో వైరల్ గా మారింది. ఈ వీడియోలో శ్రీకాంత్ అనుచరుడు జగదీష్ తో పాటు మరికొందరు అనుచరులున్నారు. దీంతో నెల్లూరు రౌడీషీటర్లకు అడ్డాగా మారిందని పోలీసు రికార్డుల్లోకి కూడా ఎక్కింది. అయితే రౌడీషీటర్లు, రౌడీ మూకలు, సుపారీ గ్యాంగ్ లు పేట్రేగిపోవడానికి ప్రధాన కారణం పోలీసుల వైఫల్యమేనన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

## తిరుమలకు సీప్లేన్...

తిరుమల, సెప్టెంబర్ 4, ఏపీలో పర్యాటక రంగం అభివృద్ధి దిశగా కీలక చర్యలు తీసుకుంటోంది ప్రభుత్వం. ఈ క్రమంలోనే సీప్లేన్ సర్వీసులు ప్రారంభించే ఆలోచన చేస్తోంది. ఇప్పటికే విజయవాడ శ్రీశైలం మార్గంలో ట్రయల్ రన్ నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అమరావతి, గండికోట, తిరుపతిలో ప్రారంభించేందుకు చర్యలు మొదలయ్యాయి. తిరుపతి కళ్యాణి డ్యామ్ జలాల్లో ఏరోడ్రోమ్ నిర్మాణం కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి.రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి కోసం ఏపీ ప్రభుత్వం వినూత్న ఆలోచనలు చేస్తోంది. అందులో భాగంగా చేపట్టిన కార్యక్రమమే సీప్లేన్ సర్వీసులు. విజయవాడలోని ప్రకాశం బ్యారేజీ వద్ద నుంచి శ్రీశైలం రిజర్వాయర్ వరకూ సీప్లేన్ ట్రయల్ రన్ ఇప్పటికే నిర్వహించారు. ఈ ట్రయల్ రన్ విజయవంతం కావటం మరిన్ని ప్రాంతాల్లో సీప్లేన్ సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. అందులో భాగంగా తర్వాతి దశలో అమరావతి, తిరుపతి, గండికోట ప్రాంతాలలో సీప్లేన్ సేవలు అందుబాటులోకి తేవాలని నిర్ణయించింది. పర్యాటకాన్ని ప్రోత్సహించడంతో పాటుగా ఎయిర్ కనెక్టివిటీ పెంచేందుకు ఏపీ ప్రభుత్వం ఎనిమిది ప్రాంతాల్లో సీప్లేన్ సేవలు ప్రారంభించాలని ప్రతిపాదించింది. అందులో అమరావతి, తిరుపతి, గండికోట, అరకు, లంబసింగి, కోనసీమ, శ్రీశైలం, రుషికొండ ప్రాంతాలు ఉన్నాయి.అయితే ఈ ఎనిమిదిలో తొలివిడతగా అమరావతి, తిరుపతి, గండికోటలో సీప్లేన్ సేవలు అందుబాటులోకి తేవాలని ఏపీ పర్యాటక శాఖ నిర్ణయించింది. ఈ నేపథ్యంలో అమరావతి ప్రకాశం బ్యారేజీ, తిరుపతిలోని కళ్యాణి డ్యామ్, గండికోట రిజర్వాయర్ వద్ద వాటర్ ఏరోడ్రోమ్స్ నిర్మించాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో తిరుపతి కళ్యాణి డ్యామ్ వద్ద సీప్లేన్ సర్వీస్ ఏర్పాటుపై కీలక అప్ డేట్ వచ్చింది. తిరుపతికి 15 కిలోమీటర్ల దూరంలో ఉండే కళ్యాణి డ్యామ్ జలాల్లో ఏరోడ్రోమ్ ఏర్పాటు చేయనున్నారు. దీనికి సంబంధించి డీపీఆర్‌ను ఫీడ్ బ్యాక్ హైవేస్ అనే సంస్థ రూపొందిస్తోంది. అక్టోబర్ నాటికి డీపీఆర్ పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయి. మార్చి 2026 నాటికి ఏరోడ్రోమ్ ఏర్పాటు పూర్తి చేసే అవకాశాలు ఉన్నాయి.మరోవైపు ఉడాన్ రీజనల్ కనెక్టివిటీ స్కీమ్ కింద ఏపీలోని 32 రూట్లను గుర్తించారు. అందులో తిరుపతిలోని కళ్యాణి డ్యామ్ కూడా ఉంది. సాంకేతిక అంశాల పరిశీలన అనంతరం కళ్యాణి డ్యామ్ వద్ద సీప్లేన్ సర్వీసులు ప్రారంభించాలని నిర్ణయించారు. రేణిగుంట ఎయిర్ పోర్టు సహకారంతో దీనిని నిర్వహించే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు గతేడాది విజయవాడ నుంచి శ్రీశైలం వరకూ సీప్లేన్ సర్వీస్ ట్రయల్ నిర్వహించారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు సీప్లేన్‌లో విజయవాడ నుంచి శ్రీశైలానికి వెళ్లి మల్లన్న దర్శనం చేసుకున్నారు. అనంతరం తిరిగి శ్రీశైలం నుంచి విజయవాడకు చేరుకున్నారు. అయితే ఈ మార్గంలో పూర్తిస్థాయిలో సీప్లేన్ సర్వీసులు అందుబాటులోకి తెచ్చేందుకు సమయం పట్టే అవకాశాలు ఉన్నాయి.

## ఛేనేతల కోసం కార్యక్రమం....

గుంటూరు, సెప్టెంబర్ 4, ఏపీ ప్రభుత్వం చేనేత రంగాన్ని ప్రోత్సహించే దిశగా కీలక చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా ఆప్కో ద్వారా చేనేత వస్త్రాలను ఇంటి వద్దకే డెలివరీ చేసేలా చర్యలు తీసుకుంది. ఈ విషయాన్ని మంత్రి సవిత వెల్లడించారు. ఆప్కో ద్వారా చేనేత వస్త్రాలు, రెడీ మేడ్ దుస్తులను ఆఫ్ లైన్, ఆన్ లైన్‌లోనూ అందుబాటులోకి తెస్తున్నట్లు మంత్రి సవిత వివరించారు. చేనేత రంగం అభ్యున్నతి కోసం ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు.రాష్ట్రంలో నేతన్నల సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. సంక్షోభంలో ఉన్న చేనేత రంగాన్ని ఆదుకునేందుకు పలు సంస్కరణలు చేపడుతోంది. చేనేత కార్మికుల ఇళ్లకు నెలకు 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ అందిస్తోంది. అలాగే పవర్ లూమ్స్ యజమానులకు కూడా నెలకు 500 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ అందిస్తున్న సంగతి తెలిసిందే. వీటితో పాటుగా థ్రిఫ్ట్ ఫండ్‌కు నిధులు కేటాయింపు ద్వారా చేనేతలకు ఆర్థిక భరోసాను అందిస్తోంది. చేనేత రంగాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో చేనేత వస్త్రాలకు జీఎస్టీ భారం కూడా భరించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే.ఈ క్రమంలోనే ఏపీ ప్రభుత్వం మరో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. నేత కార్మికులకు సంక్షేమ కార్యక్రమాలు అందించటంతో పాటుగా.. చేనేత వస్త్రాల వినియోగాన్ని పెంచేందుకు ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. ఆప్కో ద్వారా చేనేత వస్త్రాలను డోర్ డెలివరీ ద్వారా ఇంటి వద్దకే అందించాలని నిర్ణయించింది. ఈ విషయాన్ని మంత్రి సవిత వెల్లడించారు.త్వరలోనే చేనేత వస్త్రాలు ఇంటి ముందుకు వచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి సవిత వెల్లడించారు. ఏపీలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేనేతకు మహర్దశ ప్రారంభమైందన్నారు. ఓవైపు సంక్షేమ పథకాలు, మరోవైపు చేనేత ఉత్పత్తులకు మార్కెంటింగ్ సదుపాయం కల్పిస్తున్నట్లు వివరించారు. చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పించడంలో భాగంగా.. ఏపీలో, జాతీయ స్థాయిలో చేనేత బజార్లను ఏర్పాటు చేయిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు చేనేత వస్త్రాలను మరింత చేరువ చేయడానికి.. ఆప్కో ద్వారా ఇంటి వద్దకే చేనేత వస్త్రాలు అందించే సదుపాయం తెస్తున్నట్లు మంత్రి సవిత వివరించారు.

ఇందులో భాగంగా ఈ కామర్స్ సంస్థల ద్వారా అమ్మకాలు ప్రారంభించినట్లు వెల్లడించారు.పోచంపల్లి, మంగళగిరి, ధర్మవరం పట్టు చీరలతో పాటుగా ఆప్కో ద్వారా రెడీమేడ్ దుస్తులు కూడా ఆన్‌లైన్‌లో అమ్మకానికి పెట్టినట్లు మంత్రి సవిత వెల్లడించారు.

పిల్లలు, మహిళలు, యువత, అన్ని వర్గాలను ఆకర్షించేలా.. ఆప్కో ద్వారా చేనేత, రెడీమేడ్ దుస్తులను ఆన్ లైన్, ఆఫ్‌లైన్‌లో అందుబాటులోకి తెచ్చామని వెల్లడించారు. చేనేతల అభ్యున్నతే ధ్యేయంగా ఏపీ ప్రభుత్వం పనిచేస్తోందన్న మంత్రి సవిత.. నేత కార్మికులకు సంవత్సరం పొడుగునా ఉపాధి, పని ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

## హమ్మయ్య..కొంత ఉపశమనం...

కడప సెప్టెంబర్ 4, వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి. ఈ సందర్భంగా వైఎస్‌ఆర్ కుటుంబ సభ్యులు, వైఎస్సార్సీపీ నేతలు, కార్యకర్తలు ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ కి చేరుకుని ఘన నివాళులర్పించారు. ఆయన వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు, వైసీపీ నేతల నివాళి ప్రతి ఏడాదీ జరిగేదే అయినా ఈసారి మాత్రం కాస్త ప్రత్యేకం. వైఎస్‌ఆర్ కుటుంబం ముక్కలు చెక్కలైపోయిందనే వార్తల నేపథ్యంలో.. ఆ ప్రచారానికి ఫుల్ స్టాప్ పెట్టారు విజయమ్మ. కొడుకు జగన్ ని, కోడలు భారతిని దగ్గరకు తీసుకుని ఆప్యాయంగా ముద్దు పెట్టుకున్నారు. తమ మధ్య ఎలాంటి పొరపొచ్చాలు లేవనే సంకేతాలిచ్చారు.

వైఎస్‌ఆర్ కుటుంబంలో జగన్, షర్మిల మధ్య ఆస్తి తగాదాలు మొదలై ఇద్దరూ వేరుపడిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో రాజకీయ వైరుధ్యం కూడా మొదలైంది. వైఎస్ వివేకా మరణంతో మరింత గ్యాప్ పెరిగింది. ఇక విజయమ్మ ఈ ఎపిసోడ్ లో కుమార్తె షర్మిలకే మద్దతివ్వడం, ఓ దశలో కంపెనీల్లో వాటాల విషయంలో జగన్ తో విభేదించడం, కోర్టుకెక్కడంతో వైఎస్‌ఆర్ కుటుంబం టాక్ ఆఫ్ ది టౌన్ గా మారింది. రాజకీయ ప్రత్యర్థులకు అనుకోని అస్త్రాలను చేతికందించింది. ఇటీవల కాలంలో వైఎస్‌ఆర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలకు కుటుంబ సభ్యులంతా ఇడుపులపాయకు చేరుకున్నా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉండేది పరిస్థితి. ఆమధ్య విజయమ్మ పుట్టినరోజు సందర్భంగా, మదర్స్ డే సందర్భంగా జగన్ సోషల్ మీడియా ద్వారా ఆమెకు శుభాకాంక్షలు చెప్పకపోవడం మరింత సంచలనంగా మారింది. అన్న–చెల్లి మధ్యే కాదు.. తల్లి–కొడుకు మధ్య కూడా మాటల్లేవనే ప్రచారం మొదలైంది. తల్లిని, చెల్లిని తన్ని తరిమేసిన జగన్ అంటూ ప్రత్యర్థి వర్గం తీవ్ర విమర్శలు చేస్తున్నా కవర్ చేసుకోలేని పరిస్థితి వైఎస్ కుటుంబానిది. సడన్ గా ఏమైంది..? గొడవలు మొదలయ్యాక ఇటీవల వైఎస్‌ఆర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలకు కుటుంబమంతా ఒకేసారి కలసిన దాఖలాలు లేవు. ఒకవేళ కలసినా ఎవరికి వారే అన్నట్టుగా ఉండేవారు. కానీ ఈసారి సడన్ గా విజయమ్మ చొరవ తీసుకుని జగన్ తోపాటు భారతిని కూడా దగ్గరకు తీసుకోవడం ఆసక్తిగా మారింది. అసలు అత్తా కోడళ్లకు గొడవలు ఉన్నాయనే ప్రచారం నేపథ్యంలో వారిద్దరూ అన్యోన్యంగా ఉండటం వైసీపీలో సంతోషాన్ని నింపిందని చెప్పాలి. ఇక సాక్షి మీడియా కూడా ఈ ఫొటోల్ని హైలైట్ చేస్తూ వార్తలిస్తోంది. సోషల్ మీడియాలో సంబరం.. విజయమ్మ–జగన్ కలసిపోయారని, వైఎస్‌ఆర్ ఫ్యామిలీలో విభేదాలు సమసిపోయాయని సోషల్ మీడియాలో జగన్ అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. అయితే షర్మిలతో ఆస్తి తగాదాలు తేలే వరకు ఈ వ్యవహారం నివురుగప్పిన నిప్పులా ఉంటుందనే చెప్పాలి. షర్మిల–జగన్ కలిస్తే అది సంచలనం కానీ, తల్లీ కొడుకులు కలవడంలో వింతేముంది అని ప్రత్యర్థులు కామెంట్లు చేస్తున్నారు. ఈ కామెంట్ల సంగతి ఎలా ఉన్నా.. వైఎస్‌ఆర్ వర్ధంతి సందర్భంగా వైసీపీకి విజయమ్మ పెద్ద ఊరటనిచ్చారనే చెప్పాలి. మెల్లగా షర్మిల కూడా అన్నతో సయోధ్యకు వస్తారని, వారిద్దరూ ఒక్కటైతే ప్రత్యర్థుల విమర్శలను గట్టిగా తిప్పికొట్ట వచ్చని వైసీపీ నేతలు అంచనా వేస్తున్నారు

## ఒంగోలు జనసేనలో కుంపట్లు

ఒంగోలు, సెప్టెంబర్ 4, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ? ఒడా ఛైర్మన్‌గా ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షుడు షేక్ రియాజ్ నియమితులయ్యారు. పదవీ స్వీకార కార్యక్రమాన్ని కూడా మాంఛి? అట్టహాసంగా నిర్వహించారు. పార్టీకి చెందిన కీలక నేతలు, టీడీపీ మంత్రులు, ఇతర ముఖ్య నేతలంతా అటెండయ్యారు. అయితే ఏంటంట? అదంతా రొటీనే కదా? ఇప్పుడు కొత్తగా చెప్పొచ్చేది ఏంటంటారా? జస్ట్ వెయిట్. అసలు ట్విస్ట్ అక్కడే ఉంది. ఒడా ఛైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అంతా హాజరయ్యారుగానీ? అదే?. జనసేనలో ఉన్న కీలక నాయకుడు, ఒంగోలు నియోజకవర్గానికే చెందిన మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డికి కనీసం కాకితో కూడా కబురు పెట్టలేదన్న వ్యవహారం పొలిటికల్‌గా కలకలం రేపుతోంది. అంతేకాక రియాజ్‌కు శుభాకాంక్షలు చెబుతూ పెట్టిన ఫ్లెక్సీల్లో కూడా ఎక్కడా బాలినేని ఫోటో కనీసం చిన్నదిగా కూడా వేయకపోవడం చర్చనీయాంశం అయ్యింది. దీని మీద బాలినేని వర్గం తీవ్ర స్థాయిలో ఫైర్ అవుతోందట. వైఎస్ కుటుంబ బంధువైన బాలినేని.. 2019 జగన్ తొలి కేబినెట్‌లో మంత్రిగా పని చేశారు. రెండున్నరేళ్ల తర్వాత పునర్వ్యవస్థీకరణలో బాలినేనిని తప్పించారు జగన్. గత ఎన్నికల్లో ఒంగోలు నుంచి మరోసారి పోటీ చేసి ఓడిపోయారాయన. అటు నియోజకవర్గంలో పుష్కర కాలంగా బాలినేని, టీడీపీ నేత దామచర్ల జనార్ధన్ మధ్య రాజకీయ వైరం కొనసాగుతోంది.నాలుగుసార్లు ఇద్దరూ ముఖాముఖి తలపడగా చెరో రెండుసార్లు గెలిచారు. అయితే? 2024 ఎన్నికల తర్వాత మారిన రాజకీయ పరిణామాలతో వైసీపీని వదిలి జనసేనలో చేరారు బాలినేని శ్రీనివాసరెడ్డి. ఒకే కూటమిలో ఉన్నా? బాలినేని, దామచర్ల మధ్య వైరం ఏ మాత్రం తగ్గలేదు. మాజీమంత్రి జనసేనలో చేరే సందర్భంలో కూడా తీవ్రంగా వ్యతిరేకించారు సిట్టింగ్ ఎమ్మెల్యే దామచర్ల. ఆ టైంలో ఫ్లెక్సీల చించివేతలు కూడా జరిగాయి. కూటమి అన్నాక కొన్ని సర్దుబాట్లు తప్పనిసరని స్వయంగా పవన్ కళ్యాణ్ ఇదే జిల్లాలో చెప్పాక కూడా మాజీ మంత్రి అనుచరులు పెట్టిన హరిహరవీరమల్లు సినిమా ఫ్లెక్సీలను తొలగించటం హాట్ టాపిక్ అయింది. ఈ పరిణామ క్రమంలో తాజాగా ఒడా ఛైర్మన్ పదవీ ప్రమాణ కార్యక్రమం గ్యాప్‌ను మరింత పెంచిందని అంటున్నారు పొలిటికల్ పండిట్స్. అధికారిక కార్యక్రమం, పైగా సొంత పార్టీ నాయకుడు ఛార్జ్ తీసుకుంటున్న సందర్భం.అయినా సరే? మాజీ మంత్రికి ఆహ్వానం పంపకపోవడం గురించి గట్టిగానే మాట్లాడుకుంటున్నారు ఒంగోలు పొలిటికల్ సర్కిల్స్‌లో. ఇన్నాళ్ళు టీడీపీ వర్సెస్ జనసేన అన్నట్టుగా ఉన్న వార్? ఇప్పుడు జనసేన వర్సెస్ జనసేనగా మారిపోయిందని అంటున్నారు. ఒకటి ఒంగోలు టీడీపీ ఎమ్మెల్యేతో కలిసుండే జనసేన గ్రూప్‌కాగా? రెండోది బాలినేని శ్రీనివాసరెడ్డి గ్రూప్‌గా విడిపోయినట్టు కనిపిస్తోందని అంటున్నారు పరిశీలకులు. టీడీపీ ఎమ్మెల్యే దామచర్ల కృషివల్లే తనకు ఒడా ఛైర్మన్ పదవి వచ్చిందని భావిస్తున్న జనసేన జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్ ఆహ్వానాలను కూడా ఆయన చెప్పినట్టే పంపారట. అందుకే సొంత పార్టీ నేత అయినా? బాలినేనికి కనీస పిలుపులు లేకపోగా?ఫ్లెక్సీల్లో ఎక్కడా ఆయన ఫోటో సైతం కనిపించలేదంటున్నారు. అలాగే బాలినేనితో కలివిడిగా ఉంటున్న జనసేన ఏకైక కార్పొరేటర్ ములగా రమేష్, ఆ పార్టీ మహిళా నేత రాయపాటి అరుణకు కూడా ఆహ్వానాలు వెళ్లలేదట. ఒంగోలులో భారీ కార్యక్రమాన్ని నిర్వహించినా? జనసేనలో ఓ వర్గం అంటూ తమను పక్కన పెట్టడంపై వాళ్ళు కూడా గట్టిగానే ఫైర్ అవుతున్నట్టు తెలిసింది.మరోవైపు అదేసభలో మాట్లాడిన టీడీపీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ బాలినేనిని మరోసారి టార్గెట్ చేసి మాట్లాడటం కూడా వివాదాస్పదం అవుతోంది. ఎన్నికల తర్వాత జనసేనలోకి వచ్చిన వారికి అంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం లేదన్నట్లుగా మాట్లాడారు దామచర్ల. వేరే పార్టీ నుంచి వచ్చిన వ్యక్తులు కుల రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని మాట్లాడటంపై కూడా చర్చించుకుంటున్నారట ఒంగోలులో. ఈ క్రమంలో? ఒంగోలు పరిణామాలను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లాలని భావిస్తున్నారట జనసేన నేతలు. ఇది పార్టీలో కూడా వర్గపోరుకు దారి తీస్తుందని, తీవ్రంగా డ్యామేజ్ జరుగుతుందని భావిస్తోంది ఒంగోలు జనసేనలోని ఓ వర్గం. అటు బాలినేని కూడా సెప్టెంబర్ మొదటి వారంలో పవన్ కళ్యాణ్ తో పాటు సీఎం చంద్రబాబును కూడా కలిసే అవకాశం ఉందంటున్నారట. మొత్తంగా దీన్ని చూస్తుంటే ఒంగోలు కూటమిలో రచ్చ రంబోలా అయ్యేట్టే ఉందంటున్నారు పరిశీలకులు.

### ఏడుపాయల ఆలయంలో కొనసాగుతున్న వరద

మెదక్ ఏడుపాయల శ్రీ వనదుర్గా భవాని దేవస్థానం వద్ద మంజీరా వరద ఉధృతి కొనసాగుతోంది .సింగూర్ ప్రాజెక్టు 3 గేట్ల ద్వారా31 వేల క్యూసెక్కులు వరద నీరు దిగువకు వస్తోంది. 22 రోజుల నుండి రాజగోపురంలో అమ్మ వారి కి ఆలయ అర్చకులు పూజలు నిర్వహిస్తున్నారు.

### నవోదయ స్కూల్ నుంచి బాలిక పరారీ

పల్నాడు చిలకలూరిపేట ఎండలం మద్దిరాల జవహర్ నవోదయ స్కూల్ నుండి బాలిక పరారి అయింది. బుధవారం రాత్రి భోజనం సమయంలో 11వ తరగతి విద్యార్థిని ఒక్కసారిగా గోడ దూకి పారిపోయింది. విద్యార్థిని పరార్ ఘటనపై నాదెండ్ల పోలీసులకు జవహర్ నవోదయ స్కూల్ ప్రిన్సిపాల్ పిర్యాదు చేసారు. పారిపోయే ఒక్కరోజు ముందు 11వ తరగతి విద్యార్థిని స్కూల్లో చేరింది.

# ఏపీకి పెట్టుబడుల వరద

## ఆంధ్ర కేంద్రంగా ఐ ఫోన్స్ తయారీ

తిరుపతి, సెప్టెంబర్ 4, బాబు సీఎంగా ఉంటే అన్నీ అలా అయిపోతాయి అంతే.. ట్రాక్ రికార్డ్ అలా ఉంది మరీ.. కొండలు, గుట్టలున్న బంజారాహిల్స్, జూబ్లిహిల్స్ లో ఐటీని తీసుకొచ్చి హైదరాబాద్ రూపురేఖలు మార్చిన ఘనత చంద్రబాబుది.. ఐటీని హైదరాబాద్ కు తీసుకొచ్చి ఇప్పుడు తెలంగాణకు ఆయువు పట్టుగా మార్చడంలో బాబు కృషి ఉందనేది అందరి మాట.. ఉమ్మడి ఏపీలో హైదరాబాద్ ను డెవలప్ చేసిన చంద్రబాబుకు దేశ, విదేశీ దిగ్గజ పారిశ్రామికవేత్తలతో మంచి సత్సబంధాలున్నాయి. ఆ పరిచయాలే నేడు రాజధాని కూడా లేని ఆయువుపట్టులా నిలుస్తున్నాయి.. బాబు చొరవ.. పారిశ్రామికవేత్తల తోడ్పాటుతో ఏపీకి పెట్టుబడులు వరదలా వస్తున్నాయి. పారిశ్రామికవేత్తల అవసరాలకు అనుగుణంగా భూములు, అనుమతులు, ఇతర సదుపాయాలను కల్పిస్తూ..రాయితీలు ఇస్తూ ఏపీని అభివృద్ధి చేయడంలో చంద్రబాబు మళ్లీ నిత్య కృశీవలుడిగా మారుతున్నారు. 70 ఏళ్ల వయసులోనూ కష్టపడుతూ ఏపీకి గొప్ప కంపెనీలను పట్టుకొస్తున్నాడు. తద్వారా ఉద్యోగ, ఉపాధికి బాటలు వేస్తున్నాడు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడుల రంగం కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది. ప్రముఖ సంస్థ హిందాల్కో ఇండస్ట్రీస్ కుప్పంలో రూ. 586 కోట్లతో ఒక అల్యూమినియం ఎక్స్‌ట్రూషన్ యూనిట్‌ను ఏర్పాటు చేయబోతోంది. ఈ ప్రాజెక్ట్ ప్రత్యేకత ఏంటంటే ఈ యూనిట్‌లో తయారయ్యే అల్యూమినియం ఛాసిస్‌లు నేరుగా ఐఫోన్ తయారీలో ఉపయోగించబడతాయి. దీనితో ఆంధ్రప్రదేశ్ పేరు అంతర్జాతీయ ఐఫోన్ సప్లై చైన్‌లో చేరబోతోందిఈ ప్రాజెక్ట్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గమైన కుప్పంలో స్థాపించడం వెనుక వ్యూహాత్మక కారణాలు ఉన్నాయి. కుప్పం భౌగోళికంగా ఒక త్రి-రాష్ట్ర కూడలి. ఇది కర్ణాటక, తమిళనాడు సరిహద్దులకు దగ్గరగా ఉండటంతో బెంగళూరు, చెన్నై వంటి నగరాల మౌలిక సదుపాయాలకు సులభంగా అనుసంధానం అవుతుంది. వాస్తవానికి కుప్పం నుండి బెంగళూరు ఎయిర్‌పోర్ట్‌కు ఉన్న దూరం, బెంగళూరు నగరం నుండి ఎయిర్‌పోర్ట్‌కు ఉన్న దూరం కంటే తక్కువగా ఉంది. ఇది లాజిస్టిక్స్ ఖర్చులను తగ్గించి, పెట్టుబడిదారులకు ఆకర్షణీయంగా మారింది.ఇప్పటికే బెంగళూరుకు సమీపంలో ఫాక్స్‌కాన్ సంస్థ ఐఫోన్ 17 ఉత్పత్తిని ప్రారంభించింది. ఇప్పుడు కుప్పంలో హిందాల్కో అల్యూమినియం ఛాసిస్ యూనిట్ రావడం ద్వారా ఆంధ్రప్రదేశ్-తమిళనాడు-కర్ణాటక ఈ మూడు రాష్ట్రాల త్రిభుజం, చైనా వెలుపల ఆపిల్‌కి రెండో అతిపెద్ద ఉత్పత్తి కేంద్రంగా మారే అవకాశం ఉంది. ఇది దేశానికి టెక్నాలజీ తయారీలో స్వయంప్రతిపత్తిని పెంచుతుంది.ప్రాజెక్ట్ వల్ల రాబోయే నాలుగేళ్లలో 613 ఉద్యోగాలు సృష్టించబడతాయి. ఈ సంఖ్య పెద్దది కాకపోయినా ఈ ఉద్యోగాలు హై-ఎండ్ మాన్యుఫాక్చరింగ్ రంగంలో ఉండటం వల్ల వాటి నాణ్యత పెరిగింది. సాధారణ కార్మిక పనులు కాకుండా నైపుణ్యం కలిగిన టెక్నీషియన్లు, ఇంజనీర్లు ఈ ప్రాజెక్టుకు అవసరం. ఈ ప్రాజెక్ట్ రాష్ట్రాభివృద్ధికి, నైపుణ్య అభివృద్ధికి కూడా తోడ్పడుతుంది.చంద్రబాబు ముందు నుంచి అభివృద్ధి చేయడంలో సిద్ధహస్తుడు. ఆయనకు విజన్ ఉంది. పెట్టుబడిదారులను ఆకర్షించడంలో అందెవేసిన చేయి. హైదరాబాద్ కు ఐటీని తీసుకొచ్చి ఇప్పుడు దేశ జీడీపీలో తెలంగాణను టాప్ స్థానాల్లో నిలిపారంటే అది చంద్రబాబు ఘనతనే. ఇప్పుడు ఏపీకి కూడా వీలైనన్ని ప్రాజెక్టులు తీసుకొస్తూ అభివృద్ధికి బాటలు వేస్తున్నాడు. ఏపీ ప్రభుత్వం ఈ హిందాల్కో ప్రాజెక్ట్‌ను ఎలక్ట్రానిక్స్ కంపోనెంట్ మాన్యుఫాక్చరింగ్ పాలసీ 2025-30 కింద ఆమోదించబోతోంది. ఇందులో భాగంగా భూ రాయితీలు, పన్ను సడలింపులు వంటి ప్రోత్సాహకాలు ఉంటాయి. భవిష్యత్తులో మరిన్ని ఎలక్ట్రానిక్స్ దిగ్గజాలు ఆంధ్రప్రదేశ్ వైపు దృష్టి సారించడానికి ఇది దోహదం చేస్తుంది. హిందాల్కోతో పాటు, సైరమా సాఉా టెక్నాలజీ కూడా రూ. 1,800 కోట్ల పెట్టుబడితో భారతదేశంలోనే అతిపెద్ద ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్ , కాపర్ క్లాడ్ లామినేట్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయబోతోంది. ఈ రెండు ప్రాజెక్టులు కలిపి చూస్తే, ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ రంగంలో ఒక "కాంపోనెంట్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్"గా రూపాంతరం చెందుతోందని స్పష్టమవుతుంది.ఆంధ్రప్రదేశ్‌కు ఇది కేవలం ఒక పరిశ్రమ కాకుండా ఒక ప్రతిష్టాత్మకమైన అవకాశంగా నిలుస్తుంది. ఆపిల్ వంటి ప్రపంచ బ్రాండ్ సరఫరా గొలుసులో భాగం కావడం ద్వారా రాష్ట్రానికి ఒక కొత్త గుర్తింపు వస్తుంది. భవిష్యత్తులో లాజిస్టిక్స్, అసెంబ్లీ , ఇతర సపోర్ట్ సర్వీసెస్ వంటి అనుబంధ పరిశ్రమలు కూడా ఈ ప్రాంతంలో అభివృద్ధి చెందే అవకాశం ఉంది. కుప్పంలో ప్రారంభమవుతున్న ఈ హిందాల్కో యూనిట్ ఆంధ్రప్రదేశ్‌కి టెక్నాలజీ తయారీ ప్రపంచంలో ఒక బంగారు ద్వారంగా మారనుంది. ఫాక్స్‌కాన్, హిందాల్కో, సైరమా సాఉా వంటి ప్రాజెక్టులు కుప్పాన్ని భవిష్యత్తులో దక్షిణ భారతదేశ సిలికాన్ వ్యాలీగా మార్చే అవకాశం ఉంది.

# ఉపాధ్యాయవృత్తికే వన్నె తెచ్చినమహా మనిషి సర్వేపల్లి రాధాకృష్ణన్

## -నేడు ఆయన జయంతి మరియు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం



వృత్తి రీత్యా, వ్యక్తిత్వ రీత్యా, సంస్కార రీత్యా సర్వేపల్లి మహోన్నతుడు. పువ్వు పుట్టగానే పరిమళిస్తుందన్నట్టు చిన్నతనం నుంచి అసాధారణ ప్రజ్ఞా పాటవాలను ప్రదర్శించిన డాక్టర్ సర్వేపల్లి.. స్వశక్తితో ఉన్నత శిఖరాలకు ఎదిగి పలువురికి మార్గదర్శకంగా, తన వృత్తి ధర్మానికి మకుటంగా వెలిగారు. గురువులకే గురువుగా ఉపాధ్యాయవృత్తికే ఆదర్శంగా నిలిచారు ఆయన..సర్వేపల్లి రాధాకృష్ణన్ సెప్టెంబర్ 5, 1888 జన్మించి? ఏప్రిల్ 17, 1975 మరణించారు. భారతదేశపు మొట్టమొదటి ఉపరాష్ట్రపతి మరియు రెండవ రాష్ట్రపతి కూడా. అంతేకాదు భారతీయ తాత్వికచింతనలో పాశ్చాత్య తత్వాన్ని ప్రవేశ పెట్టినాడని ప్రతీతి. రెండు పర్యాయాలు ఉపరాష్ట్రపతి పదవి చేపట్టి, తరువాత రాష్ట్రపతిగా ఒక పర్యాయం పదవిని చేపట్టి, భారతదేశపు అత్యంత క్లిష్టకాలంలో(చైనా, పాకిస్తానులతో యుద్ధ సమయం) ప్రధానులకు మార్గనిర్దేశం చేశారు.సర్వేపల్లి రాధాకృష్ణన్ 5-9-1888న మద్రాసుకు ఈశాన్యంగా 64 కి.మీల దూరమున ఉన్న తిరుత్తణిలో సర్వేపల్లి వీరస్వామి, సీతమ్మ దంపతులకు జన్మించాడు. వారి మాతృభాష తెలుగు. సర్వేపల్లి బాల్యము, విద్యాభ్యాసము ఎక్కువగా తిరుత్తణి మరియు తిరుపతిలోనే గడిచిపోయాయి. ప్రాథమిక విద్య తిరుత్తణిలో సాగింది. తిరుపతి, నెల్లూరు, మద్రాసు క్రిస్టియన్ కాలేజీ మున్నగుచోట్ల చదివి ఎం.ఏ పట్టా పొందాడు. బాల్యం నుండి అసాధారణమైన తెలివితేటలు కలవాడాయాన. 1906లో 18 సంవత్సరాల చిరుప్రాయంలో శివకామమ్మతో వివాహము జరిగింది. వీరికి ఐదుగురు కూతుళ్ళు, ఒక కుమారుడు కలిగారు.వీళ్లది చాలాపేద కుటుంబం. ఉన్నత విద్య చదివించే స్తోమత లేదని తండ్రి వీరాస్వామి కొడుకును పూజారిగా చేయమన్నారు. కానీ రాధాకృష్ణన్‌కు చదువంటే ప్రాణం. అందుకే ఉన్నత పాఠశాల చదువుకోసం తిరుపతిలోని మిషనరీ పాఠశాలలో చేరారు. ఇక అప్పటినుంచీ ఈయన చదువంతా ఉపకారవేతనాలతోనే సాగిపోయింది. భోజనం చేసేందుకు అరిటాకు కూడా కొనలేని పరిస్థితుల్లో ఆయన నేలను శుభ్రపరచుకొని భోజనం చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి.మద్రాసు క్రిస్టియన్ కళాశాలలో తత్వశాస్త్రంలో ఎమ్మే పూర్తిచేసిన రాధాకృష్ణన్ ఇరవై ఏళ్ల వయసులోనే మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో బోధకుడిగా చేరారు. ఆయన పాఠం చెప్పే తీరు విద్యార్థుల్లో ఎంతో ఆసక్తి కలిగించేది. ఆయన రోజులో 12 గంటలపాటు పుస్తకాలు చదువుతూనే ఉండేవారు. ఎన్నో విలువైన వ్యాసాలు, పరిశోధన పత్రాలను రాసేవారు. రాధాకృష్ణన్ మైసూర్ విశ్వవిద్యాలయం, కోల్‌కతా విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్ పదవులు చేపట్టడమే కాదు, ఆంధ్రా యూనివర్సిటీ, బెనారస్ హిందూ విశ్వవిద్యాలయాల్లో ఉపకులపతి (వైస్‌ఛాన్సలర్) గా పనిచేశారు. రష్యాలో భారత రాయబారిగా కూడా పనిచేశారు.ఆయన రాసిన 'ఇండియన్ ఫిలాసఫీ' పుస్తకం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. ప్రత్యేక ఆహ్వానంపై ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో ప్రసంగించారు. 'యూనివర్సిటీ ఎడ్యుకేషన్ కమిషన్'లో సభ్యుడిగా ఉండి మన విద్యా వ్యవస్థ అభివృద్ధికి ఎన్నో విలువైన సలహాలు, సూచనలు ఇచ్చారు రాధాకృష్ణన్.1952లో మన మొదటి ఉపరాష్ట్రపతిగా, 1962లో భారత రెండో రాష్ట్రపతిగా అత్యున్నత పదవులు చేపట్టారు. 1954లో భారతరత్న పురస్కారం దక్కింది. అయినా ఏనాడూ ఆడంబరాలకు పోలేదు.రాష్ట్రపతిగా ఉన్నప్పుడు వచ్చే వేతనంలో కేవలం 25 శాతం తీసుకుని మిగతాది ప్రధాన మంత్రి సహాయ నిధికి తిరిగిచ్చేవారు.రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నప్పుడు విద్యార్థులకు శ్రద్ధగా బోధించడమే కాదు, వారిపై ప్రేమాభిమానాలు చూపేవారు. ఆయన మైసూరు నుంచి కలకత్తాకు ప్రొఫెసర్‌గా వెళ్లేప్పుడు గుర్రపు బండిని పూలతో అలంకరించి తమ గురువును కూర్చోబెట్టి రైల్వేస్టేషన్ వరకు విద్యార్థులే లాక్కుంటూ వెళ్లారట.రాధాకృష్ణన్ రాష్ట్రపతిగా ఉన్నప్పుడు ఆయన శిష్యులు, అభిమానులు పుట్టినరోజును ఘనంగా చేస్తామని కోరగా, దానికి బదులు ఆ రోజును ఉపాధ్యాయ దినోత్సవంగా చేయాలని ఆయన కోరారట. ఆరోజు నుంచే ఆయన పుట్టినరోజును ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా మారింది

# గంటకు కలిసిరాని కాలం...

విశాఖపట్టణం, సెప్టెంబర్ 4, తెలుగుదేశం పార్టీలో ఓ వెలుగు వెలిగిన ఉత్తరాంధ్ర నేత. ఐదు సార్లు ఎమ్మెల్యే, రెండు సార్లు మంత్రి, ఒక విడత ఎంపీ. మూడు దశాబ్దాల రాజకీయ జీవితంలో ఓటమి అంటే ఎరుగని గంటా?.ఎలక్షన్ వ్యూహాలు డిఫరెంట్ గా వుంటాయి. గెలిచిన చోట తిరిగి పోటీ చేయకపోవడం ఆయన ఆనవాయితీ. అయితే అందుకు భిన్నంగా 2024లో భీమిలి నుంచి రెండోసారి పోటీ చేసి రాష్ట్రంలోనే సెకండ్ హయ్యస్ట్ మెజారిటీతో గెలిచారు గంటా. ఆ జోష్‌లో మరోసారి మంత్రి పదవి ఆశించారాయన. కానీ వివిధ సమీకరణల కారణంగా? ఆ ఛాన్స్ దక్కలేదు. పైగా.. పేరుకి అధికారపార్టీలోనే వున్నా ఒంటరిగా మిగిలిపోయారా??. అనే స్థాయికి చేరుకున్నాయి పరిణామాలు. అందుకు కారణం మాత్రం గంటా శ్రీనివాస్ స్వయంకృతమేనన్నది ఆయన ప్రత్యర్థుల మాట.టీడీపీ అధిష్టానం ఆయనకు నో కాన్ఫిడెన్స్ బోర్డు పెట్టేసిందని, ఇప్పట్లో దాన్ని మార్చే పరిస్థితులు కూడా కనిపించడం లేదని చెప్పుకుంటున్నారు. అందుకు తగ్గ ట్టుగానే సీనియర్ ఎమ్మెల్యేలు ఈ మాజీ మంత్రితో మర్యాద పూర్వక కలయికలు తప్ప కీలక వ్యవహారాల్లో ప్రాధాన్యత ఇవ్వడం లేదన్న ప్రచారం జరుగుతోంది. విశాఖ ఎంపీ శ్రీభరత్, గంటా మధ్య దూరం బహిరంగ రహస్యం. ఇటీవల భీమిలి నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా ఇద్దరు కార్పొరేటర్స్ గళం విప్పితే?. మందలించాల్సిన జిల్లా నాయకత్వం దానికి విస్తృతమైన ప్రచారం కల్పించడంతో పాటు హైకమాండ్ వరకు మోసిందట. అంతకు ముందు విశాఖకు విమాన సర్వీసులు నడపడంపై గంటా చేసిన సోషల్ మీడియా పోస్ట్ పార్టీలో తీవ్ర చర్చకు కారణం అయింది. విశాఖ నుంచి విజయవాడకు విమాన సర్వీసులు కుదించడంపై స్పందిస్తూ? ఆంధ్రా టూ ఆంధ్రా వయా తెలంగాణ అనే పోస్టింగ్ మీద హైకమాండ్ అసహనం ప్రదర్శించినట్టు ప్రచారం జరిగింది. ఇలాంటివన్నీ కలిపి పార్టీ పెద్దలతో గంటాకు గ్యాప్ పెరిగినట్టు చెప్పుకుంటున్నారు. అయితే? ఇదంతా ఇప్పటికిప్పుడు వచ్చింది కాదని, బ్యాక్‌గ్రౌండ్ కూడా గట్టిగానే ఉందంటున్నారు. 2014-19 మధ్య చంద్రబాబు కేబినెట్లో విద్యాశాఖా మంత్రిగా పనిచేశారు గంటా. అప్పట్లో పార్టీ సీనియర్ నేత, ప్రస్తుత స్పీకర్ అయ్యన్నపాత్రుడుతో వర్గ పోరు నడిచింది.ఒకరు చేరదీసిన వాళ్ళని మరొకరు దగ్గరకు రానిచ్చేవారు కాదు. ఈ క్రమంలో విశాఖ భూకుంభ కోణం సహా అనేక అంశాలపై అయ్యన్న, గంటాల మధ్య వార్ పీక్స్ లో నడిచింది. అధినాయకత్వంతో విభేదించడం, అలకపూనడం వంటి చర్యలు గంటా మీద చంద్రబాబుకు ఒక అభిప్రాయం ఏర్పడటానికి కారణం అయ్యాయంటున్నారు. ఇక 2019లో టీడీపీ ఓడిపోయినా? విశాఖ జిల్లాలో మాత్రం నాలుగు సీట్లు గెలుచుకుంది. వీటిలో గంటా విజయం సాధించిన విశాఖ నార్త్ ఒకటి. అప్పట్లో ఎమ్మెల్యేగా గంటా శ్రీనివాస్ టీడీపీని లైట్ తీసుకున్నారన్న అభిప్రాయం బలంగా ఉంది పెద్దల్లో. అందుకు తగ్గట్టే? అధినేత కార్యక్రమాలకు దూరంగా ఉండేవారాయన. హైకమాండ్ ఫోన్లకు అందుబాటులో లేకపోవడం, నియోజకవర్గ బాధ్యతలు ఇన్చార్జ్ చేతుల్లో పెట్టేయడం వంటివి టీడీపీ పెద్దల దృష్టిలో ఆయన పలుచన కావడానికి కారణం అయ్యాయి. అదే సమయంలో గంటా వైసీపీకి దగ్గరవుతున్నారని, ముహూర్తం కూడా పెట్టేసుకున్నారంటూ అప్పట్లో ఒకటికి రెండు సార్లు ప్రచారం జరిగింది. ఆ లీకులను గంటా ఎంజాయ్ చేశారే తప్ప ఖండించకపోవడాన్ని పార్టీ జీర్ణించుకోలేకపోయింది. దాంతో పాటు రుషికొండ వివాదంపై స్పందన.. ఇలా ఒకటి కాదు, రెండు కాదు?చాలా వ్యవహారాల్లో ప్రతికూల వాతావరణం ఏర్పడింది ఆయనకు. దీంతో పొలిటికల్ ప్లాన్స్ వేయడంలో దిట్ట అయిన గంటా? ఇప్పుడు స్టైల్ మార్చారట. తొందరగానే తత్వాన్ని గ్రహించి?. ఈ పరిస్థితుల్లో చంద్రబాబు, లోకేష్‌ను ప్రసన్నం చేసుకోవడం తప్ప మరో ప్రత్యామ్నాయం లేదని డిసైడై పద్ధతి మార్చుకున్నట్టు కనిపిస్తోంది. గతంలో పార్టీ పెద్దలు జిల్లాకు వచ్చినప్పటికీ అంటీముట్టనట్టుగా వుండే పరిస్థితి నుంచి బయటపడి? ఇప్పుడు ఎదురెళ్ళి స్వాగతం పలికే వరకు వచ్చిందట వ్యవహారం. ఇటీవల లోకేష్ తరచూ విశాఖ వస్తున్నారు. మిగిలిన ఎమ్మెల్యేలు వెళ్ళడం, ఆహ్వానించడం రొటీన్ కానీ? గంటా శ్రీనివాస్ గతానికి భిన్నంగా ఎయిర్ పోర్టుకు వెళ్ళి వినమ్రంగా స్వాగతించడం చూసి?.ఇదేదో కొత్తగా వుందే అని గుసగుసలాడేసుకుంటున్నారు పొలిటికల్ సర్కిల్స్‌లో. ఆ మధ్య బహిరంగ వేదికపై చంద్రబాబును ఓ రేంజ్‌లో ఆకాశానికెత్తేశారు గంటా. ఇప్పుడు లోకేష్‌ను ప్రసన్నం చేసుకునేందుకు డబుల్ ట్రయల్స్‌లో ఉన్నారాయన.తాజాగా రెండు రోజుల పర్యటన కోసం విశాఖకు వచ్చిన విద్యాశాఖ మంత్రితో కలిసి ఒకే డయాస్ పంచుకోవడం, భీమిలి నియోజకవర్గం స్కూల్స్‌లో ఏఐ ల్యాబ్స్‌ను ప్రారంభించడం కొంత సానుకూలతగా భావిస్తున్నారు. ఇది ప్రభుత్వ పరంగా జరిగిన కార్యక్రమమే అయినప్పటికీ? లోకేష్‌తో గంటాకు గ్యాప్ తగ్గిందా?.? అన్న భావన కలిగించడానికి ఉపయోగపడుతుందని భావిస్తున్నాయి టీడీపీ వర్గాలు.

రాజకీయంగా వచ్చే ఎన్నికల నాటికి పరిస్థితులను ఇప్పుడే అంచనా వేయడం కష్టం. ఏదేమైనా? ఆయనలో వచ్చిన ఈ మార్పు గురించి మాత్రం పార్టీ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది.

# 22 నుంచి అమల్లోకి కొత్త జీఎస్టీ

ముంబై, సెప్టెంబర్ 4, (న్యూస్ పల్స్) ఊహించినట్టుగానే గేమ్‌ఛేంజర్ లాంటి నిర్ణయాలను ప్రకటించింది జీఎస్టీ కౌన్సిల్. రైతులు, సామాన్య-మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగేలా పెను మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇప్పటివరకున్న జీఎస్టీ స్లాబ్స్‌ను ఎత్తేసి.. రెండే రెంటిండిని తెరపైకి తీసుకొచ్చింది. కొత్త జీఎస్టీ స్లాబ్ రేట్లను సెప్టెంబర్ 22నుంచి అమల్లోకి తీసుకురాబోతోంది కేంద్ర ప్రభుత్వం.దేశ ప్రజలకు సూపర్ గుడ్‌న్యూస్ చెప్పింది కేంద్రం. జీఎస్టీ సంస్కరణలకు శ్రీకారం చుట్టిన నరేంద్ర మోదీ ప్రభుత్వం.. నిత్యవసర వస్తువులపై కలలో కూడా ఊహించనివిధంగా పన్నులను తగ్గించింది. కొన్నింటిపై అయితే మొత్తం జీఎస్టీనే ఎత్తేసింది. కేవలం రెండే రెండు స్లాబులను ప్రకటించింది. ఒకటి ఐదు శాతం, రెండోది 18శాతం.. అయితే, లగ్జరీ ఐటెమ్స్‌పై 40 పర్సెంటేజ్ విధించింది.33 ప్రాణాధార ఔషధాలు, లైఫ్-హెల్త్-టర్మ్ బీమా పాలసీలు, పర్సనల్-లైఫ్ ఇన్సూరెన్స్‌లపై పూర్తిగా ఊని ఎత్తేసింది కేంద్రం. అలాగే, స్టూడెంట్స్‌కి అవసరమైన మ్యాప్స్, చార్ట్స్, గ్లోబ్స్, పెన్సిల్స్, షార్ప్‌నర్స్, ఎరైజర్స్, నోట్‌బుక్స్‌పై ఊని పూర్తిగా తొలగించింది. గతంలో వీటన్నింటిపై 5నుంచి 12శాతం ఊు ఉండేది.నిత్యవసరాలు, వ్యవసాయ ఉత్పత్తులు, ప్యాకేజ్డ్ ఫుడ్, పాల ఉత్పత్తులు, బేబీ కేర్, ఫర్టిలైజర్స్.. ఇలా అనేక వస్తువులపై ఇప్పటివరకు 12 నుంచి 18శాతమున్న ఊుని 5శాతానికి తగ్గించింది. ఇందులో హెయిర్ ఆయిల్, టూత్‌పేస్ట్, సబ్బులు, టూత్‌బ్రెష్‌లు, షేవింగ్ క్రీమ్.. బటర్, నెయ్యి, చీజ్, డెయిరీ ప్రొడక్ట్స్, ప్రీప్యాక్డ్ నమ్‌కీన్స్, కాఫీ-టీ ఉత్పత్తులు.. ప్యాకేజ్డ్ చపాతీ, రోటి, పరోటా.. డ్రై ఫ్రూట్స్ అండ్ నట్స్.. సీ-ఫుడ్.. ఐస్‌క్రీమ్స్, ఫ్రొజెన్ ఫుడ్స్.. ఫ్రూట్ డ్రింక్స్, బేవరేజెస్.. బేకరీ ఉత్పత్తులు, చాక్లెట్స్, పన్నీర్-చెనా, సాస్ అండ్ సలాడ్స్, జామ్ అండ్ జెల్లీస్, ప్లాంట్ బేస్డ్ మిల్క్.. చిన్నపిల్లలకు వాడే నాప్కిన్లు, డైపర్లు, ఫీడింగ్ బాటిల్స్.. డయాగ్నోసిస్ పరికాలు, మెడిసిన్స్, పరికరాలు, కళ్లద్దాలు.. ట్రాక్టర్ విడిభాగాలు.. సైకిల్స్.. బయో పెస్టిసైడ్స్, బిందుసేద్యం పరికరాలు ఉన్నాయి.ఆ తర్వాత 18శాతం స్లాబ్.. ఇందులో సిమెంట్, టూవీలర్స్ అండ్ త్రీవీలర్స్, చిన్న కార్లు, 350 సీసీ కంటే తక్కువ వాహనాలు, ఏసీలు, టీవీలు, క్లీనింగ్ ఉత్పత్తులు, మానిటర్స్ అండ్ ప్రొజెక్టర్స్ ఇందులో ఉన్నాయి. గతంలో వీటన్నింటిపై 28శాతం ఊు ఉండగా.. దాన్నిప్పుడు 18శాతానికి తగ్గించారు. ఇక ఫైనల్‌గా 40 పర్సంటేజ్ స్లాబ్.. ఇందులో దాదాపు విలాసవంతమైన వస్తువులను చేర్చింది. 1200 సీసీ దాటిన పెట్రోల్ కార్లు, 1500 సీసీ దాటిన డీజిల్ కార్లు.. పాన్ మసాలా, సిగరెట్, గుట్కా లాంటి పొగాకు ఉత్పత్తులు.. కార్బొనేటెడ్ కూల్‌డ్రింక్స్‌పై అత్యధికంగా 40శాతం పన్ను విధించింది

.రైతులు, సామాన్యులను దృష్టిలో పెట్టుకుని నెక్స్ట్ జనరేషన్ సంస్కరణలకు శ్రీకారం చుట్టామని భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ఈ జీఎస్టీ సంస్కరణలు.. పౌరుల జీవితాలను వొంరంగావరంనున్నంద న్నారం. పేద-వంధ్యతరగతితో పాటు వ్యవసాయ-వైద్యరంగాల్లో కొత్త జీఎస్టీ స్లాబ్స్.. గేమ్ ఛేంజర్‌గా మారతాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.

## పాఠాలు చెప్పాల్సిన పండితుడు?.

## పీకలదాకా తాగొచ్చాడు..ఇంకేముంది!..

కొమురం పిల్లలకు పాఠాలు చెప్పాల్సిన పంతులు.. పట్టపగలే పీకల దాకా తాగి పడిపోయాడు. చదువు చెప్పేవారు లేక పిల్లలంతా బిక్క మొహం వేశారు. ఈ ఘటన కొమురం భీమ్ జిల్లాలో చోటు చేసుకుంది.జైనూర్ మండలం సుకుద్పల్లి ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఎస్జీటీ గీఆ పనిచేస్తున్న విలాస్ మద్యం సేవించి విధులకు హాజరయ్యాడు. తరగతి గదిలోకి వచ్చి పిల్లలకు చదువు చెప్పకుండా టేబుల్ దగ్గర పడిపోయాడు. ఇదంతా గమనించిన గ్రామస్తులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారులు విచారణ చేపట్టారు.
దీంతో ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారులు విచారణ చేపట్టారు. అధికారుల నివేదికతో జిల్లా గిరిజన సంక్షేమశాఖ ఉపసంచాలకులు ఎస్జీటీ విలాస్ను విధుల నుంచి సస్పెండ్ చేశారు.

## ఏం తగ్గుతున్నాయి... ఏం పెరుగుతన్నాయి

## ఏవి చౌకగా మారాయి?

నిత్యావసరాలు: పనీర్, బ్రెడ్, వెన్న, నెయ్యి వంటి వాటిపై జీఎస్టీ రేటు 12శాతం నుండి 5శాతానికి తగ్గింది. అల్ట్రా హై టెంపరేచర్ పాలు, చెనా వంటి వాటిపై జీఎస్టీ ఉండదు.
ఆహార పదార్థాలు: పాస్తా, నూడుల్స్, కార్న్‌ఫ్లేక్స్, బిస్కెట్లు, కేకులు, స్వీట్లు వంటి ప్యాకేజ్డ్ ఆహార పదార్థాలపై పన్ను 12% నుండి 5%కి తగ్గించారు.
డ్రై ఫ్రూట్స్: బాదం, జీడిపప్పు, పిస్తా, ఖర్జూరం వంటి వాటిపై జీఎస్టీ రేటు 12శాతం నుండి 5శాతానికి తగ్గింది.
వైద్యం ? ఆరోగ్య సంరక్షణ: 33 రకాల మందులు, ఆరోగ్య పరికరాలు, కళ్లద్దాలు, దృష్టి సంబంధిత పరికరాలపై జీఎస్టీ గణనీయంగా తగ్గించారు. ఆరోగ్య బీమా, జీవిత బీమా పాలసీలపై జీఎస్టీ పూర్తిగా రద్దు చేయడం ఒక పెద్ద ఉపశమనం. ట్రాక్టర్లు, బట్టలు, బూట్లు, మరియు పాలరాయి వంటి వాటిపై కూడా పన్ను రేట్లు తగ్గించారు.
సెల్‌ఫోన్లపై జీఎస్టీని 28శాతం నుంచి 5శాతానికి తగ్గించారు. ఫ్యాన్లు, కంప్యూటర్స్, ల్యాప్‌టాప్స్‌పై జీఎస్టీని 5శాతానికి తగ్గించారు. సిమెంట్‌పై పన్ను 28శాతం నుండి 18శాతంకి తగ్గించారు. టీవీలు , వాషింగ్ మెషీన్లు, ఏసీలపై గతంలో ఉన్న 28శాతం నుండి 18శాతానకి పన్ను తగ్గించారు. చాలా ఎరువులపై జీఎస్టీని 5శాతానికి తగ్గించారు.
ఏవి ఖరీదయ్యాయి?
లగ్జరీ కార్లపై 40శాతం జీఎస్టీ విధించనున్నారు. 350 సీసీ కంటే ఎక్కువ ఇంజిన్ ఉన్న బైక్‌లు, ఇతర లగ్జరీ వస్తువులపై ప్రత్యేక, అధిక స్లాబ్ వర్తిస్తుంది. కార్బొనేటెడ్ కూల్ డ్రింక్స్, జ్యూస్‌లపై 40శాతం జీఎస్టీ విధించనున్నారు. పొగాకు, జర్దా, పాన్ మసాలా, ఫ్లేవర్ ఉన్న ప్యాకేజ్డ్ పానీయాలపై 40శాత పన్ను రేటు విధిపెరగనుంది.
ఈ సంస్కరణల ద్వారా ప్రభుత్వం పన్ను వ్యవస్థను సరళీకృతం చేసి, సామాన్యులకు ఉపశమనం కల్పించే ప్రయత్నం చేసింది. ఈ కొత్త మార్పుల వల్ల మార్కెట్‌లో ధరల తగ్గుదల ఉంటుందని భావిస్తున్నారు

# కుటుంబ రాజకీయాలకు బలేనా

రాజకీయం.. దాని పేరే రాజకీయం. ఎన్నో యుగాలుగా ఈ రాజకీయం రాజ్యమేలుతూ వస్తోంది. ఆధిపత్యం కోసం.. అధికారం కోసం నడిచే సమరమే రాజకీయం. ప్రజలకు సేవ చేయాలనుకునేవారు రాజకీయాల్లోకి వస్తారు. కానీ ఒక్కొక్కరిది ఒక్కో మార్గం. మనుషులను, వ్యవస్థలను, చివరకు కుటుంబాలను అడ్డగోలుగా చీల్చేస్తుంది రాజకీయం. అలనాటి గాంధీ కుటుంబం నుంచి.. తాజాగా నేటి కేసిఆర్ కుటుంబం వరకు రాజకీయ చీలికలు కొనసాగుతూనే ఉన్నాయి. తెలంగాణలో ప్రస్తుతం బీఆర్ఎస్ నుంచి కల్వకుంట్ల కవిత సస్పెండ్ కావడంతో దేశవ్యాప్తంగా చర్చ నడుస్తోంది. తెలుగు నాట నందమూరి తారక రామారావు, చంద్రబాబు, వైయస్ రాజశేఖర్ రెడ్డి, కల్వకుంట్ల చంద్రశేఖర రావు కుటుంబాల్లో సైతం చీలిక వచ్చిన విషయాన్ని ఎక్కువ మంది ప్రస్తావిస్తున్నారు.

తెలుగు రాష్ట్రాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి, బిఆర్ఎస్ కు దగ్గర సంబంధాలు ఉన్నాయి. ఆ రెండు పార్టీలకు ఉమ్మడి ప్రత్యర్థి చంద్రబాబు. ఆపై కాంగ్రెస్ పార్టీ అంటే విపరీతమైన ద్వేషం. బిజెపి విషయంలో సరైన స్టాండ్ లేదు. తమ సొంత రాష్ట్రాల ప్రయోజనాల విషయంలో రాజీ పడ్డారన్న విమర్శ అటు కెసిఆర్, ఇటు జగన్మోహన్ రెడ్డి లపై ఉంది. ముందుగా కేసిఆర్ అధికారానికి దూరమయ్యారు. తరువాత జగన్మోహన్ రెడ్డి వంతు వచ్చింది. రాజకీయంగా ఇద్దరి పరిస్థితి గడ్డు స్థితిలో ఉంది. పైగా సమీప బంధువులు, కుటుంబ సభ్యులపై అవినీతి ఆరోపణలు ఉన్నాయి. అలా సొంత కుటుంబ సభ్యులే ఈ తరహా ఆరోపణలు చేస్తున్నారు. అయితే తాజాగా తెలంగాణలో సొంత కుటుంబ సభ్యులపై విమర్శలు చేశారు కేసీఆర్ కుమార్తె కవిత. అయితే ఏపీలో సైతం జగన్మోహన్ రెడ్డి సోదరి షర్మిల సైతం ఇదే తరహా ఆరోపణలు చేశారు. దీంతో ఆ రెండు పార్టీల మధ్య భావ సారూప్యత కొనసాగుతోంది.తెలంగాణలో కెసిఆర్ కుమార్తె సొంత పార్టీ నుంచి బహిష్కరణకు గురయ్యారు. ఆమె అదే పార్టీకి చెందిన తమ సమీప బంధువు హరీష్ రావు, సంతోష్ రావులపై సంచలన ఆరోపణలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భారీ అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. దీంతో ఆమె పై సస్పెన్షన్ వేటు పడింది. ఆమె సైతం తాను చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటించారు. అయితే గత కొంతకాలంగా ఆమె సొంత కుటుంబ సభ్యులపై విరుచుకుపడుతున్నారు. అయితే హరీష్ రావు తో పాటు సంతోష్ రావులపై విమర్శలు చేయడంతో ఆమె అసలు అజెండా బయటపడింది. వారిద్దరి కారణంగానే ఆమె గత కొద్ది రోజులుగా ఇలాంటి ఆరోపణలు చేస్తున్నట్లు స్పష్టమవుతోంది.ఏపీలో సైతం హరీష్ రావు మాదిరిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అవినాష్ రెడ్డి రూపంలో ప్రతి బంధకం ఏర్పడింది. తెలంగాణలో కెసిఆర్ ను అడ్డం పెట్టుకొని హరీష్ రావు భారీ అవినీతికి తెర తీసారని కవిత చెబుతున్నారు. అదే మాదిరిగా ఏపీలో సైతం అవినాష్ రెడ్డి జగన్మోహన్ రెడ్డిని అడ్డం పెట్టుకొని హత్య రాజకీయాలకు పాల్పడ్డారని షర్మిల ఆరోపిస్తున్నారు. వివేకానంద రెడ్డి హత్య కేసులో అవినాష్ రెడ్డి ప్రధాన నిందితుడని.. ఆయనను జగన్మోహన్ రెడ్డి కాపాడే ప్రయత్నం చేస్తున్నారని 1995లో ప్రత్యేక పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీలో తిరుగుబాటు జరిగింది. చంద్రబాబు చేతిలోకి తెలుగుదేశం పార్టీ వచ్చింది. అయితే ఎన్టీఆర్ మరణానంతరం నందమూరి హరికృష్ణ టిడిపి నుంచి సస్పెండ్ అయ్యారు. ఏకంగా హరికృష్ణ చంద్రబాబు నాయకత్వాన్ని సవాల్ చేశారు. దీంతో ఆయనపై బహిష్కరణ వేటు పడింది. అటు తరువాత అన్న తెలుగుదేశం పార్టీని స్థాపించారు హరికృష్ణ. కానీ అనుకున్నంతగా సక్సెస్ కాలేకపోయారు. దీంతో తన పార్టీని తెలుగుదేశం పార్టీలో విలీనం చేయవలసి వచ్చింది.కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రాగలిగారు వైయస్ రాజశేఖర్ రెడ్డి. ఏపీలో అధికారంలోకి రావడంతో పాటు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు దోహదపడ్డారు. కానీ వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం ఆయన కుమారుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేశారు. అయితే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆ పార్టీకి అండదండగా నిలిచారు రాజశేఖర్ రెడ్డి కుమార్తె షర్మిల. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత షర్మిలకు తగినంత ప్రాధాన్యం దక్కలేదు. దీంతో ఆమె పార్టీ నుంచి బయటకు వెళ్ళిపోయారు. కాంగ్రెస్ పార్టీలో చేరి ఏపీ అధ్యక్షురాలుగా మారారు. సోదరుడు జగన్మోహన్ రెడ్డి పైనే కాలు దువ్వుతున్నారు.తెలంగాణ తెచ్చిన నేతగా గుర్తింపు పొందారు కల్వకుంట్ల చంద్రశేఖర రావు. తెలంగాణకు తొలిసారిగా ముఖ్యమంత్రి అయ్యారు. రెండోసారి అధికారంలోకి వచ్చారు. కానీ 2023 ఎన్నికల్లో దారుణంగా ఓడిపోయారు. అప్పటినుంచి ఆ పార్టీ సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటుంది. ఇప్పుడు పార్టీ లైన్ దాటిన ఆయన కుమార్తె కవిత సస్పెన్షన్కు గురయ్యారు. కెసిఆర్ కుమార్తెగా, ఉద్యమ నాయకురాలిగా పార్టీలోకి వచ్చారు. గత కొన్ని రోజులుగా సొంత పార్టీపై, పార్టీ నేతలపై చేస్తున్న కామెంట్లు తీవ్ర వివాదాస్పదంగా మారుతున్నాయి. తాజాగా హరీష్ రావు, సంతోష్ రావులపై కవిత చేసిన కామెంట్స్ దుమారానికి కారణం అయ్యాయి. దీంతో కెసిఆర్ ఆదేశాల మేరకు ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. అయితే గత నాలుగు దశాబ్దాలుగా తెలుగు రాజకీయాలను ప్రభావితం చేసిన నేతల కుటుంబాల్లో.. రాజకీయ చీలికలు సర్వసాధారణంగా మారాయి.తద్వారా కుటుంబ రాజకీయాల మూలంగానే రెండు రాష్ట్రాల్లో రెండు పార్టీలు నష్టపోయాయి అన్న విశ్లేషణలు వ్యక్తమవుతున్నాయి. కుటుంబ రాజకీయాలు మూలంగానే ప్రత్యర్థులకు అవి వరంగా మారాయి అని టాక్ వినిపిస్తోంది

## మరింత చౌకగా పెట్రోల్...

మాస్కో, సెప్టెంబర్ 4, (న్యూస్ పల్స్)అట్లాంటిక్ బేసిన్ నుంచి తీసే.. బ్రెంట్ చమురుతో పోలిస్తే దాదాపు 5 డాలర్లు చౌకగా రష్యా చమురు అమ్ముతోంది. దీంతో.. ట్రంప్ బెదిరింపులను పట్టించుకోకుండా.. మనదేశం రష్యా నుంచి చమురు కొనుగోళ్లను కొనసాగిస్తోంది. 2019–2020 ఆర్థిక సంవత్సరంలో భారత్ ముడిచమురు దిగుమతుల్లో రష్యా వాటా కేవలం 1.7 శాతం ఉండగా.. 2024–25 సంవత్సరంలో ఏకంగా 35.1శాతానికి ఎగబాకింది. పరిమాణం పరంగా చూస్తే.. 2024–25 ఆర్థిక సంవత్సరంలో భారత్ 245 మిలియన్ మెట్రిక్ టన్నుల(ఎంఎంటీ) ముడిచమురును దిగుమతి చేసుకోగా.. ఇందు లో 88 ఎంఎంటీ ముడిచమురు ఒక్క రష్యా నుంచే రావడం గమనార్హం. అమెరికా ఒత్తిళ్ల మధ్య కూడా భారత్‌కు రష్యానే అతిపెద్ద చమురు సరఫరాదారుగా నిలిచింది. జులైలో దాదాపు 32 వేల కోట్ల మేర విలువైన చమురును భారత్ రష్యా నుంచి కొనుగోలు చేసింది. ఇంధన అవసరాల కోసం భారత్ 85 శాతం మేర దిగుమతులపై ఆధారపడాల్సి వస్తోంది. ఇరాక్, సౌదీ అరేబియా, యూఏఈ సహా దాదాపు 40 దేశాల నుంచి ముడిచమురును సమకూర్చుకుంటోంది. గయానా, బ్రెజిల్, కెనడా వంటి దేశాలు కొత్తగా చేరడంతో భారత్ ఇంధన భద్రత మరింత మెరుగుపడింది. రష్యా ఆయిల్ లేకున్నా భారత్ ఇతర దేశాలతో ఉన్న సంబంధాలతో తన డిమాండ్‌కు సరిపడా ముడిచమురును సమకూర్చుకునే అవకాశం ఉంటుంది. కానీ అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు పెరిగితే దేశ దిగుమతుల వ్యయాలు పెరగడానికి ఆస్కారం ఉంటుంది.కానీ, ట్రంప్ సుంకాలతో.. ఈ సెప్టెంబర్ నుంచి రష్యా నుంచి మరింత చమురు దిగుమతి చేసుకోవాలని, భారత్ భావిస్తోంది. సుమారు మూడు లక్షల బ్యారెల్స్ చమురును రష్యా నుంచి అదనంగా కొనుగోలు చేయాలని భారత్ ప్రణాళిక సిద్ధం చేసుకుంది. అంతేకాక, రష్యా ఒక బ్యారెల్‌పై 2 నుంచి 3 డాలర్ల డిస్కౌంట్ కూడా ఇవ్వటంతో.. భారత్‌కు ఈ కొనుగోళ్లు మరింత లాభదాయకంగా మారనున్నాయి.

## ఎన్నికలకు రెడీ అవుతున్న ఏపీ సర్కార్

విజయవాడ, సెప్టెంబర్ 4, ఏపీలో మరో ఎన్నికలకు రంగం సిద్ధం అవుతోంది. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ఎలక్షన్ కమిషన్ కసరత్తు ప్రారంభించింది. ప్రస్తుత పాలకవర్గాల పదవీకాలం ముగియడానికి ముందే ఎన్నికలు నిర్వహించాలని ఆలోచన చేస్తోంది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని పంచాయితీ రాజ్, పురపాలక శాఖల కమిషనర్లకు లేఖలు రాశారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లు ప్రారంభించాలని ఆ లేఖలో కోరారు. ప్రస్తుత సర్పంచుల పదవీకాలం వచ్చే ఏడాది ఏప్రిల్ తో ముగియనుంది. మార్చిలో మున్సిపాలిటీలకు సంబంధించి పాలకవర్గాల పదవి కాలం ముగియనుంది. అయితే ఐదేళ్ల పదవీకాలం ముగియడానికి మూడు నెలల ముందు ఎన్నికలు నిర్వహించే అవకాశం మున్సిపల్ కార్పొరేషన్ చట్టం 1955 లో ఉంది. అందుకే జనవరిలో ఎన్నికలు నిర్వహించాలని స్టేట్ ఎలక్షన్ కమిషన్ భావిస్తోంది.తక్షణం ఎన్నికల ఏర్పాట్లు ప్రారంభిస్తే.. జనవరి నాటికి నిర్వహణ సాధ్యమవుతుందని ఎన్నికల కమిషన్భావిస్తోంది. అక్టోబర్ 15లోగా రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుంది. వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను అక్టోబర్ 16 నుంచి నవంబర్ 15లోగా ప్రచురించాలి. నవంబర్ 1 నుంచి 15లోగా ఎన్నికల అధికారుల నియామకాన్ని చేపట్టాలి. నవంబర్ 16 నుంచి 30లోగా పోలింగ్ కేంద్రాలను ఖరారు చేయాలి. డిసెంబర్ 15 లోపు రిజర్వేషన్లు ఖరారు చేయాలి. డిసెంబర్ చివరి వారంలో అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి.. 2026 జనవరిలో ఎన్నికల నోటిఫికేషన్, అదే నెలలో ఫలితాలు ప్రకటించేలా చేయాలన్నది ఎన్నికల కమిషన్ ప్రణాళిక.మరోవైపు జూలైలో ఎంపీటీసీ/ జడ్పిటిసి ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల కమిషన్ సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ప్రతినిధులు ఉన్నారు. అయితే అభివృద్ధి పరంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అందుకే మూడు నెలల ముందే ఎన్నికలు నిర్వహించి పాలకవర్గాలను తేవాలని ప్రభుత్వం భావిస్తోంది. కేంద్ర ప్రభుత్వ నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక నిధుల విషయంలో పంచాయతీల్లో ఇబ్బందులు ఉన్నాయి. కొన్ని పంచాయతీల్లో పనులకు అవరోధాలు ఏర్పడుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన స్థానిక సంస్థల ప్రతినిధులు కావడంతో అడ్డుపడుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో వీలైనంత త్వరగా కొత్త పాలకవర్గాలను తెచ్చి.. అభివృద్ధి పనులను పరుగులెత్తించాలని ప్రభుత్వం భావిస్తోంది.

## కామారెడ్డి ఎమ్మెల్యే కాంట్రవర్సీ

నిజామాబాద్, సెప్టెంబర్ 4, కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి ప్రజల్ని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు బాగా వైరల్ అవుతున్నాయి. ఒక రకంగా అవి తెలంగాణ బీజేపీని కూడా షేక్ చేస్తున్నట్టు చెప్పుకుంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరగబోతున్న టైంలో.. వరద, బురదతో నానా తిప్పలు పడుతున్న జనం సాయం అడిగితే ఎమ్మెల్యే విచక్ష లేకుండా అంతలేసి మాటలు అంటారా అంటూ చర్చ జరుగుతోంది. రేపు స్థానిక ఎన్నికల్లో దీని ప్రభావం కనీసం కామారెడ్డి నియోజకవర్గంలోనైనాసరే? పార్టీ మీద పడుతుందన్న అంచనాలు పెరుగుతున్నాయి. వరదల్లో సర్వస్వం కోల్పోయి.. ప్రజలు కష్టాల్లో ఉంటే.. ఎమ్మెల్యే రమణారెడ్డి తీవ్ర వివాదస్పద వాఖ్యలు చేశారు. అతి విశ్వాసంతోనే ప్రజలు వరదల్లో చిక్కుకున్నారని, మీ బాత్రూంకొచ్చి కడగమంటారా అంటూ ఆయన తీవ్ర అభ్యంతరకరంగా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. సోషల్ మీడియాతో పాటు ఇటు లోకల్ కాంగ్రెస్– బీఆర్ఎస్ నాయకులు సైతం ఎమ్మెల్యే వాఖ్యలను తప్పు పడుతున్నారు. కాటిపల్లి.. కామారెడ్డి ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తుంటే.. ఎమ్మెల్యేగా చేతనైతే సాయం చేయాలిగానీ? బాధలో ఉన్నావాళ్ళని చులకన చేసి ఎలా మాట్లాడుతారంటూ కౌంటర్ ఇస్తోంది బీఆర్ఎస్. ఇటు వరద బాధితులు సైతం ఎమ్మెల్యే వాఖ్యలపై షాకయ్యారట. ఎన్నికల్లో నెత్తిన పెట్టుకుని పెద్ద పెద్ద వాళ్ళని కాదని ఈయన్ని గెలిపిస్తే? ఇప్పుడిలా మేం బాధలో ఉంటే విచక్షణ లేకుండా మాట్లాడతారా అంటూ ఫైరైపోతున్నారట. సాధారణంగా? సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటారు కామారెడ్డి ఎమ్మెల్యే. గత అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ సీఎం, ప్రస్తుత సీఎంను ఓడించి జెయింట్ కిల్లర్‌గా నిలిచి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారాయన. అంతవరకు బాగానే ఉన్నా? తాజాగా కామారెడ్డిని కుదిపేసిన వరదల విషయమై ఆయన ఆఫ్ ద రికార్డ్‌లో చేసిన ఈ వివాదాస్పద వ్యాఖ్యలే కలకలం రేపుతున్నాయి. నిన్నటిదాకా ఏ సోషల్ మీడియా అయితే ఆయన్ని హీరోలా ప్రొజెక్ట్ చేసిందో? ఇప్పుడు అదే సోషల్ మీడియా? రమణారెడ్డిన ఎత్తి వరద బురదలోవేసేసింది. సర్వం కోల్పోయిన బాధితులు కడుపు కాలుతూ సాయం కోసం ఎదురు చూస్తుంటే? వాళ్ళ ఆక్రందనలు ఈయనగారికి గొంతెమ్మ కోరికల్లా కనిపిస్తున్నాయా అంటూ తెగ ట్రోల్ చేసేస్తున్నారు కామారెడ్డి గ్రూప్స్‌లో. నేను వరద బాధిత ప్రాంతాలన్నిటిలో పర్యటించానుగానీ? ఫోటోలకు ఫోజులు ఇవ్వలేదని వివరణ ఇచ్చుకుంటున్నా? దాన్నెవరూ పట్టించుకోవడం లేదు. ఈ వివాదాస్పద వ్యాఖ్యలే హైలైట్ అవుతున్నాయి. అసలు వరదలు రావడానికి కారణం జనమేనని, ఆక్రమణల వల్లే పరిస్థితి ఇంతలా దిగజారిందని అంటున్న క్రమంలోనే వివాదాస్పదంగా మాట్లాడారాయన. మీరు ఓటు వేసినందుకు నేనొచ్చి ? కడగాలంటే కుదరదనమే వివాదానికి మూల కారణం. ఆయన ఉద్దేశ్యం ఏదైనా? చెప్పాలనుకున్నదేమైనా? చెప్పిన విధానం మాత్రం దారుణంగా ఉందన్న అభిప్రాయం బలంగా ఉంది నియోజకవర్గంలో. ప్రజల్ని తప్పు బట్టేలా ఎమ్మెల్యే చేసిన వాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో బీజేపీ శ్రేణులు తలలు పట్టుకుంటున్నాయట. వరద బాధితులపై ఎమ్మెల్యే అనుచిత వాఖ్యలు.. పార్టీకి తలనొప్పిగా మారాయంటున్నారు. ఆ వివాదాస్పద వాఖ్యలపై సదరు ఎమ్మెల్యే మళ్లీ స్పందిస్తారా? లైట్ తీసుకుంటారా అన్నది చూడాలి.

## దారికొస్తున్న అగ్రరాజ్యం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4, భారత్‌పై అగ్రరాజ్యం అమెరికా తాజాగా 50 శాతం సుంకాలు విధించింది. మొదట 25 శాతం సుంకాలు విధించిన అధ్యక్షుడు డొనాల్డ ట్రంప్ తర్వాత రష్యానుంచి భారత్ చమురు దిగుమతి చేసుకుంటుందన్న సాకుతో మరో 25 శాతం సుంకాలు విధించారు. దీంతో భారత ఎగుమతులు ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నాయి. భారత్ కూడా ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషిస్తోంది. అయితే భారత్‌తో అమెరికా సంబంధాలు చరిత్రలో ఎన్నో ఒడిదొడుకులను చూశాయి. ప్రజాస్వామ్య బంధం సహజంగా బలపడాల్సినప్పటికీ, అమెరికా ఆధిపత్య ధోరణి, వాణిజ్య ప్రయోజనాలు, భౌగోళిక రాజకీయ వ్యూహాలు తరచూ అడ్డుగా నిలిచాయి. 1990లలో క్రయోజెనిక్ ఇంజిన్ సాంకేతికతను రష్యా నుంచి సమకూర్చుకోవడానికి భారత్ చేసిన ప్రయత్నాలను అమెరికా అడ్డుకోవడమే ఇందుకు నిదర్శనం. తమ వాణిజ్య ప్రయోజనాలకు ముప్పు వాటిల్లుతుందని భావించిన అమెరికా, రష్యాపై ఒత్తిడి చేసి ఒప్పందాన్ని రద్దు చేయించింది. ఫలితంగా, భారత్ స్వయంశక్తితో క్రయోజెనిక్ ఇంజిన్‌ను అభివృద్ధి చేయడానికి రెండు దశాబ్దాలు శ్రమించాల్సి వచ్చింది.2025 ఆగస్టు 30న శ్రీహరికోట నుంచి ప్రయోగించిన నైసార్ ఉపగ్రహం భారత్?అమెరికా సహకారానికి నిదర్శనం. ఈ ఉపగ్రహం, జీఎస్ఎల్వీ మార్క్?2 రాకెట్ ద్వారా కక్ష్యలోకి చేరింది. అయితే ఇది ఒకప్పుడు వివాదానికి కారణమైన క్రయోజెనిక్ ఇంజిన్‌తోనే సాధ్యమైంది. ఈ ఘట్టం రెండు దేశాల మధ్య సాంకేతిక సహకారం, ఉమ్మడి లక్ష్యాలను సాధించే దిశగా ఒక అడుగును సూచిస్తుంది.

అయితే, ఈ సహకారం గతంలో అమెరికా విధించిన ఆంక్షలను మరచిపోనివ్వదు. ఈ ఉపగ్రహం ఒకవైపు స్నేహానికి చిహ్నంగా నిలిచినప్పటికీ, భారత్ స్వదేశీ సామర్థ్యాన్ని గుర్తుచేస్తుంది.1998లో భారత అణుపరీక్షల తర్వాత అమెరికా విధించిన ఆంక్షలు భారత సాంకేతిక ప్రగతికి తీవ్ర సవాళ్లను తెచ్చాయి. తేజస్ యుద్ధవిమాన ప్రాజెక్టు ఈ ఆంక్షల వల్ల ఆలస్యమైంది. అమెరికా సంస్థల నుంచి భారత శాస్త్రవేత్తలను బహిష్కరించడం, సాంకేతిక సహకారాన్ని నిలిపివేయడం వంటి చర్యలు భారత్‌ను తాత్కాలికంగా కుంగదీశాయి. అయినప్పటికీ, ఈ సవాళ్లు భారత శాస్త్రవేత్తలను స్వావలంబన దిశగా నడిపించాయి. తేజస్ విమానంలో స్వదేశీ ఆవిష్కరణలతో అధునాతన సాంకేతికతను అభివృద్ధి చేయడం, క్రయోజెనిక్ ఇంజిన్‌ను సొంతంగా తయారు చేయడం వంటివి ఈ స్వయంశక్తి ఫలితాలు. ఈ అనుభవాలు భారత్‌కు ఒక కీలక పాఠాన్ని నేర్పాయిప్రస్తుతం అమెరికా విధిస్తున్న సుంకాలు మరోసారి ద్వైపాక్షిక సంబంధాలను సవాలు చేస్తున్నాయి. ఈ సుంకాలు భారత ఆర్థిక, వాణిజ్య ప్రయోజనాలను దెబ్బతీసే ప్రమాదం ఉంది. అయితే, చరిత్ర ఆధారంగా చూస్తే, ఈ సవాళ్లు భారత్‌కు కొత్తవి కావు. గతంలో ఆంక్షలను ఎదుర్కొన్న విధంగానే, స్వదేశీ ఆవిష్కరణలు, స్వావలంబన వ్యూహాలతో ఈ సుంకాల ప్రభావాన్ని తగ్గించవచ్చు. భారత్ యొక్క ఆర్థిక, సాంకేతిక సామర్థ్యాలు ఈ సవాళ్లను అవకాశాలుగా మలచగలవని చరిత్ర నిరూపించింది

## కవిత హడావిడేనా



హైదరాబాద్, సెప్టెంబర్ 4, కల్వకుంట్ల కవిత ఇక బయటకు వెళ్లేందుకు నిర్ణయించుకున్నారు. అయితే ఆమె భవిష్యత్ ప్రణాళిక మాత్రం కొత్త పార్టీ అన్నది మాత్రం అర్థమవుతుంది. బీఆర్ఎస్ నాయకత్వం తనపై సస్పెన్షన్ వేటు వేయడాన్ని కవిత జీర్ణించుకోలేకపోతున్నారు. తన తండ్రి చుట్టూ దయ్యాలున్నాయని, తన తండ్రి దేవుడని అన్నప్పటికీ కేసీఆర్ కుమార్తె విషయంలో వెనక్కు తగ్గలేదు. పార్టీ కోసం కల్వకుంట్ల కవితను సస్పెండ్ చేశారు. అసలే తనకు పార్టీలో జరుగుతున్న అన్యాయానికి రగిలిపోతున్న కవిత సస్పెన్షన్ తో మరింతగా రగిలిపోతున్నట్లే ఉంది. అందుకే కవిత పార్టీకి గుడ్ బై చెప్పాలని నిర్ణయించుకుంది. దీంతో పాటు పార్టీ తనకు ఇచ్చిన ఎమ్మెల్సీ పదవి కూడా త్యజించి జనంలోకి వెళ్లేందుకు సిద్ధమయినట్లు కనిపిస్తుంది.. కల్వకుంట్ల కవిత తన తండ్రి కేసీఆర్ పై యుద్ధం కాకుండా, బీఆర్ఎస్ పార్టీ నేతలపైనే వార్ ప్రకటించేందుకు సిద్ధమయినట్లు కనపడుతుంది. ఇప్పటికిప్పుడు కాకపోయినా కవిత కొత్త పార్టీ ప్రకటించే అవకాశాలను ఎవరూ కొట్టిపారేయలేరు. తన తండ్రి కేసీఆర్ తనపై సస్పెన్షన్ నిర్ణయాన్ని తప్పనిసరి పరిస్థితుల్లో తీసుకున్నారని ఆమెకు తెలుసు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి సీబీఐ విచారణతో చికాకులో ఉన్న పెద్దాయనను కవిత మరింత చికాకు పెట్టినట్లయింది. అయితే కవిత చాలా రోజులుగా పార్టీపైన, నేతలపైన విమర్శలు చేసినా కేసీఆర్ ఓపిక పట్టారు. పెద్దగా పట్టించుకోనట్లు వదిలేశారు. అయితే కాళేశ్వరం విషయంలో కవిత చేసిన కామెంట్స్ ఆయననే ఇబ్బంది పెట్టాయి. కనీసం బంధువులని లేకుండా, పార్టీలో తనకు ముఖ్యులని తెలిసినా కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలతో ఆయన ఇబ్బంది పడ్డారు. అందుకే ఆయన తన భార్యతోనూ చర్చించారు. కుమార్తె అని చూస్తూ ఊరుకుంటే రానున్న ఎన్నికలకు ముందు మరింత మంది నేతలు రెచ్చిపోయే అవకాశాలు లేకపోలేదు. అందుకే కవితను సస్పెండ్ చేసి ఆమె భవిష్యత్ లో చేసే విమర్శలకు ప్రాధాన్యత లేకుండా ప్రస్తుతానికి అయితే చేయగలిగారు. కవిత ఇప్పుడు ఏం మాట్లాడినా ప్రజలు పెద్దగా పట్టించుకోరు. అయితే ఒకటి మాత్రం నిజం. ఏపీలో వైఎస్ షర్మిలను ఎవరూ పట్టించుకునే వారు లేరు. తొలినాళ్లలో ఉన్న క్రేజ్ రానురాను తగ్గిపోయింది. కవిత విషయంలోనూ అదే జరుగుతుంది. సొంత పార్టీ పెట్టినా కల్వకుంట్ల కవిత చేతులు కాల్చుకోవడం తప్ప మరొక ప్రయోజనం ఉండదన్నది వాస్తవం. మరి కవిత తీసుకునే నిర్ణయం ఆమెకే వదిలేసిన్నా.. రాజకీయంగా ఏదో ఒకరోజు మళ్లీ కారు ఎక్కాల్సిందేనని చెప్పక తప్పదు.

సెంటిమెంట్ జోడిస్తూ..

కవిత మీడియా సమావేశాన్ని పరిశీలించినప్పుడు ఒక విషయం స్పష్టంగా అర్థమవుతుంది. తనకు తండ్రి కేసీఆర్, సోదరుడు కేటీఆర్ లపై ఎటువంటి వ్యతిరేకం లేదని చెప్పకనే చెప్పారు. కేసీఆర్, కేటీఆర్ లు మంచోళ్లేనని, కానీ ఆయన పక్కన ఉండి చెడగొడుతుంది హరీశ్ రావు, సంతోష్ రావులు మాత్రమేనని అన్నారు. కేటీఆర్ ను ఓడించడానికి హరీశ్ రావు అరవై లక్ష రూపాయలు సిరిసిల్ల నియోజకవర్గానికి పంపారని తెలిపారు. అలాగే కేసీఆర్ ను ఓడించడానికి కూడా హరీశ్ రావు ప్రయత్నించారని తెలిపారు. అదే సమయంలో దుబ్బాక ఉప ఎన్నికల్లో ఓటమికి కూడా హరీశ్ రావు కారణమని ఆమె చెప్పారు. హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో పార్టీ ఓటమికి కూడా హరీశ్ రావు కారణమని కల్వకుంట్ల కవిత తెలిపారు. ఎన్ని జన్మల పుణ్యముంటే తనకు కేసీఆర్ లాంటి తండ్రి ఉంటారని కూడా సెంటిమెట్ తో కొట్టారు. హరీశ్ రావు, సంతోష్ రావులు గత కొన్నేళ్ల నుంచి తనపై కుట్రలు చేస్తూ వస్తున్నారని, వాళ్లిద్దరూ రేవంత్ రెడ్డి తో ఏకమై తనను బయటకు పంపేందుకు కూడా కుట్రలు పన్నింది వాళ్లేనని స్పష్టంగా చెప్పారు. వ్యక్తిగత లబ్ది పొందేవాళ్లు తాము ముగ్గురం కలసి ఉండొద్దని భావించి మొదటి అడుగులో తనను పార్టీ నుంచి బయటకు పంపారని అన్నారు. తనకు తొలిసారిగా ఆరడుగుల బుల్లెట్ తాకిందని, తర్వాత రామన్నను, తర్వాత కేసీఆర్ ను కూడా తాకే అవకాశం లేకపోలేదని కవిత తెలిపారు. తాను, కేటీఆర్ లు తెలంగాణ ఉద్యమం సమయంలో తండ్రి పడుతున్న కష్టాన్ని చూసి ఆయన వెంట నడిచామన్నారు. తమ కుటుంబం విచ్ఛిన్నమైతే వారు బాగుపడతారని భావించి ఉండవచ్చు అని అన్నారు.కేసీఆర్ కు కూడా కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. మీ చుట్టూ ఏం జరుగుతుందో ఒక్కసారి చూసుకోవాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీని హస్తగతం చేసుకోవడానికి కుట్రలో భాగంగానే తనపై ఈ నిర్ణయం తీసుకునేలా కేసీఆర్ పై వత్తిడి తెచ్చారన్నారు. కవిత మీడియా సమావేశం చూసిన వారికి ఎవరికైనా.. తండ్రి కేసీఆర్ ను దూరం చేయాలని భావించడం లేదు. అలాగే సోదరుడు కేటీఆర్ కు, తనకు ఏ మాత్రం విభేదాలు లేవని కూడా ఆమె నేరుగానే చెప్పారు. తన కుటుంబం బాగుండాలని కోరుకుంటున్నానని చెబుతూ పార్టీలో అగ్రనేతలైన కేసీఆర్, కేటీఆర్ లను ఆకట్టుకునే ప్రయత్నం కవిత మీడియా సమావేశంలో కనపడిందని చెప్పాలి. హరీశ్ రావు, సంతోష్ రావు లను మాత్రమే ఆమె లక్ష్యంగా చేసుకుని మాట్లాడారు.

# ఆచితూచి కవిత అడుగులు

హైదరాబాద్, సెప్టెంబర్ 4, హడావిడిగా నిన్న కవితపై గులాబీ పార్టీ సస్పెన్షన్ వేటు విధించింది. సాధారణంగా ఒక కీలక నాయకురాలిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తే కచ్చితంగా పార్టీ అధ్యక్షుడు.. కార్యనిర్వాహక అధ్యక్షుడు సంతకం చేయాల్సి ఉంటుంది. కానీ అవి లేకుండా సోమా భరత్ కుమార్, తక్కెళ్ళపల్లి రవీంద్రరావు సంతకాలు మాత్రమే అందులో ఉన్నాయి. వారిద్దరు కూడా పార్టీకి కార్యదర్శులుగా ఉన్నారు. తనను సస్పెండ్ చేస్తూ లేఖ విడుదల చేసిన భారత రాష్ట్ర సమితి పై కవిత ఆగ్రహం వ్యక్తం చేయొచ్చు. ఇది చెల్లదంటూ పేర్కొనవచ్చు. కానీ అలాంటి పని కవిత చేయలేదు. పైగా భారత రాష్ట్ర సమితి అధిష్టానం దారి తప్పినప్పటికీ.. తను మాత్రం పకడ్బందీ విధానాలతోనే బయటకు వచ్చారు. పక్కాగా రాజీనామా చేశారు. భారత రాష్ట్ర సమితి ప్రాథమిక సభ్యత్వానికి ఆమె రాజీనామా చేశారు. ఆ లేఖను పార్టీ అధ్యక్షుడికి పంపించారు. శాసనమండలి సభ్యత్వానికి కూడా కవిత రాజీనామా చేశారు. స్పీకర్ ఫార్మేట్ లోనే రాజీనామా లేఖను పంపించారు.వాస్తవానికి పార్టీకి, శాసనమండలి సభ్యత్వానికి కవిత రాజీనామా చేస్తారని ముందుగా ఊహించిందే. అయితే ఇందులో అసలైన సంచలనం ఏంటంటే.. పార్టీ పేరును కవిత ప్రకటించకపోవడం.. బుధవారం నాటి విలేకరుల సమావేశంలో కవిత తన రాజకీయ పార్టీ పేరును ప్రకటిస్తారని.. తన రాజకీయ కార్య క్షేత్రాన్ని వివరిస్తారని అందరూ అనుకున్నారు. కానీ అలా కాకుండా కవిత పార్టీ విషయంలో.. తన రాజకీయ విషయంలో ఇప్పటికీ సస్పెన్స్ కొనసాగిస్తూనే ఉన్నారు. కాకపోతే జాగృతి ఆధ్వర్యంలో ఆమె కార్యక్రమాలు నిర్వహిస్తారని కార్యకర్తలు చెబుతున్నారు. భారత రాష్ట్ర సమితికి రాజీనామా చేసినప్పటికీ.. శాసనమండలి సభ్యత్వానికి రాజీనామా చేసినప్పటికీ చివర్లో జై తెలంగాణ.. జై కేసీఆర్ అంటూ ఆమె నినాదాలు చేశారుఈ ప్రకారం చూసుకుంటే ఆమె పార్టీ ఏర్పాటు విషయంలో కాస్త నిదానాన్ని పాటించే అవకాశం కనిపిస్తోంది. అంతేకాదు కొన్ని విషయాలలో వేచి చూసే ధోరణి ప్రదర్శిస్తుందని సమాచారం. కొద్దిరోజుల పాటు నిశ్శబ్దంగా ఉండి.. జాగృతి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించి.. ఆ తర్వాత దీపావళి నాటికి రాజకీయ పార్టీ ఏర్పాటు చేస్తారని ఆమె అనుచరులు అంటున్నారు. ఒకవేళ అదే గనుక నిజమైతే.. ఈలోపు పార్టీ అధిష్టానం ఆమె మీద ఉన్న ఆగ్రహాన్ని తగ్గించుకుంటే.. మళ్లీ భారత రాష్ట్ర సమితి కండువాను కవిత కప్పుకుంటారని కొంతమంది విశ్లేషకులు అంటున్నారు. ఏది ఏమైనప్పటికీ రాజకీయ పార్టీ పేరును ప్రకటించకుండా.. తన రాజకీయ క్షేత్రాన్ని వెల్లడించకుండా కవిత సస్పెన్స్ కొనసాగిస్తున్నారు. అయితే ఇది ఎక్కడ వరకు వెళ్తుంది.. ఎంతవరకు దారి తీస్తుంది.. అనే ప్రశ్నలకు మాత్రం త్వరలోనే సమాధానం లభిస్తుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# రూ.26.49 కోట్లతో మహబూబాబాద్ రైల్వేస్టేషన్ రీడెవలప్‌మెంట్,

వరంగల్, సెప్టెంబర్ 4, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అమృత్ భారత్ పథకంతో దేశంలో రైల్వే స్టేషన్ల రూపురేఖలు మారిపోతున్నాయి. కొన్ని రైల్వేస్టేషన్ల అభివృద్ధి చూస్తే ఇది రైల్వేస్టేషనా, లేక విమానాశ్రయమా అనే తరహాలో అప్‌గ్రేడ్ చేస్తున్నారు. అందుకోసం కొన్ని రోజులపాటు రైల్వేస్టేషన్లకు కొన్ని రైళ్లను దారిమళ్లించడం లాంటివి చేశారు. తెలంగాణలో సికింద్రాబాద్, బేగంపేట, కరీంనగర్, మహబూబాబ్ రైల్వే స్టేషన్లను అమృత్‌భారత్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది.త్వరలోనే మహబూబాబాద్ రైల్వేస్టేషన్ అందుబాటులోకి రానుంది. రూ.26.49 కోట్ల వ్యయంతో చేపట్టిన మహబూబాబాద్ రైల్వేస్టేషన్ పనులు దాదాపు పూర్తయ్యాయని కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి తెలిపారు. అత్యాధునిక సౌకర్యాలతో ఈ రైల్వే స్టేషన్ త్వరలోనే ప్రారంభించనున్నారు. మహబూబాబాద్ రైల్వే స్టేషన్ బిల్డింగ్, వెయిటింగ్‌హాల్ పనులు, కవర్ ఓవర్ ప్లాట్‌ఫాం పనులు పూర్తయ్యాయని తెలిపారు.ఓవరాల్ గా చూస్తే 92 శాతం మేర పని పూర్తయిందని, అత్యాధునిక సౌకర్యాలతో సిద్ధమవుతోందన్నారు. మహబూబాబాద్ రైల్వేస్టేషన్ ఫొటోల్ని కిషన్ రెడ్డి విడుదల చేశారు. తెలంగాణలో రైల్వే సదుపాయాల కల్పనకు కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం కృషి చేస్తుందని, అందుకు తగిన నిధులు అందించి రైల్వే స్టేషన్ల అప్‌గ్రేడేషన్ చేస్తున్నట్లు కిషన్ రెడ్డి పేర్కొన్నారుదేశంలోని రైల్వేస్టేషన్లను ఆధునీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన దీర్ఘకాలిక ప్రణాళికనే ఈ 'అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్' అని చెప్పవచ్చు. ఈ పథకం కింద దేశంలోని కొన్ని రైల్వేస్టేషన్లను ఎంపిక చేసి దశలవారీగా ఒక్కో స్టేషన్‌కు ప్రత్యేక ప్రణాళికలు తయారు చేసి, పునరాభివృద్ధి పనులు చేపడుతున్నారు. గతంలో కంటే రైల్వేస్టేషన్లను మరింత అందంగా, పరిశుభ్రంగా, సౌకర్యవంతంగా ఉండేలా మార్చడమే దీని లక్ష్యం.రైల్వే స్టేషన్‌లోకి ప్రవేశం, నిష్క్రమణ మార్గాల మెరుగుదల, విశాలమైన వెయిటింగ్ హాళ్లు, పరిశుభ్రమైన ప్లాట్‌ఫారమ్‌లు, మరుగుదొడ్లు, రైల్వేస్టేషన్ పైకప్పులు వంటివి పునరుద్ధరిస్తారు.రైల్వే స్టేషన్లకు దగ్గర్లో ఉన్న నగరాలను కలుపుతూ స్టేషన్ బిల్డింగ్ అప్‌గ్రేడ్ చేస్తారు. ఈ రైల్వేస్టేషన్లను బస్సులు, ఇతర రవాణా వ్యవస్థలతో అనుసంధానం చేస్తారు. అవసరమైన చోట లిఫ్టులు, ఎస్కలేటర్లు ఏర్పాటు చేస్తారు. ఉచిత వై-ఫై సదుపాయం, మెరుగైన సమాచార వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నారు. అవసరమైన రైల్వే స్టేషన్లలో ఎగ్జిక్యూటివ్ లాంజ్‌లు, బిజినెస్ మీటింగ్స్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఒక స్టేషన్ ఒక ఉత్పత్తి పథకం కింద స్థానిక ఉత్పత్తులను విక్రయించడానికి వీలు కల్పించారు. ఫుడ్ కోర్టులు, ఆట స్థలాలు వంటివి ఏర్పాటు చేస్తారు. స్టేషన్ సమీపంలో రోడ్లను వెడల్పు చేయడం, అవసరం లేని నిర్మాణాలు ఉంటే తొలగించడం, ప్రత్యేక పాదచారుల మార్గాలు , మెరుగైన పార్కింగ్, బెస్ట్ లైటింగ్ సౌకర్యాలు కల్పిస్తున్నారు. బ్రెయిలీ సంకేతాలు, స్పర్శతో గుర్తించదగిన మార్గాలు, లిఫ్టులు, ర్యాంప్‌లు వంటి సదుపాయాలతో దివ్యాంగులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నారు.

# గుత్తా రాజకీయ ప్రేమలేఖలు



నల్గోండ, సెప్టెంబర్ 4,నల్లగొండ జిల్లా రాజకీయాల్లో గుత్తా సుఖేందర్‌రెడ్డి ముద్ర. ఉమ్మడి నల్లగొండ జిల్లా రాజకీయాల్లో గుత్తా సుఖేందర్ రెడ్డి సీనియర్ నేతగా ఉన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన గుత్తా సుఖేందర్ రెడ్డి.. రాజకీయాల్లో తనదైన ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. మూడుసార్లు ఎంపీగా, రెండోసారి శాసనమండలి సభ్యుడిగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం ఆయన రాజ్యాంగ బద్ధమైన శాసనమండలి చైర్మన్ గా కొనసాగుతున్నారు. నిత్యం ప్రజాజీవితంలో ఉండేందుకే ఇష్టపడే సుఖేందర్ రెడ్డి.. ముక్కు సూటిగా వ్యవహరిస్తారని పేరుంది. పార్టీల కతీతంగా వివాదారహితుడిగా గుత్తాను నేతలు, కార్యకర్తలు అభిమానిస్తారు. రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్నప్పటికీ ఆయన ప్రజా సమస్యలపై స్పందిస్తుంటారు. అవసరమైన సందర్భాల్లో రాజకీయ వ్యాఖ్యలు చేయడంతోపాటు ప్రభుత్వానికి లేఖాస్త్రాలు సంధిస్తున్నారట. ప్రజాపాలనలో ప్రభుత్వం విమర్శలు పాలుకావొద్దని పలు సమావేశాల్లో గుత్తా పరోక్ష హెచ్చరికలు చేశారట. తన రాజకీయ వ్యాఖ్యలతో ప్రభుత్వానికి సలహాలు, సూచనలతో సుతిమెత్తని చురకలంటిస్తున్నారట. ఇరిగేషన్ ప్రాజెక్టుల రివ్యూ సమావేశాల్లోకీలక వ్యాఖ్యలు. ఉమ్మడి జిల్లా ఇరిగేషన్ ప్రాజెక్టుల మీద పట్టున్న గుత్తా.. ఇరిగేషన్ ప్రాజెక్టుల రివ్యూ సమావేశాల్లో .. కీలక వ్యాఖ్యలు చేశారట. ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టుకు పుట్టంగండి నుండి సాగునీటిని విడుదల చేయాలని ప్రతిపక్షాలు ఆందోళన చేశాయి. దానికి కౌంటర్ గా తనదైన శైలిలో స్పందించిన గుత్తా పుట్టంగండి పంపుహౌజ్ వద్ద ఐదో మోటారు అమర్చేందుకు రూ.148కోట్లు తక్షణమే మంజూరు చేయాలని ఇరిగేషన్ మినిస్టర్ ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేఖ రాశారు. ఎంఎమ్ఆర్‌పీ ప్రాజెక్టు మెయిన్ కెనాల్ లైనింగ్ పనుల విషయంలో కూడా గుత్తా సుఖేందర్‌రెడ్డి ఇదేరకంగా స్పందించారట. రూ.400కోట్లు లైనింగ్ పనులకు శాంక్షన్ చేశామని మంత్రి ఉత్తమ్ చెప్పినప్పుడు కూడా కేవలం లైనింగ్ మాత్రమే సరిపోదని, కాలువ వెడల్పు కూడా పెంచాలని దానికి తగ్గట్టుగా డిజైన్ చేయాలని సూచించారట. అంతేకాదు ప్రభుత్వం నామినేటెడ్ పదవుల భర్తీ ఆలస్యం చేస్తోందని, దాని వల్ల కేడర్?లో అసంతృప్తి పెరిగిపోయే ప్రమాదం ఉందని గతంలో గుత్తా హాట్? కామెంట్స్ చేశారు. తాజాగా సీఎం రేవంత్ రెడ్డికి గుత్తా సుఖేందర్ లేఖ. తాజాగా సీఎం రేవంత్ రెడ్డికి కూడా గుత్తా సుఖేందర్ లేఖ రాశారు. రాష్ట్రంలో మన ఊరు మన బడి కార్యక్రమంలో చేసిన పనులకు గత ప్రభుత్వం బిల్లులు చెల్లించ లేదు. స్కూల్ బిల్డింగ్ ల నిర్మాణం కోసం అప్పటి కాంట్రాక్టర్లు, స్కూల్ మేనేజ్మెంట్ .. ఎస్ఎంసీ కమిటీలు అప్పుల పాలయ్యాయరని తక్షణమే రూ.361.350కోట్లు చెల్లించాలని సీఎం రేవంత్ రెడ్డికి రాసిన లేఖలో పేర్కొన్నారు. మన ఊరు మన బడి బిల్లులు చెల్లించాలని పలువురు కాంట్రాక్టర్లు హైకోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో గుత్తా సుఖేందర్ రెడ్డి సీఎం రేవంత్ కు లేఖ రాయడం వెనక అంతర్యమేమై ఉంటుందని జిల్లాలో చర్చ జరుగుతోందట. ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో తనకంటూ ఒరవడిని సృష్టించుకున్న గుత్తా సుఖేందర్ రెడ్డి ఏ విషయంలో కూడా రాజీపడటంలేదంట. గుత్తా బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు కూడా పార్టీలో చోటు చేసుకుంటున్న పరిణామాలపై మాజీ సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లిన సందర్భాలు అనేకం ఉన్నాయట. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్, డిండి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలకు భూసేకరణ విషయంలో గుత్తా చొరవతోనే రైతులను ఒప్పించగలిగారట. కొడుకు గుత్తా అమిత్‌రెడ్డి రాజకీయ భవిష్యత్తు కోసమా? ఉపాధి హామీ నిధుల పంచాయితీలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి కౌంటర్‌గా జిల్లా కలెక్టర్ కు గుత్తా నోటీసులు ఇచ్చారు. జిల్లాలో ప్రభుత్వం తరపున జరిగే ప్రతి కార్యక్రమానికి, జిల్లా మంత్రుల రివ్యూ మీటింగ్‌లలో పాల్గొంటున్న గుత్తా ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి పరోక్ష చురకలు అంటిస్తూ, విమర్శలు చేస్తున్నారట. తనయుడు గుత్తా అమిత్ రెడ్డి రాజకీయ భవిష్యత్తుకు బాటలు వేయడానికి పెద్దాయన పావులు కదుపుతున్నారన్న అభిప్రాయం వ్యక్తం అవుతోది. ఇప్పటికే ఆయన కుమారుడు అమిత్ రాష్ట్ర డెయిరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా వ్యవహరిస్తున్నారు. అమిత్‌రెడ్డి పొలిటికల్ ఫ్యూచర్ కోసమే గుత్తా.. రాజకీయ వ్యాఖ్యలతో, ప్రభుత్వానికి లేఖాస్త్రాలతో జిల్లా రాజకీయాల్లో చక్రం తిప్పుతున్నారట. మొత్తానికి ఆయన పొలిటికల్ ప్రేమలేఖల వెనక ఆంతర్యం ఏంటని పొలిటికల్ సర్కిల్స్ చర్చించుకుంటున్నారట. మరికొందరు మాత్రం రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉంటూ గుత్తా సుఖేందర్ రెడ్డి లేఖాస్త్రాలతో సరికొత్త రాజకీయ ఒరవడికి శ్రీకారం చుట్టారనీ జిల్లాలో టాక్. మరి సీనియర్‌మోస్ట్ లీడర్ అయిన గుత్తా వ్యూహాలు ఎంతవరకు ఫలిస్తాయో చూడాలి

# మీరు నాకెంత ఇస్తారు...

కరీంనగర్, సెప్టెంబర్ 4, తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు పూర్తయినప్పటికీ.. పలు చోట్ల ప్రధాన రహదారులు అస్తవ్యస్తంగా ఉన్నాయి. కరీంనగర్ ? జగిత్యాల ప్రధాన రహదారి కొంచెం వర్షం పడితే చాలు అధ్వాన్నంగా తయారువుతోంది. చాలా రోజుల నుంచి వాహనదారులు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులకు, స్థానిక ఎమ్మెల్యేకు విన్నవించినా సమస్యకు పరిష్కారం మాత్రం దొరకలేదు. తాజాగా ఓ వ్యక్తి రోడ్డు పై కూర్చొని వినూత్నంగా నిరసన తెలిపాడు. సామాజిక ఉద్యమకారుడు కోట శ్యామ్ కుమార్ తాను రోడు&ధపై ప్రయాణించేటపుడు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోయినా అన్నింటికి ఫైన్ పే చేస్తున్నానని ఫ్లకార్డు పట్టుకుని నిరసన తెలిపాడు. రోడ్లే సరిగ్గా లేవు మరి తనకు ఎంత ఫైన్ కడుతారంటూ కరీంనగర్ ? జగిత్యాల ప్రధాన రహదారి పై గుంతల వద్ద కూర్చొని అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించాడు.. కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన కొట శ్యామ్ కుమార్ తరుచూ సామాజిక సమస్యలపై వినూత్నమైన నిరసనలు తెలుపుతుంటారు. ఇటీవల కరీంనగర్ లో కురిసిన భారీ వర్షాలకు కరీంనగర్ జగిత్యాల ప్రధాన రహదారి గుంతమయం అయ్యింది. ఆ రోడ్డు పై ప్రయాణించాలంటేనే జనాలు ఎక్కడ, ఏ గుంతలో పడిపోతామని వణికిపోతున్నారు. కొట శ్యామ్ కుమార్ ఈరోజు గుంతల వద్ద కూర్చోని నేను రొడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్ లేకపోయినా, సీటు బెల్ట్ ధరించకపొయినా నేను ఫైన్ కడుతున్నాను.. మరి రోడ్లు బాగాలేవు నేను ప్రయాణం చేస్తే నాకు ఎంత ఫైన్ కడుతారంటూ ఫ్లకార్డు ధరించి వినూత్నమైన నిరసన తెలిపారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.

# అభివృద్ధికి ఆమడ దూరం...

అదిలాబాద్, సెప్టెంబర్4, బాసర సరస్వతి అమ్మవారి ఆలయంపై పాలక ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. ప్రభుత్వాలు ఏవైనా బాసర అభివృద్ధి విషయంలో ఒక అడుగు ముం దుకు మూడు అడుగుల వెనక్కి అనే రీతిలో వివరిస్తున్నారు.బాసర ఆలయానికి వచ్చే భక్తుల రద్దీ పెరిగి ఆదాయ వనరులు పెరుగుతున్న అభివృద్ధి మరియు పరిపాలనపై ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వివరించునపై భక్తులు మండిపడుతున్నారు. తెలంగాణ వస్తే బాసర ఆలయం ఎంతో అభివృద్ధి చెంది పర్యాటక టూరిజ దేవాదాయ కేంద్రంగా ఎదుగుతుందని ఆశపడ్డ జిల్లా వాసులకు ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు భక్తులకు శాపంగా మారుతున్నాయిబాసర ఆలయానికి తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర చత్తీస్గడ్ ఒరిస్సా కేరళ కర్ణాటక తదితర రాష్ట్రాల నుంచి భక్తులు వచ్చి తమ పిల్లలకు అక్షరాభ్యాసాలు చేయించుకుంటున్నారు. అయితే బాసర ఆలయ అభివృద్ధి ప్రణాళికలపై ప్రభుత్వం నిధుల విషయంలో నిర్లక్ష్యంగా వివరించడమే ఇందుకు కారణం. టిఆర్ఎస్ ప్రభుత్వం 100 కోట్లతో బాసర అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తున్నామని స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అప్పట్లో ప్రకటించిన అది కార్యరూపం దాల్చలేదు.2023 డిసెంబర్లో రాష్ట్రంలో పదేళ్లు పాలించిన టిఆర్ఎస్ పార్టీ ఓడిపోయి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ప్రజా పాలన ప్రభుత్వం అధికారులకు వచ్చింది. ప్రభుత్వం అధికారులకు వచ్చి 21 నెలలు గడుస్తున్న బాసర ఆలయ అభివృద్ధి పరిపాలనపై ఇప్పటికి నిర్లక్ష్యంగానే వివరిస్తుందన్న విమర్శలు వినవస్తు న్నాయి. దక్షిణ భారతదేశంలోని ఏకైక సరస్వతి నిలయమైన శ్రీశ్రీశ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయం బాసర ఆలయ నిర్వహణ అధికారులను రెగ్యులర్ అధికారులుగా ఇప్పటికీ నియామకం చేపట్టకపోవడమే సర్కారు నిర్లక్ష్యానికి నిదర్శనంగా చెప్పుకుంటున్నారు.

# ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన ఆర్డీవో

అమలాపురం అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆదేశాలపై ఆర్డీఓ కె.మాధవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బంది హాజరుపై అటెండెన్స్ రిజిస్టర్ ను ఆర్డీఓ తనిఖీ చేశారు. ఆర్డీఓ తనిఖీలో నలుగురు వైద్యులు, మెడికల్ సూపరింటెండెంట్ విధులకు డుమ్మా కొట్టినట్లు తేలింది. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి విధులకు వైద్యులు సక్రమంగా హాజరు కావడం లేదని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదులు రావడంతో తనిఖీ చేయమని ఆర్డీఓ కు ఆదేశాలు ఇచ్చారు. ఏరియా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలపై కూడా ఆర్డీఓ ఆరా తీశారు. రోగులను చులకనగా చూస్తున్నారని వైద్యులు డ్యూటీకి రావడం లేదని ఒక రోగి బంధువు ఆర్డీఓ కు ఫిర్యాదు చేశారు. ఆసుపత్రి తనిఖీ సందర్భంగా తమ దృష్టికి వచ్చిన విషయాలను జిల్లా కలెక్టర్ కు నివేదిక ఇచ్చినట్లు మాధవి తెలిపారు.

# జర మమ్మల్ని పట్టించుకోండి సార్లు




మహబూబాబాద్ పట్టణంలో చెత్త సేకరణ కోసం తడి, పొడి( డస్ట్ బిన్స్ ) బకెట్లు మున్సిపాలిటీ ద్వారా గతంలో ఏర్పాటు చేసిన చెత్త బకెట్లు కాలక్రమమైన కనుమరుగవ్వడం జరిగింది. వార్డులలో ప్రధాన రహదారుల లో ఏర్పాటు చేసినటువంటి చెత్త బకెట్లో ప్రజలంతా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపాలిటీ వారు ఇచ్చినటువంటి పిలుపుతో ప్రజలంతా సహకరిస్తూ మున్సిపాలిటీ వారు ఏర్పాటు చేసిన నూతన విధానపు తడి, పొడిచెత్త సేకరణ బకెట్ల లో చెత్తను వేస్తూ మున్సిపాలిటీకి సహకరిస్తూ, శుభ్రతను జీవనశైలిలో భాగంగా అలవాటు చేసుకోవడం జరిగింది. మున్సిపాలిటీ అధికారులు ప్రధాన రహదారుల లో చెత్తను శుభ్రపరుస్తూ, వార్డులలో చెత్త వేసే ప్రాంతంలో బకెట్స్ లేకపోయినా అలవాటుగా అక్కడే పడవ వేయడంతో , ఆ ప్రాంతం చెత్తతో నిండి దుర్వాసనలు వెదజల్లుతూ, అపరిశుభ్రంగా కాలనీలు దర్శనమిస్తు ఉండడంతో పందులు స్వైర విహారం చేస్తూ, ఆ చెత్తా చెదారం వలన ఈగలు, దోమలు అధికముగా పెరుగుతూ, ఇంటి పరిసరాల ప్రాంతాలలో చేరి , కుటుంబాలు అనారోగ్య సమస్యలకు, పరోక్షంగా కారణమవుతున్నాయి.మునిసిపాలిటీ అధికారులు, నామ మాత్రపు శుభ్రాతను పాటిస్తూ, పట్టించుకోక పోవడంతో స్థానికంగా నివసించే ప్రజల ఇండ్లలో బకెట్లు నిండి చెత్త క్రింద పడుతూ, చెత్త నుండి వచ్చే దుర్వాసన లతో బాధపడుతున్నమని ఆవేదన వ్యక్త పరుస్తున్నారు. ఇకనైనను, (డస్ట్ బిన్స్ ) తడి, పొడి చెత్త బకెట్లను అన్ని వార్డులలో ఎక్కువగా ఏర్పాటు చేసి, ప్రతిరోజు చెత్తను తరలించ వలసినదిగా , డ్రైనేజీలు శుభ్రపరచ వలసిందిగా, ప్రజలందరూ మున్సిపాలిటీ అధికారులకు , ప్రజా ప్రతినిధులకు విన్నవించు కుంటున్నారు.

# నారాయణపూర్ గ్రామంలో రైతు అవగాహన సదస్సు





చొప్పదండి కరీంనగర్ జిల్లా గంగాధర మండలం నారాయణపూర్ గ్రామంలో మునరా ఆగ్రో టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో గురువారం రైతు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సంస్థ ప్రతినిధి, కరీంనగర్ డెవలప్మెంట్ ఆఫీసర్ అఖిల్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు పలు ఉపయోగకరమైన విషయాలను అవగాహన పరిచారు.అనంతరం డి.ఓ. అఖిల్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత యూరియా కొరత పరిస్థితుల్లో మునరా ఎంటెక్ రైతులకు సరైన ప్రత్యామ్నాయమని తెలిపారు.పంటలకు సమయానుకూలంగా పోషకాలు అందించడంలో ఈ ఉత్పత్తి ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు. పంటల అభివృద్ధికి పోషకాలు ప్రాముఖ్యమని పోషకాలు భూమిలో సమృద్ధిగా ఉన్నప్పుడే పంట దిగుబడి ఎక్కువ వస్తుందని రైతులకు అవగాహన కల్పించారు.ఈ రైతు సదస్సులో అధికారులు చెప్పిన సలహాలు,సూచనలు విన్న రైతులు ఈ సదస్సులో చురుకుగా పాల్గొని అధికారులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు. ఈ రైతు అవగాహన సదస్సు వల్ల పంటలపై కొత్త విషయాలు తెలుసుకున్నామని రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సదస్సు ను నిర్వహించిన నిర్వాహకులను,పంటలపై అవగాహన కల్పించిన అధికారులను రైతులు అభినందించారు.ఈ కార్యక్రమంలో సహాయకులుగా గంగాధర జూనియర్ ఆగ్రోనామిస్ట్ మధుకర్ రెడ్డి, మరియు లింగయ్య ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ మాచెర్ల భాస్కర్ గౌడ్, పలువురు సంస్థ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## వేములవాడలో అంగరంగ వైభవంగా ప్రారంభమైన లంబోదరుడి నిమజ్జనోత్సవం.





**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** గురువారం రోజున ఉదయం నుండి వేములవాడ పట్టణంలో లంబోదరుడి నిమజ్జనోత్సవ వేడుకలు ప్రారంభమైనాయి. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా లంబోదరుడి నిమజ్జనోత్సవంను రాజన్న ఆలయ గుడి చెరువు వద్ద తగిన ఏర్పాట్లు చేసినారు. గురువారం ఉదయం నుండి పిల్లలు, మహిళలు, పెద్దలు అనే తేడా లేకుండా వివిధ ఆకారాలలో నెలకొల్పిన లంబోదరుడి విగ్రహాలను డప్పు చప్పుల మధ్య, డిజె సౌండ్ల మధ్య, యువతి, యువకుల నృత్యాల మధ్య అంగరంగ వైభవంగా భారీ ఊరేగింపుగా లంబోదరుడి మంట పాల నుండి బయలుదేరి గుడి చెరువులో వందల సంఖ్యలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసినారు. వేములవాడ గుడి చెరువులో నిమజ్జన వేడుకల కొరకు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నిమజ్జనం ప్రాంగణం వద్ద 11 లక్షల రూపాయలతో 5 భారీ క్రేన్లు, రంగురంగుల విద్యుత్ దీపాలంకరణలు, టెంట్లు, సౌండ్ సిస్టం వంటివి ఏర్పాటు చేశారు. నిమజ్జనం జరిగే గుడి చెరువు ప్రాంతంలో ఇప్పటికే డాగ్ స్కాడు, బాంబ్ స్క్వాడ్, బృందాలు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. వైద్య, ఆరోగ్య, అగ్నిమాపక సిబ్బంది, మత్స్యశాఖ తదితర శాఖల అధికారులు తమ తమ విధులు నిర్వహిస్తున్నారు. వేములవాడలో గణేష్ నిమజ్జనం సందర్భంగా సుమారు 200 మంది పోలీసులతో పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి ఏర్పాట్లు చేసినట్లు, వేములవాడ పట్టణ ప్రజలు శాంతియుత వాతావరణంలో లంబోదరుడి నిమజ్జనోత్సవం జరుపుకోవాలని, పోలీస్ శాఖ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోబడతాయని వేములవాడ ఏ.ఎస్.పి శేషాద్రిని రెడ్డి తెలిపారు.

# గ్రామాల్లో పట్టణాలకు దీటుగా మద్యం అమ్మకాలు

**తెల్లవారి నుంచి అర్ధరాత్రి వరకు మద్యం విక్రయాలు**
**విచ్చలవిడిగా కొనసాగుతున్న బెల్ట్ షాపులు, పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు ?**
**ఎక్సైజ్ శాఖ కనుసైగల్లోనే బెల్ట్ షాపులు కొనసాగుతున్నాయా ?**



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 3** జమ్మికుంట మండల పరిధిలోని ఒక్క గ్రామం లో రెండు నుండి ఐదు బెల్ట్ షాపులు కొనసాగుతున్నాయి. గ్రామాల్లో బెల్ట్ షాపులు ఉదయం 5 గంటల నుండి మొదలై రాత్రి ఒంటిగంట వరకు కొనసాగుతున్న మద్యం అమ్మకాలు ప్రభుత్వ అనుమతితో నడిచే వైన్ షాపులు ఉదయం 10 గంటల నుంచి రాత్రి పది గంటల వరకు మాత్రమే ఉంటాయి.బెల్ట్ షాపులకు మాత్రం జెండా పండుగ గాంధీ జయంతి పండుగలు వినాయక నిమజ్జనానికి ప్రభుత్వం రెండు రోజులు మద్యం దుకాణాలకు సెలవు ప్రకటించారు. కానీ బెల్ట్ షాపులు 24 గంటలు మద్యం అమ్మకాలు జరుగుతుండడం గమనార్థం, బెల్ట్ షాపుల్లో మాత్రం ఏ మధ్య రాత్రి అయినా తలుపు తట్టిన క్షణం ఏటీఎం లాగా కావలసిన మద్యం లభిస్తుంది.

పేరుకే కిరాణం కూల్ డ్రింక్స్ షాప్ అమ్మేది మద్యం.

గ్రామాల్లోనూ కొంతమంది పేరుకు కిరాణా దుకాణాలు నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారు. దీనికి తోడు వైన్ షాప్ లో యజమానులు సిండికేట్ గా ఏర్పడి కొన్ని కొన్ని ఊర్లకు ఒక షాపు అని విభజించుకొని నిర్వహిస్తున్నారు. మద్యం మత్తులో ఇళ్ల మధ్యలో గొడవలు పడుతూ అర్ధరాత్రి వరకు నానా రభస చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్న కానీ ఎవరూ పట్టించుకోవడంలేదని గ్రామాల్లో మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి గ్రామంలో బెల్ట్ షాపుల కారణంగా మద్యం ఏరులై పారుతుంది.

పచ్చని సంసారంలో మద్యం చిచ్చు.

విచ్చలవిడిగా గ్రామాల్లో దొరుకుతున్న మద్యం కారణంగా పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతుందని గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తుండడంతో భార్య భర్తల మధ్య గొడువలు పెట్టుకొని విడాకుల వెళ్ళినా కుటుంబలు గ్రామాల్లో ఉన్నాయి. ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు లేక గ్రామాల్లో ఉన్న యువత బెల్ట్ షాపుల కారణంగా తప్పుదోవ పడుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అధికారుల కనుసన్నల్లోనే బెల్ట్ షాపుల ?

మండలాల వ్యాప్తంగా ప్రతి నెల బెల్ట్ షాపుల ద్వారా లక్షల్లో మద్యం విక్రయాలు పోతున్నాయి. వైన్ షాప్ యజమానులు ఎక్సైజ్ పోలీస్ అధికారులు అండదండలతో మండలాల్లో గ్రామ గ్రామాన బెల్ట్ షాపులు నిర్వహిస్తూ వైన్ షాప్ లో తలపించే విధంగా చేస్తున్నా కానీ అధికారులు చూసి చూడనట్టు వివరిస్తున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు.

అధిక ధరలకు మద్యం విక్రయాలు

మండల కేంద్రాల్లో ఉన్న మద్యం షాపుల్లో ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు విక్రయాలు జరుగుతుండగా బెల్టు షాపుల నిర్వాహకులు మాత్రం అధిక ధరలకు విక్రయించి మందు బాబుల జేబులకు చిల్లులు పెడుతున్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డ్రై డే నిర్వహించిన గాని గ్రామాల్లో జోరుగా విక్రయాలు కొనసాగుతున్నాయి.

ఇంత జరుగుతున్న సంబంధిత అధికారుల దృష్టికి రావడం లేదా? వచ్చినా చర్యలు తీసుకోవడం లేదా? అని గ్రామాల్లో ప్రజలు చర్చించుకుంటున్నారు.

గ్రామాల్లో బెల్ట్ షాపులు తొలగించాలంటూ పలువురు మహిళలు బహిరంగంగానే నిరసన వ్యక్తం చేస్తున్నా కానీ నిమ్మకునట్లు అధికారులు వ్యవహరిస్తున్నారని గ్రామాల్లో చర్చించుకుంటున్నారు. కూలి నాలి చేసుకుంటూ జీవనం సాగిస్తున్న నిరుపేదలు పని చేసి వచ్చి మండల కేంద్రానికి వెళ్లి మద్యం తాగడం ఎందుకు అని గతంలో ఉండేవారు. కానీ గ్రామాల్లో బెల్ట్ షాపులు ఉండడం వలన కూలి పని తో వచ్చిన డబ్బులో సగం పైగా డబ్బు మద్యానికె ఖర్చు చేస్తున్నారు అంటే మద్యానికి బానిసల్ల మారిపోతున్నారు ప్రభుత్వాలు ఒకసారి ఆలోచన చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

# జనవరిలోనే ఏపీలో స్థానిక ఎన్నికలు

వైసీపీని పూర్తి స్థాయిలో రోడ్డున పడేసేందుకు కూటమి ప్రభుత్వం రంగం సిద్ధం చేసుకుంటోంది. ఆ పార్టీ క్యాడర్ అనుభవిస్తున్న పదవుల్ని కూడా ఊడగొట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్ని మూడు నెలల ముందుగానే నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు ఎస్ఈసీ నీలం సహాని ఏర్పాట్లు ప్రారంభించారు. ఓటర్లు, పోలింగ్ బూత్‌లు వంటి ప్రక్రియలను డిసెంబర్ లోపు పూర్తి చేయనున్నారు. జనవరిలో ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తారు.మూడు నెలలు ముందే నిర్వహించేందుకు చట్టంలో అవకాశంఅసెంబ్లీ ఎన్నికలను, పార్లమెంట్ ఎన్నికలను ఆరు నెలల ముందుగా నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘానికి చట్టంలో అవకాశం ఉంది. అదే స్థానిక సంస్థల ఎన్నికలను మాత్రం మూడు నెలల ముందుగా నిర్వహించుకోవచ్చు. చట్టంలో ఉన్న ఈ వెసులుబాట్ల ప్రకారం జనవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తామని ఎస్ఈసీ ప్రతిపాదిచింది. దానికి ప్రభుత్వం కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.మొదట పంచాయతీ, పరిషత్ ఎన్నికలు తర్వాత మున్సిపల్ ఎన్నికలుఏపీలో ఎన్నికలకు రాజకీయ పరమైన ఆటంకాలు ఏవీ లేవు.గతంలో కరోనా కారణంగా ఆలస్యం అయింది. లేకపోతే ఈ పాటికి స్థానిక సంస్థల ఎన్నికలూ ప్రతి అయి ఉండేవి. గతంలో ఆలస్యంగా నిర్వహించడంతో ఇప్పుడు కూడా ఆలస్యంగా జరుగుతున్నాయి. 2014కి ముందు .. అసెంబ్లీ ఎన్నికలకు ముందే స్థానిక ఎన్నికలు జరిగాయి. ఇప్పుడు ఏడాదిన్నర తర్వాత జరుగుతున్నాయి. ముందుగా పంచాయతీ, పరిషత్ ఎన్నికలు ఆ తర్వాత మున్సిపల్ ఎన్నికలను నిర్వహించే అవకాశం ఉంది.స్థానిక ఎన్నికల్లో వైసీపీ పోటీ చేయడం కష్టమే !పులివెందులలో ఘోర పరాజయం తర్వాత వైసీపీ స్థానిక ఎన్నికల్లో పోటీ చేస్తుందా లేదా అన్నదానిపై సందేహాలు ఉన్నాయి. ఇప్పటి వరకూ ఎమ్మెల్సీ సహా ఏ ఎన్నికలనూ పోటీ చేయడం లేదు. అన్నింటిలోనూ బహిష్కరించి అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపిస్తూ వస్తున్నారు. కానీ పులివెందులలో పోటీ చేయకపోతే పరువు పోతుందని పోటీ చేశారు. అయినా పరువు పోయింది. ఇపుడు స్థానిక ఎన్నికలనూ సరిగ్గా నిర్వహించరని..అధికార దుర్వినియోగం అని చెప్పి.. బహిష్కరించే అవకాశాలు ఉన్నాయి. పోటీ చేసేందుకు వైసీపీ నేతలు కూడా సిద్ధంగా ఉండరు.



## బ్లడ్ డొనేషన్ కార్యక్రమంలో పాల్గొన్న 19వ డివిజన్ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ

**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 4 (ప్రజాబలం)** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోగల 18వ డివిజన్ లో చిన్న గవర్నమెంట్ హాస్పటల్లో బ్లడ్ డొనేషన్ కార్యక్రమంలో పాల్గొన్న 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ మరియు ఈ కార్యక్రమంలో పాషా నర్సిరెడ్డి భాస్కర్ బాల శివరాం శ్యామల రాజు వరికోటి భాస్కర్ విజయలక్ష్మి కన్నెబోయిన ముత్తయ్య మరియు తదితరులు పాల్గొన్నారు

## మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ బర్త్డే సంబరాలు బర్త్డే కార్యక్రమంలో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 4 ( ప్రజాబలం ) వికారాబాద్ జిల్లా :** మర్పల్లి/ పంచలింగాలు స్వగ్రామంలో వికారాబాద్ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎస్ కే ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టరేట్ అవార్డు గ్రహీత సనా గారి కొండల్ రెడ్డి బర్త్ డే కార్యక్రమంలో పాల్గొన్న వికారాబాద్ శాసనసభ్యులు తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పుట్టినరోజు శు భాకాంక్షలు మరెన్నో జరుపుకోవాలని దేవుడు ఆయురారోగ్యాలతో దీవించాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు తెలంగాణ గడ్డమీద వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం పంచలింగాల్ ఇంత మంచి




నాయకుడు మనసున్న మహారాజు సన గారి కొండల్ రెడ్డి జన్మించడం అదృష్టంగా భావిస్తున్నామని గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తపరిచారు వారు పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు మరియు ఆశ్రమాలకు వినాయక కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమంలో పాల్గొని అనేక మంది ప్రజలకుఅన్నదానం చేసిన గొప్ప నాయకుడు%ష్ర్ఎ% మా ఊరి సనా గారి కొండల్ రెడ్డి అని గ్రామ ప్రజలు యువకులు, పెద్దలు బర్త్డే కార్యక్రమంలో పాల్గొని సంతోషం వ్యక్తపరిచారు

## అండర్ బ్రిడ్జి రహదారిని పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు.



:మహబూబాబాద్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలో ప్రభుత్వ ఆస్పత్రి ద్వారా, అండర్ బ్రిడ్జ్ ప్రాంతంలో నివసించే ప్రజల కాలువల నుండి బయటకు వచ్చే వ్యర్థమైన నీరు, అండర్ బిడ్జ్ సైడ్ గోడల ద్వారా అండర్ బ్రిడ్జ్ రోడ్డు ప్రాంతంలోకి అధికంగా నీరు రావడం జరుగుతుంది, దానితో అండర్ బ్రిడ్జ్ రోడ్డు గుంతల మయంగా మారి అండర్ బ్రిడ్జ్ కేంద్రంగా ప్రయాణించే ప్రయాణికులకు ప్రతిరోజు దిన దిన గండంగా మారడం జరుగుతుంది, రోడ్డు మీద ఉన్న గుంతలు నీటితో నిండి ఉండటంతో అక్కడ ప్రయాణించే ప్రయాణికులకు అగు పడక ప్రయాణించడం తో, ఆ నీరు శరీరం పై పడుతూ, వాహనాలు సర్వీస్ పాయింట్ లకు చేరుతూ వాహన యజమాను దారుల జేబుకు చిల్లులు పడడం జరుగుతుంది, కాలినడకన ప్రయాణించే ప్రయాణికులు ఆ వ్యర్థమైన నీటిలో నడవడానికి అయిష్టత చూపుతూ, అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ యొక్క వ్యర్థమైన నీటిలో కాలి నడక ద్వారా నడిస్తే మా యొక్క ప్రజల బాధ అర్థం అవుతుందని ఆవేదన వ్యక్త పరుస్తున్నారు , ఇకనైనను ప్రయాణించే ప్రయాణికులను దృష్టిలో ఉంచుకొని అండర్ బ్రిడ్జి నిర్మాణం లో మార్పులు చేసి, డ్రైనేజీ వ్యవస్థనూ, గుంతల మయంగా మారిన రోడ్డును అధికారులు, ప్రజా ప్రతినిధులు, పట్టించుకోని సమస్య పరిష్కారం చేయవలసినదిగా ప్రజలందరూ కోరుకుంటున్నారు.

## వినాయక మండపాల వద్ద అల్పాహారం పంపిణీ-



మంథని పట్టణంలోని పలు వినాయక మండపాల వద్ద అల్పాహారం పంపిణీ చేస్తున్నమంథని మాజీ ఉప సర్పంచ్ పుప్పాల భాగ్యలక్ష్మి, బిఆర్ఎస్ నాయకుడు పుప్పాల తిరుపతి దంపతులను పలువురు ప్రజలు అభినందిస్తున్నారు. పట్టణంలో ఎస్ఆర్ఆర్ ఉడిపి హోటల్ నిర్వహించుకుంటూ జీవిస్తున్న ఈ దంపతులు తమ సంపాదనలో కొంత భాగం ప్రతి సంవత్సరం వినాయక చవితి నవరాత్రుల్లో అల్పాహార పంపిణీకి ఖర్చు చేస్తున్నారు. మంథని పట్టణంలోని జ్యోతిరావు పూలె కాలనీ, మర్రివాడలో నెలకొల్పిన వినాయక మండపాల వద్ద ప్రజలకు పుప్పాల భాగ్యలక్ష్మి-తిరుపతి దంపతులు అల్పాహారాన్ని అందజేశారు. వారు సంపాదిస్తున్న మొత్తంలో కొంత దైవచింతనకు ఖర్చు చేస్తుండడంతో వీరికి వీరి కుటుంబ సభ్యులకు ఆ వినాయకుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ప్రజలు ఆశీర్వదిస్తున్నారు. ఈ సందర్భంగా ఈ దంపతులను అభినందిస్తూ పలు వినాయక మండపాల నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానిస్తున్నారు.

# ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఘనంగా గురుపూజోత్సవం



**అదిలాబాద్ జిల్లా ప్రజాబలం ప్రతినిధి:** గురువారంసెప్టెంబర్ 5 న నిర్వహించే గురుపూజోత్సవం సందర్భంగా ఒక రోజు ముందుగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకుని గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉపాధ్యాయ దినోత్సవ గురుపూజోత్సవం, ఉపాధ్యాయ పురస్కార ప్రదానోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదిలాబాద్ శాసన సభ్యులు పాయల్ శంకర్, ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఇంచార్జ్ జిల్లా విద్యా శాఖాధికారి, ఖుష్బూ గుప్తా,





డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజరెడ్డి, ట్రైనీ కలెక్టర్ సలోని తదితరులు పాల్గొన్నారు.

ముఖ్య అతిథులు డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలనగావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జిల్లాలోని ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి వారికి ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేసి సన్మానించారు.

అనంతరం సంఘ నాయకులు , పలువురు ప్రసంగించారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టీచర్స్ డే వేడుకలను ఒక రోజు ముందుగానే నిర్వహించుకోవడం జరుగుతున్నదని అన్నారు.

ఉపాధ్యాయుల పాత్ర కీలకం అనేది నిజం, ఎందుకంటే ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును రూపొందించడంలో, వారి వ్యక్తిగత అభివృద్ధికి, మంచి పౌరులుగా ఎదగడానికి మార్గదర్శకులుగా వ్యవహరిస్తారన్నారు .

దేశాభివృద్ధి లోనూ వారి పాత్ర ఎంతో ముఖ్యమైనదని, భారతదేశంలో సెప్టెంబర్ 5 న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ కు నివాళులర్పిస్తూ, ఉపాధ్యాయుల నిస్వార్థ సేవను గుర్తించడానికి జరుపుకుంటారన్నారు.

ఉపాధ్యాయుల ప్రాముఖ్యత

భవిష్యత్తును తీర్చిదిద్దడం

ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును నిర్మించడంలో కీలక పాత్ర పోషిస్తారని, విద్యార్థుల వ్యక్తిత్వాలను, విలువలను రూపొందించి, వారిని సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దుతారని,

ప్రేరణ , మార్గదర్శకత్వం:

ఉపాధ్యాయులు విద్యార్థులకు స్ఫూర్తినిచ్చి, వారి కలలను సాకారం చేసుకునేలా ప్రోత్సహిస్తారుని అన్నారు.

ఉపాధ్యాయుల అంకితభావం నిస్వార్థ కృషిని గుర్తించి, వారిని గౌరవించడమే ఈ టీచర్స్ డే ఉద్దేశమన్నారు

టీచర్స్ డే అనేది భారత మాజీ రాష్ట్రపతి గొప్ప విద్యావేత్త అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టిన రోజుతో సమానంగా ఉంటుందని,

విద్యార్థులు పుట్టినరోజు జరుపుకోవాలని కోరినప్పుడు, విద్యార్థులందరూ తమకు ఒక రోజు కేటాయించి, ఆ రోజును ఉపాధ్యాయుల కోసం జరుపుకోవాలని రాధాకృష్ణన్ సూచించారు. అప్పటి నుంచి సెప్టెంబర్ 5 న టీచర్స్ డేను జరుపుకుంటున్నారని తెలిపారు.

ఎంఎల్ఏ మాట్లాడుతూ ఎన్నో జన్మల పుణ్యఫలం ఉంటేనే ఉపాధ్యాయులుగా వస్తారని, ఉపాధ్యాయ దినోత్సవానికి ఉన్న ప్రాముఖ్యత మరేదానితో పోల్చడానికి లేదన్నారు.

తల్లిదండ్రుల తర్వాత గురువులకే ప్రాధాన్యత అనారు.

విద్యా సంస్థల్లో బాలికలకు ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలన్నారు .

జిల్లాలో అన్ని మండలాల నుండి ఎన్నికైన ఉత్తమ ఉపాధ్యాయుల బాధ్యత మరింత పెరిగిందని, విద్యార్థులను తీర్చిదిద్దడం లో ప్రధాన పాత్ర పోషించి, వారి బంగారు భవిష్యత్తుకు పునాది వేయాలని కోరారు.

ఐటిడిఎ పిఒ, ఇంచార్జి %ణజూ% మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారని దేశం అభివృద్ధి పథంలో నడవాలంటే ఉపాధ్యాయుల పాత్ర ముఖ్యమైనదని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు ను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి ఎనలేనిదన్నారు.

ప్రతి ఉపాధ్యాయులు విద్యార్థులను తమ పిల్లలుగా భావించి వారిని ముందుకు నడిపించాలని ,ఉపాధ్యాయుల సేవలను ప్రశంసించి, విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో విశిష్టమని వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం జరగాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**సెప్టెంబర్ 04, 2025-నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి::-** భైంసా పట్టణంలో జరిగే వినాయక నిమజ్జన శోభాయాత్రను ప్రశాంత వాతావరణంలో, ఎటువంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.

గురువారం మున్నూరుకాపు ఫంక్షన్ హాల్‌లో వినాయక నిమజ్జన ఏర్పాట్లపై నిర్వహించిన సమావేశంలో కలెక్టర్, ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్‌తో కలిసి పాల్గొన్నారు.


ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గణేష్ నిమజ్జనానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖలు అవసరమైన చర్యలు చేపట్టాయని తెలిపారు. నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యే వరకు పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున భక్తులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ, వినాయక నిమజ్జనం ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో జరగాలని ఆకాంక్షించారు. గడ్డెన్న వాగు పరిసరాల్లో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో కలెక్టర్, ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్, భైంసా సబ్ కలెక్టర్లను సన్మానించారు. అనంతరం పట్టణంలోని పలు మండపాల్లో కలెక్టర్, ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు అందించి సన్మానించారు.

అనంతరం తానూరు మండలం బోసి గ్రామంలోని వరసిద్ధి వినాయక ఆలయంలో జిల్లా కలెక్టర్, అధికారులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు శాలువాలతో సత్కరించి వినాయకుని చిత్రపటాలను బహుమతిగా అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్, ఏఎస్పీ అవినాష్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ షిండే ఆనంద్ రావు పటేల్, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

# పట్టణంలోని వినాయక మండపాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.




**సెప్టెంబర్ 04, 2025-నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి::-** నిర్మల్ పట్టణంలోని భాగ్యనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన గణేశుని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం రోజున దర్శించుకున్నారు. గణేశుని వద్ద ప్రత్యేక పూజలు చేశారు. గణేష్ మండప నిర్వహకులు కలెక్టర్ ను శాలువాతో సన్మానించి, మెమొంటోలను అందజేశారు. పూజారులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిర్మల్ పట్టణంలో వినాయక శోభాయాత్రను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. వినాయకుని నిమజ్జనం సజావుగా సాగేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని అన్నారు.

అనంతరం సమీపంలో గల రాధాకృష్ణ మందిరంలో కలెక్టర్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, తాసిల్దార్ రాజు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాన్ని సందర్శించిన వెస్ట్ జోన్ డిసిపి విజయ్ కుమార్

**అమీర్పేట్( ప్రజాబలం ప్రతినిధి )సెప్టెంబర్ 4** శ్రీ వీర హనుమాన్ నవ యువక సేవాదళం, బల్కంపేట్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని సందర్శించిన వెస్ట్ జోన్ డిసిపి విజయ్ కుమార్ , వినాయకుడి ప్రతిమ, గురించి మండపం అలంకరణ, వేదిక సంస్కృతిక, కార్యక్రమాలు అన్న ప్రసాద వితరణ,చివరి రోజు ఏర్పాటు చేస్తున్న శోభాయాత్ర, బ్యాండ్ మేళాలు, దారిపొడుగున తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అన్ని విషయాలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించారు



అడిషనల్ డీసీపీ గోవర్ధన్ ,ఏసిపి రాఘవేంద్ర ఏసిపి రామారావు ఎస్.హెచ్.ఓ. శ్రీనాథ్ రెడ్డి , డి.ఐ. శ్రీకాంత్ , ఎస్.ఐ. మధుసూదన్ వారి సిబ్బంది స్వామివారిని దర్శించుకున్నారు వారికి బల్కంపేట్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కొత్తపల్లి శంకర్ గౌడ్ శాలువాతో సత్కరించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో బల్కంపేట్ సంక్షేమ సంఘం సభ్యులు,ఎం.హనుమంతరావు,,, ప్రభు గౌడ్,,, వనం శ్రీనివాస్,, రజినీకాంత్,, రాజు గౌడ్,, గిరి యాదవ్,, కొమ్ము రవి,,నవీన్ రాజ్,, నరసింహ,, శ్రీనివాస్ యాదవ్,, బిక్షపతి,, లడ్డు,, మధు యాదవ్,, రవిగౌలికర్ ,,,తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు



# వినాయక నిమజ్జన ఏర్పాట్ల పరిశీలించిన కరీంనగర్ పోలీస్ కమిషనర్



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 3** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించనున్న వినాయక నిమజ్జన ఏర్పాట్లను కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ఎసిపి శ్రీనివాస్ జి, పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిమజ్జనానికి అవసరమగు జేసీబీలు, క్రేన్లు, బ్లేడ్ ట్రాక్టర్ లు అవసరమగు చోట ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ సిబ్బంది, పలువురు అధికారులకు సూచనలు చేశారు. ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అడ్డంకులు లేకుండా నిమజ్జనం నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ రూరల్ సిఐ లక్ష్మీ నారాయణ జమ్మికుంట ఎస్సైలు ఇల్లంతకుంట ఎస్సై వీణవంక ఎస్సై పోలీసు సిబ్బంది జమ్మికుంట సివిల్ హాస్పటల్ సూపరిడెంట్ శ్రీకాంత్ రెడ్డి ఎలక్ట్రికల్ ఏఈలు, ఫైర్ సిబ్బంది మాజీ మున్సిపల్ చైర్మెన్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.



# అనారోగ్యంతో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి రిపోర్టర్ యోహాన్ గుండె పోటుతో హఠాన్మరణం...



**కూకట్ పల్లి(ప్రజాబలం) సెప్టెంబర్ 04:** కూకట్పల్లి నియోజకవర్గంలో ఆదాబ్ హైదరాబాద్ పత్రికలో రిపోర్టర్‌గా పనిచేస్తున్న యోహాన్ బుధవారం రోజు గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు. ఆయన మృతి కూకట్పల్లి పత్రికా వర్గాలలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ విషయం తెలుసుకున్న బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గాదె శివ చౌదరి, కూకట్‌పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న, సభ్యులు చింతల్‌లోని ఆయన నివాసానికి చేరుకుని ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎర్ర యాకయ్య మాట్లాడుతూ యోహాన్ మరణం ఉమ్మడి ప్రెస్ క్లబ్ కుటుంబానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలోని సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో వార్తారచనలో యోహాన్ చూపిన నిబద్ధత, అంకితభావం ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు. యోహాన్ ఇక లేరనే విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని సహచరులు కన్నీటి పర్యంతమయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో అనారోగ్య కారణాలతో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలను తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యోహాన్ ఆత్మకు శాంతి చేకూరాలని ఉమ్మడి ప్రెస్ క్లబ్ సభ్యులు చింత నర్సింగ్ రావు, శ్యామ్ సుందర్, ఎస్.రవి కుమార్,అనిల్ కిషోర్, కొటేష్,ఎర్ర వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# రోబోటిక్ టెక్నాలజీతో స్టార్మ్ వాటర్ డ్రైన్ క్లీనింగ్

## గ్రేటర్ హైదరాబాద్ సర్కిల్ - 12 లో పైలట్ ప్రాజెక్ట్ గా జీహెచ్ఎంసీ ప్రారంభం

## సాంకేతిక దన్నుగా పౌర సమస్యలకు పరిష్కారం: జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**

హైదరాబాద్, సెప్టెంబర్ 04, 2025:వర్షాకాలం వచ్చిందంటే చాలు స్టార్మ్ వాటర్ డ్రైన్ లు పొంగి పోర్లడం, ట్రాఫిక్ జామ్ లు, లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురవ్వడం వంటి వార్తలు వింటూనే ఉంటాం.

వర్షపు కాల్వలకు చెత్త,చెదారం అడ్డు పడడం, కాల్వలు దెబ్బతినడం, అధిక వర్షపాతం పడడం వంటి కారణాలతో కాల్వలు పొంగిపొర్లుతుంటాయి.

రానున్న రోజుల్లో నగరంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సాంకేతికత దన్నుగా స్మార్ట్ పరిష్కారం చూపనుంది.

గ్రేటర్ హైదరాబాద్ లో వర్షపు నీటి కాలువల శుభ్రతకు జీహెచ్ఎంసీ రోబోటిక్ సాంకేతికతను ఉపయోగించుకుంటుంది .

మొట్టమొదటగా సర్కిల్-12లో పైలట్ ప్రాజెక్ట్ గా స్టార్మ్ వాటర్ డ్రైన్ క్లీనింగ్ ను ప్రారంభించింది.



అధునాతన సీసీటీవీ కెమెరాలు ఉన్న రోబోటిక్ యంత్రాల ద్వారా ప్రధాన రోడ్డు క్రాసింగ్ లో వర్షపు నీటి కాలువల శుభ్రత చేపట్టగా, చీఫ్ ఇంజనీర్ ( మెయింటెనెన్స్) సహదేవ్ రత్నాకర్ ఈ విధానంలో క్లీనింగ్ ప్రక్రియను బుధవారం రాత్రి మెహదీపట్నం ఎన్ఎండీసీ జంక్షన్ లో పరిశీలించారు.

నూతన పద్ధతి ముఖ్య లక్ష్యాలు

కాలువలలోని అడ్డంకులను ఖచ్చితంగా గుర్తించి, తొలగించడం,బురదను వేగంగా, సమర్థవంతంగా అత్యంత వేగంగా తొలగించడం,వర్షాల సమయంలో నీటి నిల్వలను తగ్గించి, డ్రైనేజ్ సామర్థ్యాన్ని పెంపొందించడం.

ఫీల్డ్ స్టాఫ్, ప్రజల భద్రతకు ఎలాంటి హాని జరగకుండా కఠిన భద్రతా ప్రమాణాలను పాటిస్తూ క్లీనింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తారు.

పైలెట్ ప్రాజెక్ట్ గా చేపట్టిన ఈ విధానం సఫలీకృతమైతే జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని సర్కిల్లలో అమలు చేసేందుకు అధికారులు కసరత్తులు చేస్తున్నారు. నగర మౌలిక సదుపాయాల నిర్వహణలో ఇది ఒక ప్రధానమైన మార్పుగా నిలవనుంది.

జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ కమిషనర్ మాట్లాడుతూ, రోబోటిక్ టెక్నాలజీతో స్టార్మ్ వాటర్ డ్రైన్ క్లీనింగ్ ను పైలట్ ప్రాజెక్ట్ గా నగరంలో ప్రారంభించామని చెప్పారు. ఈ విధానం విజయవంతం అయితే వాటర్ డ్రైన్ లు పొంగి పోర్లడం, ట్రాఫిక్ జామ్ లు, లోతట్టు ప్రాంతాలు ముంపు కు గురయ్యే ఘటనలు చాలా వరకూ తగ్గుతాయని చెప్పారు.

# ముమ్మరంగా మైత్రివనం నాలా పునరుద్ధరణ పనులు

## పర్యవేక్షించిన CE (M%) సహదేవ్ రత్నాకర్



హైదరాబాద్, సెప్టెంబర్ 04, 2025ఖైరతాబాద్‌లోని స్వర్ణ జయంతి కాంప్లెక్స్ సమీపంలోని మైత్రివనం వద్ద మూసుకుపోయిన స్మార్ట్ వాటర్ నాలా శుభ్రపరిచే పనులను %జజు (వీ%) సహదేవ్ రత్నాకర్ గురించి గురువారం పరిశీలించారు.

మధుర నగర్ , దాని పరిసర ప్రాంతాల నుండి వచ్చే మురుగునీరు స్మార్ట్ వాటర్ డ్రెయిన్‌కు అనుసంధానమై ఉంది.

ఇటీవలే ముఖ్యమంత్రి మైత్రివనంను సందర్శించి దెబ్బతిన్న స్టార్మ్ వాటర్ డ్రైన్ ను పునరుద్ధరించడంతో అడ్డుకులు లేకుండా చూడాలని సూచించారు.వరద ముంపు లేకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# వేములవాడ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం.

## వినాయక నవరాత్రి చివరి రోజు భక్తి శ్రద్ధలతో సేవా కార్యక్రమం.





**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** గురువారం రోజున వేములవాడ పట్టణంలోని వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని, వేములవాడ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో తిప్పాపూర్ బస్టాండ్ వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 2000 మంది భక్తులు పాల్గొని స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా ఆటో యూనియన్ సభ్యులు ఏకతాటి పైకి వచ్చి అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించారు. ఉదయం నుంచి ఆటో కార్మికులు అన్నదాన కార్యక్రమానికి ఏర్పాటు చేసి, భక్తులకు సాంప్రదాయ వంటకాలను అందించారు. అన్నదాన కార్యక్రమం ప్రాంగణం మొత్తం భక్తుల రద్దీతో కిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా ఆటో యూనియన్ డివిజన్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఏకదంతుని దయతో మా ఆటో యూనియన్ సభ్యులు, డివిజన్, పట్టణ ప్రజలు ఆరోగ్యంగా, రైతులు పాడి పంటలతో ఆనందంగా వర్ధిల్లాలని ఆ స్వామి వారిని ప్రార్థించమని, ఆ విగ్నేశ్వరుని ఆశీస్సులతో ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని చేపడతామని ఆయన పేర్కొన్నారు. అన్నదాన కార్యక్రమానికి భక్తులు విశేషంగా స్పందన చూపారు. వేములవాడ పట్టణ ప్రజలే కాకుండా, గ్రామీణ ప్రాంతాల నుండి కూడా భక్తులు విచ్చేసి అన్నదాన ప్రసాదాన్ని సంతోషంగా స్వీకరించారు. ఈ సేవా కార్యక్రమం విజయవంతం కావడానికి ఆటో యూనియన్ సభ్యులు కృషి, పట్టుదల, సమన్వయం విశేషంగా నిలిచింది.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆటో యూనియన్ సీనియర్ నాయకుడు షేక్ సాబీర్, కాంగ్రెస్ నాయకులు పులి రాంబాబు గౌడ్, ఆటో యూనియన్ డివిజన్ ఉపాధ్యక్షులు సందెల దేవయ్య, ఆటో యూనియన్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి రాజు, కార్యదర్శి అక్కనపల్లి శ్రీనివాస్, ఉల్లెందుల మల్లేశం, ఆటో యూనియన్ కార్ వర్గ సభ్యులు, ఆర్గనైజర్లు, ఆటో ఓనర్లు, డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణానికి శాశ్వత పరిష్కారం చూపండి.

## బోయినపల్లి మండల సిపిఎం పార్టీ విజ్ఞప్తి.



**బోయినపల్లి, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం జగ్గారావు పల్లి మరియు దేశాయిపల్లి మధ్యలో వరద కాలువ బ్రిడ్జి సమీపాన ఉన్న గుంతల రోడ్డును నూతనముగా డాంబర్ రోడ్డు లేదా సిసి రోడ్డు నాణ్యతతో కూడినది శాశ్వత రోడ్డు నిర్మాణం చేపట్టాలని, ఇక్కడి రైతాంగానికి, ద్విచక్ర వాహనదారులకు, మరియు భారీ వాహనాలకు ఇబ్బందులు తొలగిపోతాయి. గత పది సంవత్సరాల కాలం నుంచి ప్రభుత్వాలు మారినప్పటికీ ఈ రోడ్డుకు మోక్షం కలగడం లేదు. ఈ రహదారి వెంట భారీ వాహనాలు నిత్యం పదుల సంఖ్యలో ప్రయాణిస్తాయి. కాబట్టి భారీ వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.



మరి కొద్ది రోజులలో వర్షాలు తగ్గుముఖం పడతాయి కాబట్టి ఇట్టి రోడ్డు పనులు చేపట్టాలని బోయినపల్లి మండల సిపిఎం పార్టీ, రైతు సంఘం పక్షాన ఈ ప్రభుత్వానికి, అధికార యంత్రాంగానికి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్, రైతు సంఘం అధ్యక్షులు రామంచా అశోక్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వేములవాడలో కార్మికులకు ఈశ్రం కార్డులపై అవగాహన కార్యక్రమం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** తేదీ:04-09-2025 గురువారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని లేబర్ అడ్డ వద్ద కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈశ్రం కార్డులు చేపించుకోవాలని సిరిసిల్ల లేబర్ ఆఫీసర్ మహమ్మద్ నజీర్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు భవన నిర్మాణ కార్మికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మమ్మద్ నజీర్ మాట్లాడుతూ ఈశ్రం కార్డు వల్ల కార్మికుల ప్రమాదం వల్ల మరణించినట్లయితే రెండు లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యం ఉంటుందని, దానివల్ల నష్టం జరిగిన కుటుంబాలకు ఉపయోకరంగా ఉంటుందని అందువల్ల కార్మికులందరూ ఈస్రం కార్డులు చేపించుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో గూడెం కనకయ్య, శేఖర్, మల్లేశం, శ్రీనివాస్, శిరీష తదితర కార్మికులు పాల్గొన్నారు.

# చెన్నూరు నియోజకవర్గ కోఆర్డినేటర్ గా కొదురుపాక రంజిత్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 4 :**మంచిర్యాల జిల్లా సోషల్ మీడియా యువజన కాంగ్రెస్ కోఆర్డినేటర్లు కో కో ఆర్డినేటర్లను జిల్లా నియోజకవర్గ మండలాల వైస్ గా విడుదల చేయడం జరిగింది. జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు చెన్నూరు పిసిసి సభ్యులు నూకల రమేష్ ఆధ్వర్యంలో మందమర్రి పట్టణానికి చెందిన కొదురుపాక రంజిత్ ను చెన్నూరు నియోజవర్గ యువజన కాంగ్రెస్ కోఆర్డినేటర్ గా నియమిస్తున్నట్లు ఒక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా రంజిత్ మాట్లాడుతూ సోషల్ మీడియా యువజన కాంగ్రెస్ కోఆర్డినేటర్ గా నియమించినందుకు మంచిర్యాల జిల్లా డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు, నూకల రమేష్, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా పార్టీపి బలోపేతానికి నా వంతుగా ఎల్లవేళలా కృషి చేస్తానని తెలియజేశారు.

# కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం

## కార్యవర్గ సభ్యులందరికీ గుర్తింపు కార్డులను పంపిణీ చేసిన.. అధ్యక్షులు ఎర్ర యాకయ్య




**కూకట్పల్లి (ప్రజాబలం) సెప్టెంబర్ 04:** కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య, కమిటీ సభ్యులందరికీ గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యాకయ్య మాట్లాడుతూ కూకట్పల్లి నియోజకవర్గంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు కోసం యూనియన్లకు అతీతంగా కృషి చేయాలని ఆయన తెలియజేయడం జరిగింది. అదేవిధంగా జర్నలిస్టులకు ప్రమాద బీమా సౌకర్యానికి తనవంతుగా చేయూత అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కమిటీ సభ్యులు కోరిన విధంగా కూకట్పల్లిలో ప్రెస్ భవన్ ఏర్పాటుకు తోడ్పాటు అందిస్తామన్నారు. అలాగే వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో 50 శాతం ఫీజు రాయితీని ప్రభుత్వం ప్రకటించిందాని వివరించారు. కూకట్పల్లి ప్రాంతంలోని స్థానిక రాందేవ్ ఆసుపత్రిలో జర్నలిస్ట్ లకు, వారి కుటుంబ సభ్యులకు హెల్త్ కార్డ్స్ లో యాభై శాతం రాయితీ కల్పించడం జరిగిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో కమిటీ సభ్యులందరూ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశానికి హాజరై విజయవంతం చేసినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ కోశాధికారి పుట్టి నగేష్,జాయింట్ సెక్రెటరీ అంజిబాబు నాగుల,అడ్వైజర్ కిషోర్ చారి,మీడియా కన్వీనర్ దుర్గాప్రసాద్,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.లక్ష్మి,ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ యస్.చంద్రశేఖర్, రవీందర్ రెడ్డి, జి.శ్రీధర్,వీనిల్ గౌడ్,ప్రభాకర్ రెడ్డి,సభ్యులు వీర శేఖర్ రెడ్డి,బి.శ్రీధర్,బాబీ కాంత్, చంద్రకాంత్, అనిల్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగూరు ప్రాజెక్టుకు తగ్గిన వరద

## మూడు గేట్లు ద్వారా దిగువకు నీటిని విడుదల



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 04 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** అందోల్ నియోజకవర్గం పుల్కల్ మండల పరిధిలో గల బాగారెడ్డి సింగూర్ ప్రాజెక్టులోకి వరద ప్రవాహం తగ్గుతుండడంతో, ప్రాజెక్టు అధికారులు, ఒకరోజు రెండు గేట్లను, మరుసటి రోజు రెండు గేట్లను, మొత్తం నాలుగు గేట్లును మూసివేశారు, ఈరోజు గురువారం ఉదయం 6 గంటలకు ఎగువ నుంచి, యావరేజ్ ఇన్ ఫ్లో 23251, క్యూసెక్కుల నీరు వస్తున్నట్లు నమోదయింది, అప్పటివరకు ప్రాజెక్టు 7, గేట్ల ద్వారా నీటిని విడుదల చేశారు ఇప్పుడు వరద ప్రవాహం తగ్గుతుండడంతో ప్రస్తుతం 8,9,10, ఇలా మూడు గేట్ల ద్వారా యావరేజ్ అవుట్ ఫ్లో,41434, క్యూసెక్కుల నీటిని కిందికి వదులుతున్నారు, ప్రాజెక్టు మొత్తం సామర్థ్యం 29.917, టీఎంసీలు కాగా ప్రస్తుతం17.034, టీఎంసీలుగా ఉందని, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై కి 80, క్యూసెక్కుల నీటిని మిషన్ భగీరథకు 70, క్యూసెక్కుల నీటిని వినియోగిస్తున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలియజేశారు....

# మణికొండ కుప్పి తొట్టిలా ! బస్ స్టాండ్లా ?






**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 4 సెప్టెంబర్ 2025.** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని క్వార్టర్స్ కు సంబంధించిన షేక్ పేట కు వెళ్ళే బస్ స్టాండ్ ప్రజల సౌకర్యార్థం లేకుండా కుప్పి తొట్టి మాదిరి చెత్తా చెదారమే కాకుండా నీరు పేరుకొని కేబుల్ వైర్ లతో నిండి ఉన్నందు వలన రహదారి బాటసారులకు ఇబ్బంది కరంగా ఉండడమే కాకుండా బస్ లో వెళ్లాలనుకునే ప్రయాణికులు అటుచూస్తే బురద నీరు ఇటుచుస్తే వైర్ ల వలన తమ కాళ్లకు తట్టుకొని ఎక్కడ పడి ప్రమాదాలకు గురవుతామోనని బయ భ్రాంతులతో బస్ వెక్కి వెళ్లడం జరుగుతున్నదని స్థానిక ప్రజలు వాపోయారు. ఇకపోతే అదే క్వార్టర్స్ కు సంబంధించిన నార్సింగ్ వెళ్ళే వైపు బస్ స్టాండ్ పూర్తిగా కుప్పి తొట్టి మాదిరి చెత్తతో నిండి ఉన్నందున స్థానిక ప్రజలు ముక్కు మూసుకొని బస్ స్టాండ్ లో నిలబడి బస్సుల రాకపోకల గురించి వేచి ఉండడం విచిత్రంగా ఉన్నదని దుయ్యబట్టారు. అందుకు గాను సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రజా సంక్షేమ కోరి చర్యలు తీసుకోవాలని భారత రాష్ట సమితి మణికొండ యువ విభాగం అధ్యక్షుడు సంగం శ్రీకాంత్ మరియు క్రీడా విభాగం అధ్యక్షుడు భాను చందర్ డిమాండ్ చేస్తున్నారు.

# విద్యారంగ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**బెల్లంపల్లి నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 04** :ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ విద్యారంగ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం జిల్లాలోని తాండూర్ మండలం తంగళ్ళపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో షెడ్యూల్డ్ తెగల సంక్షేమ వసతి గృహ ఏర్పాటు కొరకు మండల తహసిల్దార్ జ్యోత్స్న తో కలిసి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వం విద్య వ్యవస్థ అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారిస్తుందని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సౌకర్యార్థం అన్ని సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో తాండూర్ మండలం తంగళ్ళపల్లి గ్రామంలో ఎస్.టి.సంక్షేమ వసతి గృహాన్ని ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని పరిశీలించడం జరిగిందని తెలిపారు.అనంతరం తాండూర్ మండల కేంద్రంలో వినాయక నిమజ్జనానికి పెద్ద చెరువు ప్రాంతంలో జరుగుతున్న ఏర్పాట్లను రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, డి.సి.పి.ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, తహసిల్దార్ జ్యోత్స్న, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ లతో కలిసి పరిశీలించారు.వినాయక శోభాయాత్ర అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు.నిమజ్జనం ప్రాంతంలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని,గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. తాండూర్ మండల కేంద్రంలోని ఐ.బి.ప్రాంతంలో ఏర్పాటు చేసిన శ్రీ గణేష్ మండలిని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. నిమజ్జన కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని,నిమజ్జన ప్రాంతంలో లైట్లు,ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేశామని తెలిపారు.మండలంలో ఏర్పాటు చేసిన వినాయక మండళ్లు రిజిస్ట్రేషన్ అయిన ప్రకారం ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులకు తావు లేకుండా రూట్ మ్యాప్ సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. మండళ్ల నిర్వాహకులు మార్గదర్శకాలను పాటిస్తూ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహోన్నతమైన సేవ.. ఉపాధ్యాయ వృత్తి మాజీ ఎంపీ నామ

## గురువులే భవిష్యత్ మార్గనిర్దేశకులు మాజీ ఎంపీ నామ



**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 04 (ప్రజాబలం)** భారతదేశ మాజీ రాష్ట్రపతి విద్యావేత్త తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా సెప్టెంబర్ ఐదు న దేశవ్యాప్తంగా గురుపూజోత్సవం తో పాటుగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్న తరుణాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు గురువారం మీడియాకు ప్రకటన విడుదల చేశారు తల్లిదండ్రుల తర్వాత సమాజంలో అత్యున్నత స్థానం గురువులదని, మనకు మార్గనిర్దేశం చేసే వారు గురువులేనన్నారు ఒక మంచి గురువు తరం భవిష్యత్తును తీర్చిదిద్దగల శక్తి కలిగి ఉంటారని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ తన ఆలోచనలతో తత్వబోధనలతో ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని గుర్తుచేశారు. ఆయన పాఠాలు, తత్వాలు నేటికీ సమాజాన్ని మార్గనిర్దేశం చేస్తున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు గురువుల పట్ల మరింత గౌరవం చూపాలని, పాఠశాలలు, కళాశాలలు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా వ్యక్తిత్వ వికాసానికి వేదికలగా మారాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధ్యాయుల సంక్షేమానికి మరిన్ని చర్యలు చేపట్టాలని కోరారు డిజిటల్ యుగంలో ఆన్‌లైన్ లెర్నింగ్ పెరిగిన, జీవన విలువలను అందించేది గురువులే అని గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న గురువులకు మరింత ప్రోత్సాహం అందించాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఒక మహోన్నతమైన సేవ అని మన సమాజ అభివృద్ధి దేశ ప్రగతికి కోసం విద్యా వెలుగులు పంచుతున్న గురువులకు నామ తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు

# పండుగలు శాంతి యుత వాతావరణం లో

## జరుపుకోవాలి,మంచిర్యాల ఏసీపీ ప్రకాష్




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 04** : జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు మంచిర్యాలు పండుగలు శాంతి యుత వాతావరణం లో జరుపుకోవాలనీ మంచిర్యాల ఏసీపీ ప్రకాష్,జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రం లో ని వంద ఫీట్ల రోడ్డు లో అంజనీ పుత్ర రియల్ ఎస్టేట్స్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారిని అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్ మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి

ఘనంగా సన్మానించి జ్ఞాపిక లను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా పండుగలు ఆధ్యాత్మికంగా,శాంతి యుత మార్గం లో నిర్వహించుకోవాలని అన్నారు ఐక్యత తో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా వినాయక చవితి నవరాత్రోత్సవాలను, నిమజ్జ నోత్సవాన్ని నిర్వహించుకోవాల న్నారు.అనంతరం అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్,మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి మాట్లాడుతూ...సామాజిక సేవలో ఆంజనేపుత్ర ఎల్లప్పుడూ ముందుంటుదన్నారు.ఈ కార్యక్రమం లో ఆంజనీ పుత్ర సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు సూరినేని కిషన్,కాసర్ల సదానందం డైరెక్టర్ లు,స్థానిక సీఐ,ఎస్సై,లు తదితరులు పాల్గొన్నారు

# వినాయకుడి వద్ద అన్నదానం ప్రారంభించిన కలెక్టర్

## ఉద్యోగులు, సిబ్బందికి వడ్డించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

## అందరితో కలిసి భోజనం



**రాజన్న సిరిసిల్ల జిల్లా, సెప్టెంబర్ - 04 (ప్రజాబలం ప్రతినిధి)**గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద గురువారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని భోజన విరామ సమయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, సందర్శకులకు కలెక్టర్ స్వయంగా వడ్డించారు. అనంతరం అధికారులు, సిబ్బందితో కలిసి కలెక్టర్ భోజనం చేశారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, డీడబ్ల్యూఓ లక్ష్మీరాజం, డీఏఓ అఫ్జల్ బేగం, జిల్లా ఉద్యానవన అధికారి లత, కలెక్టరేట్ పర్యవేక్షకులు రాం రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం

## బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ దేవభక్తుని కిషోర్ బాబు

## దేవభక్తుని ఆధ్వర్యంలో మహా అన్నదానం




**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 4 (ప్రజాబలం)** ఖమ్మం అన్నం పరబ్రహ్మస్వరూపమని, ఎదుటివారి కడుపు నింపేందుకు అన్నదానం చేయడం దేవుడు తనకిచ్చిన అదృష్టమని బీఆర్ఎస్ ఖమ్మం నగర యూత్ ప్రెసిడెంట్ దేవభక్తుని కిషోర్ బాబు అన్నారు. ఖమ్మంలోని 8వ డివిజన్ గోపాలపురం రామాలయం నందు గల వినాయకుని మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని దేవభక్తుని కిషోర్ బాబు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. అనంతరం ఎల్బీనగర్ కొత్త కాలనీ, వైయస్సార్ కాలనీలోని డబల్ బెడ్ రూమ్ ల నందు గల వినాయక మండపం వద్ద నిర్వహించిన పూజా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమానికి కిషోర్ బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషోర్ బాబు మాట్లాడుతూ గణేష్ నవరాత్రులను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారని, అన్నదాన కార్యక్రమాలను ఇంత పెద్ద ఎత్తున నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈ నవరాత్రుల్లో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసిందని తెలిపారు. కులమతాలకు అతీతంగా భక్తులు నవరాత్రులను విజయవంతం చేశారని, వారికి అభినందనలు తెలిపారు. ఇదే ఉత్సాహంతో, భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు. అందుకోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు వాంకుడో సురేష్ నాయక్, బి ఆర్ ఎస్ పార్టీ బీసీ సెల్ నాయకులు కందాల వీరేంద్ర గౌడ్, 8వ డివిజన్ నాయకులు జాలఅభిజిత్ వడ్రానపు శీను చింతల భాస్కర్ అజ్మీర్ గాంధీ రామ కృష్ణ బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు పమ్మి రమేష్ రాము సతీష్ పాషా విజయ్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను కలిసిన జిఎం ఎన్. రాధాకృష్ణ



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 4 :**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ని మందమర్రి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కె. కె ఓ.సి ఆర్ అండ్ ఆర్, మరియు భూసేకరణ సమస్యలపై కలెక్టర్ తో చర్చించారు.

# పలు వినాయక మండపాలను సందర్శించిన మల్లి బాబు యాదవ్





**ఇల్లందు ప్రతినిధి సెప్టెంబర్ 4 (ప్రజాబలం)** కామేపల్లి మండలంలో పలు వినాయక మండపాలను గురువారం నాడు డిసిసిబి డైరెక్టర్ మాజీ జడ్పీటిసి మేకల మల్లిబాబు యాదవ్ సందర్శించి ముదిరాజ్ బజార్ సెంటర్, డిబి సెంటర్ కుమ్మరి బజార్ సెంటర్, బస్టాండ్ సెంటర్ మరియు కొమ్మినేపల్లి కొత్త కాలనీ సెంటర్లో దాదాపు వెయ్యి మందికి పైగా పాల్గొన్న మహా అన్నదానం కార్యక్రమ%శీ% ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ రాజకీయాలతీతంగా వర్గాలకతీతంగా పిల్లలు పెద్దలు యువకులు వినాయక నవరాత్రులను ఉత్సాహంగా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, ఇదేవిధంగా ఆరో తారీకు శనివారం నాడు జరిగే నిమజ్జనా కార్యక్రమంలో ఎలాంటి తప్పిదాలు ప్రమాదాలు లేకుండా జరుపుకున్నప్పుడే ఆ వినాయకుడిని భక్తితో కొలిచినట్లు లెక్క అని తెలిపారు. గత రెండు నెలల నుండి వర్షాలు లేక రైతులు ఇబ్బంది పడుతున్న తరుణంలో విఘ్నాలకు ఆధిపత్యం వహిస్తున్న ఆ గణనాధుని కొలిచిన రోజు నుండి ఈనాటి వరకు కురిసిన వర్షాల వల్ల చెరువులు కుంటలు నిండి రైతుల కళ్ళల్లో ఆనందాలు, వచ్చాయని, సంతోషంగా ఉన్నారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, మేకపోతుల మహేష్, షేక్ రబ్బానీ పాషా, షేక్ నాగుల్ మీరా భూక్య నాగేంద్రబాబు, బాదావత్ నాగరాజు బోడ గణేష్ బోడ రాజు,శీలం పుల్లయ్య, బానోతు లక్ష్మ, మేకల మల్లికార్జునరావు, దేరంగుల తిరపయ్య, షేక్ సొందు, రాయల నాగ శంకర్, తురక బిక్షం, రాయల వెంకన్న, యంద్ర సత్యం, రాయల ఉపేందర్, మనో రవి త్వరగా హరి జక్కంపూడి వెంకటేశ్వర్లు, చల్ల మల్లయ్య బద్దల సంగయ్య గూడూరు నాగరాజు, పల్లె సంగయ్య, పల్లె వెంకటనారాయణ, చింతల వెంకటేశ్వర్లు అంబడిపూడి వెంకటయ్య, పోతనబోయిన వెంకన్న, ఐతన బోయిన వీరభద్రం గూడూరు ముత్తిలింగం షేక్ మీరంజాని దూగుంట్ల వెంకన్న, కానుగల కృష్ణ మరియు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు

# 17వ పోలీస్ బెటాలియన్ చెందిన "ఏ" కంపెనీ విద్యార్థులకు ఉచిత విద్య సామాగ్రి పంపిణీ



**రాజన్న సిరిసిల్ల జిల్లా, సెప్టెంబర్ 4 (ప్రజాబలం ప్రతినిధి)**తెలంగాణ రాష్ట్రంలోని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం పరిధిలోని సర్దాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 17వ బెటాలియన్ చెందిన 'ఏ' కంపెనీ సిబ్బంది , అధికారులు ఉచితంగా విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సర్దాపూర్ లో గల 17వ పోలీస్ బెటాలియన్ కు చెందిన 'ఏ' కంపెనీ సిబ్బంది, అధికారులు (ఆర్.సి. కోర్స్) అన్యువల్ రిఫ్రెష్ కోర్స్ లో భాగంగా గురువారం రోజున సర్దాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు ఉచితంగా విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా 17వ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ ఏం. ఐ. సురేష్ సూచనల మేరకు పాఠశాలలోని విద్యార్థులకు నోట్ పుస్తకాలు,పెన్నులు, ప్లేట్స్ యూనిఫాం టై, బెల్ట్ , షూస్, ఇతర స్టేషనరీ వస్తువులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా 'ఏ' కంపెనీ ఆర్ఎస్ఐ కె.తిరుపతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బెటాలియన్ అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడు అండగా ఉంటామని ఈ గ్రామాభివృద్ధికి కూడా తమ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు అలాగే ఈ గ్రామానికి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా తమ వంతు సహాయం అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బెటాలియన్ చెందిన ""ఏ"కంపెనీ సిబ్బంది , అధికారులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని శాంతియుతంగా జరుపుకోవాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 04** : వినాయక నవరాత్రుల అనంతరం శోభయాత్ర నిర్వహించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రజలందరూ సమన్వయంతో శాంతియుతంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో వినాయక నిమజ్జన కార్యక్రమంలో భాగంగా శోభయాత్ర నిర్వహించే రూట్ మాప్,ఇతర ఏర్పాట్లను రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా,డి.,సి.పి.ఎ.భాస్కర్,మంచిర్యాల ఎ. సి. పి. ప్రకాష్ లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గణేష్ శోభాయాత్ర కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో రూట్ మ్యాప్ రూపొందించడం జరిగిందని తెలిపారు.జిల్లాలో ఏర్పాటు చేసిన గణేష్ మండళ్ల వివరాలను నమోదు చేయడం జరిగిందని,తదనగుణంగా రూపొందించిన రూట్ మ్యాప్ ను ఆయా మండళ్ల నిర్వాహకులు అనుసరించాలని తెలిపారు. నిమజ్జన ప్రదేశాలలో విద్యుత్, మత్స్యశాఖ,పోలీస్,రెవెన్యూ సంబంధిత శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా జరిగే విధంగా సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి మార్గదర్శకాలు జారీ చేయడం జరిగిందని,భద్రత దృష్ట్యా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం,నిమజ్జన ప్రదేశాలలో క్రేన్,గజా ఈతగాళ్లను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు.అనంతరం రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్,మంచిర్యాల డి సి పి,జైపూర్ ఎ సి పి వెంకటేశ్వర్లు లతో కలిసి,మంచిర్యాల హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ చుంచు రాజ్ కిరణ్,జైపూర్ మండలం ఇందారం సమీపంలోని గోదావరి వంతెన పై నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు.ప్రజల రవాణాకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. వినాయక శోభయాత్ర,నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లా కిరణ్ కుమార్ మరియు శ్రీ శివ సాయి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం



**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 4 (ప్రజాబలం)** ఖమ్మం నగరంలోని సుగ్గల వారి తోట ఏరియాలో శ్రీ శివ సాయి గణేష్ ఉత్సవ కమిటీ వారిచే నిర్వహించబడుతున్న శ్రీ గణేష్ ఉత్సవాల్లో భాగంగా పల్లా కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం

పల్లా కిరణ్ స్వయంగా పాల్గొని అన్న ప్రసాద వితరణను ప్రారంభించారు ఈ సందర్భంగా పల్లా కిరణ్ మాట్లాడుతూ అన్నదానం చేయడం నాకు ఎంతగానో ఇష్టమైన విషయం. అన్నదాన కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించడం నాకు ఎంతగానో సంతోషాన్ని కలిగించిందన్నారు ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 1000 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీ శివ సాయి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మరియు ముఖ్యులు, తదితరులు పాల్గొని విజయవంతం చేశారు

# మయూరి నగర్‌లో భక్తిశ్రద్ధలతో అన్నప్రసాద వితరణ




**సంగారెడ్డి, రామచంద్రాపురం సెప్టెంబర్ 04 (ప్రజాబలం ప్రతినిధి)** రామచంద్రాపురం మండల పరిదిలోగ మయూరి నగర్‌లోని హనుమాన్ దేవాలయం ప్రాంగణం, గణేష్ మండపం వద్ద గురువారం నాడు మయూరి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. భక్తిశ్రద్ధలతో అన్నప్రసాదాన్ని స్వీకరించి, ఆధ్యాత్మిక వాతావరణంలో పాల్గొన్నారు. ఈ అన్నప్రసాద వితరణ కార్యక్రమం విజయవంతం కావడానికి మయూరి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు ఎంతో సహకరించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన భక్తులకు, కాలనీవాసులకు, మరియు కమిటీ సభ్యులకు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మాధవరెడ్డి, ఇతర సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ తరహా కార్యక్రమాలు కాలనీలో ఐక్యతను, భక్తి భావాన్ని పెంపొందించడానికి దోహదపడతాయని వారు పేర్కొన్నారు

# హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో అన్న ప్రసాద వితరణ



**ఖైరతాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**సోమాజిగూడ లోని హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో కొలువుదిరిన గణనాధుని చెంతన అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. గురువారం ప్రెస్ క్లబ్ పాలకమండలి ఏకదంతునికి ప్రత్యేక పూజలు నిర్వహించింది. అనంతరం అన్న ప్రసాద వితరణను ప్రారంభించారు. సుమారు 1000 మంది గణపతి భక్తులకు ప్రసాద పంపిణీ చేశారు భక్త శ్రద్ధలతో సాగిన ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేణుగోపాల నాయుడు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గణపతి ఉత్సవాలను ప్రతి ఏడాది వైభవంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. క్లబ్ సభ్యులు వారి కుటుంబాలను విఘ్నాల నుంచి తొలగించి అభివృద్ధి పథంలో నడిచేలా దివించాలని గణపతి వేడుకున్నట్లు చెప్పారు. గణపతి ఉత్సవాలతో పాటు మతాలకతీతంగా ప్రతి పండుగను అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ భవిష్యత్ తరాలకు సంస్కృతి సాంప్రదాయాలను అందించడంలో క్లబ్ ఎప్పుడు ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ రమేష్ వైట్ల, చిలుకూరి హరి ప్రసాద్, ట్రెజరర్ ఏ రాజేష్ కార్యవర్గ సభ్యులు బాపురావు, పద్మావతి, శ్రీనివాస్ తీగుల్ల తదితరులు పాల్గొన్నారు

# ఇ.వి.ఎం.ల భద్రత దిశగా పటిష్టమైన చర్యలు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 04** : జిల్లాలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రత దిశగా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం సాధారణ తనిఖీలలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల ఈ.వి.ఎం.గోదామును జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య,గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ మాట్లాడుతూ... ఈ.వి.ఎం.గోదాము వద్ద భద్రత సిబ్బందితో పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,సి.సి. కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రామచందర్,సంబంధిత అధికారులు,గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీఎస్ నెహ్రూనగర్ లో ఘనంగా ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**రాజన్న సిరిసిల్ల జిల్లా , సెప్టెంబర్ 4 (ప్రజాబలం ప్రతినిధి)**ఈరోజు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నెహ్రూనగర్ లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సెప్టెంబర్ 5 ను పురస్కరించుకొని ముందస్తుగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గణేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవ ప్రాముఖ్యత,డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వ్యక్తిత్వాన్ని ,గొప్పతనాన్ని తెలియజేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన డ్రాయింగ్ కాంపిటీషన్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. తరువాత విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు కే.గణేష్, ఉపాధ్యాయులు వాసాల హరిప్రసాద్,నందిని, లావణ్య, రజిత,ప్రవళిక,చందన, కరుణ ను పూలమాలలతో సత్కరించడం జరిగింది.

# గురువులకే గురువు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** గురువులకే గురువు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అని, ఉపాధ్యాయ వృత్తికి ఆదర్శంగా నిలిచిన ఆచార్యులు, మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ తెలుగు వారు కావడం మనందరికీ గర్వకారణం. ఆయన పుట్టినరోజు అయిన సెప్టెంబర్ 5 న ప్రతి సంవత్సరం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నాం. ఈ సందర్భంగా ముందస్తుగా వేములవాడ రాజన్న లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం రోజున హనుమాజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. హనుమాజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీకాంత్ రావు, లైన్స్ క్లబ్ అధ్యక్షులు కొలిపాక నరసయ్య, కార్యదర్శి ఈసంపల్లి శ్రీనివాస్, ట్రెజరర్ తోట శేఖర్, క్లబ్ సభ్యులు రమేష్ తదితరులు పాల్గొన్నారు. వృత్తిరీత్యా, వ్యక్తిత్వరీత్యా, సంస్కార రీత్యా, సర్వేపల్లి మహోన్నతుడని, పువ్వు పుట్టగానే పరమలిస్తుందన్నట్లు, చిన్నతనం నుంచి అసాధారణ ప్రజ్ఞ పాటవాలను ప్రదర్శించిన డాక్టర్ సర్వేపల్లి స్వశక్తితో ఉన్నత శిఖరాలకు ఎదిగి పలువురికి మార్గదర్శకంగా, తన వృత్తి ధర్మానికి మకుటంగా వెలిగారని, గురువులకే గురువుగా ఉపాధ్యాయ వృత్తికి ఆదర్శంగా నిలిచిన సర్వేపల్లి ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలోని ఓ తెలుగు కుటుంబంలో జన్మించారని, విద్యార్థికి, ఉపాధ్యాయుడికి మధ్య సంబంధం ఎలా ఉండాలో విడమర్చి చెప్పారని, నాలుగు దశాబ్దాల పాటు ఆయన ఉపాధ్యాయ వృత్తిలో ఉండి విద్యార్థుల మధ్యనే గడిపారని, ఎదుటి వారికి బోధించడం వల్ల తన విజ్ఞానం కూడా వృద్ధి చెందుతుందని మనసా వాచా కర్మణా నమ్మి ఆచరించిన వ్యక్తి సర్వేపల్లి.

కష్టమైన అంశాన్ని కూడా విద్యార్థులకు అతి సులభంగా బోధించే వారాయన అని, ఉపాధ్యాయుని బాధ్యత ఎప్పుడూ గురుతరమైనదేనని అలాంటి బోధనా వృత్తికి తలమానికంగా సర్వేపల్లి నిలిచారని, సర్వేపల్లి రాధాకృష్ణ 1888 సెప్టెంబర్ 5వ తేదీన మద్రాస్ సమీపంలోని తిరుత్తని లో జన్మించారని, ఇది తిరుపతి సమీపంలో ఉందని, ఆయన తల్లిదండ్రులు సర్వేపల్లి వీరస్వామి - సీతమ్మ, వీరస్వామి నాటి జమీందారు వద్ద తాసిల్దార్ గా పనిచేసేవారని, వీరి మాతృభాష తెలుగు అని, సర్వేపల్లి బాల్యం పాఠశాల విద్యాభ్యాసం తిరుత్తని, తిరుపతిలోనే గడిచిపోయాయని, ప్రాథమిక విద్యను తిరుత్తుని లో పూర్తి చేసిన రాధాకృష్ణన్ తిరుపతి, నెల్లూరులో తగనంతరం విద్యాభ్యాసం సాగించారని, రాధాకృష్ణన్ బాల్యం నుంచే అసాధారణమైన తెలివితేటలు కనబరిచేవారని, ఆయన తెలివితేటలకు ఉపాధ్యాయులు ముద్దులయ్యేవారని, విద్యార్థికి ఉపాధ్యాయుడికి మధ్య సంబంధం ఎలా ఉండాలో విడమర్చి చెప్పిన ఆచార్య రాధాకృష్ణన్ అధ్యాపకుడిగా, వైస్ ఛాన్సలర్గా, దౌత్యవేత్తగా, ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా ఆయన సేవలు నిరుపమానం అనితర సాధ్యమని, ఆయన అధిరోహించిన శిఖరాలు ఆయన జీవితంలోని అసాధారణ కోణాలను మనకు వెల్లడి చేస్తాయని, సర్వేపల్లి ఇరవై ఒక్క ఏండ్ల వయసులోనే మద్రాస్ ప్రెసిడెన్సీ కాలేజీలో అధ్యాపకుడిగా పని చేశారని, తత్వశాస్త్రంలో ఆయన ప్రతిభను గుర్తించిన మైసూరు విశ్వ విశ్వవిద్యాలయం ఆయన ప్రొఫెసర్గా ఆహ్వానించిందని, ఆయన ఉపన్యాసాలు విద్యార్థులను ఎంతో ఆకట్టుకునేవని, కలకత్తా విశ్వవిద్యాలయంలో ఆచార్యుడిగా ఉన్న సమయంలో సర్వేపల్లి భారతీయ తత్వ శాస్త్రం అనే గ్రంథం రాశారని, ఆ గ్రంథం విదేశీ పండితుల ప్రశంసలు అందుకుందని, మీరు ఆక్స్ఫర్డ్ విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ తీసుకొని ఉంటే మీకు ఇంకా మరింత గొప్ప పేరు వచ్చేదని ఒక మిత్రుడు అనగా సర్వేపల్లి, నేను ఆక్స్ఫర్డ్ వెళ్తే అధ్యాపకుడిగా మాత్రమే వెళ్తా, ఉపాధ్యాయుడిగా మాత్రం కాదు అని అన్నారని, సర్వేపల్లి దేశభక్తి, స్వదేశీ విశ్వవిద్యాలయాల పట్ల గౌరవం, ఆత్మాభిమానానికి ఘటన మచ్చుతునుక అని, ఆ తర్వాత ఆక్స్ఫర్డ్ విశ్వవిద్యాలయం ఆహ్వానం మేరకు సర్వేపల్లి రాక్ష తత్వశాస్త్రం పై ఉపన్యాసలు ఇచ్చేందుకు అక్కడికి వెళ్లారని, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, అమెరిక లాంటి విదేశాల్లో ఉపన్యాసాలు ఇచ్చి మాతృ దేశం కీర్తిని పెంచిన ఘనత కూడా ఆయనదేనని, 1946 లో సర్వేపల్లి భారత రాజ్యాంగ పరిషత్ సభ్యులుగా కీలకపాత్ర పోషించారని,1947 ఆగస్టు 14,15 తేదీ మధ్య రాత్రి స్వాతంత్రోద్యయం సందర్భంగా రాధాకృష్ణ చేసిన ప్రసంగం భారతీయులను ఎంతో ఉత్తేజపరిచిందని,1949 లో భారత దేశంలో ఉన్నత విద్యాసంస్కరణలు ప్రవేశపెట్టాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం రాధాకృష్ణన్ అధ్యక్షతన ఒక కమిటీని నియమించిందని, కాదా నిన్ను ఎవరు కోరిక మేరకు రాధాకృష్ణ 1952-62 వరకు భారత ఉపరాష్ట్రపతిగా పని చేశారని, భారత్కు ఆయనే తొలి ఉపరాష్ట్రపతి అని, ముఖ్యమైన ఉపనిషత్తులు, ఈస్ట్ అండ్ వెస్ట్ సమ్ రిఫ్లెక్షన్ రికవరీ ఆఫ్ పేత్, గ్రంథాలు సర్వేపల్లి రచించారని,1962 లో బాబు రాజేంద్రప్రసాద్ తర్వాత సర్వేపల్లి రాష్ట్రపతికి ఎన్నికయ్యారని, అసమాన వాగ్దాటితో, పాత్య ప్రాచాత్య తత్వ శాస్త్రాలపై ఆయన ఎన్నో ఉపన్యాసాలు చేశారని,




ఆయన చలోక్తులు, హాస్యం అందర్నీ కట్టిపడేసేవని, ప్రపంచంలోని అనేక విశ్వవిద్యాలయాలు సర్వేపల్లి ని గౌరవ డాక్టరేట్లతో సత్కరించాయని,1969 లో భారత ప్రభుత్వం భారత రత్నతో సత్కరించిందని,1967 లో రాష్ట్రపతి పదవీ విరమణ చేసిన తర్వాత డాక్టర్ సర్వేపల్లి మద్రాసులోని తన సొంత ఇంటికి వెళ్లిపోయారని, చివరి రోజుల్లో తాత్విక చింతన చేస్తూ గడిపారని,1975 ఏప్రిల్ 17వ తేదీన ఆయన తుది శ్వాస విడిచారని, ఏ పనిలోనైనా నిబద్ధత కలిగి ఉండాలని ఆయన జీవితం మనకు పాఠం చెబుతుందని, సర్వేపల్లి జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో హనుమాజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయు రాళ్లు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## అనుపురం పాఠశాలలో ఘనంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు.






**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** గురువారం రోజున డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా వేములవాడ అర్బన్ మండలం అనుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి. విట్టల్ మాట్లాడుతూ డాక్టర్ రాధాకృష్ణన్ ఆదర్శవంతమైన వ్యక్తిత్వం కలవాడని, విద్యారంగంలో ఆయన చేసిన సేవలు అమూల్యమైనవని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో, మంచి నడవడితో మెదిలితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థినిలు ఉపాధ్యాయులకు పూలమాలలు, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి. రమేష్, ఎస్. దేవేందర్, మానువాడ శంకర్, కామిని రవీందర్, ఎన్. రమేష్, కే. రజిత, ఎం.లక్ష్మీనారాయణ, నిఖిత పాల్గొన్నారు, ప్రత్యేక ఆకర్షణగా లక్ష్మీనారాయణ మ్యాజిక్ ప్రదర్శన ఉపాధ్యాయులను, విద్యార్థిని, విద్యార్థులను ఆదరించాయి.

## ఇల్లంతకుంట బైపాస్ రోడ్డు మరమ్మతు పనులు పునః ప్రారంభం.

## మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆదేశాల మేరకు పనులు ప్రారంభం.



**ఇల్లంతకుంట, ( ప్రజాబలం ),** గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బైపాస్ రోడ్ లో సీసీ రోడ్డు పనులతో పాటుగా, డ్రైనేజీ నిర్మాణం పూర్తిగా స్తంభించిపోయింది. దీంతో చాలామంది వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడ్డారు. వర్షాలు తగ్గడంతో వెంటనే మానకొండూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సిసి రోడ్డు పనులతో పాటుగా, డ్రైనేజీ నిర్మాణం వెంటనే చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, రోడ్డు మరమ్మతులను ఇల్లంతకుంట మాజీ ఎంపీపీ ఉట్కూరు వెంకటరమణారెడ్డి, మాజీ ఫ్యాక్స్ చైర్మన్ ఐ రెడ్డి మహేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి సంజీవ్, చిట్టి ప్రదీప్ రెడ్డి, కేతిరెడ్డి నవీన్ రెడ్డి, రెడ్డి అమరేందర్ రెడ్డి, కంకణాల రాంప్రసాద్ రెడ్డి, ఆధ్వర్యంలో పనులు ప్రారంభించారు. ప్రజలకు వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జెసిబి లతో, ట్రాక్టర్లతో మట్టిని చదును చేస్తూ, మరమ్మతులు చేపట్టారు. కొద్ది రోజుల్లోనే పూర్తిస్థాయిలో సిసి రోడ్డు నిర్మాణంతో పాటుగా డ్రైనేజీ నిర్మాణం పూర్తవుతుందని ప్రజలందరూ కూడా కొంత సహకరించాలని వారి కోరారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలో భారీ వర్షాలతో పలు రోడ్లు వర్షాలకు గురి కావడంతో, తక్షణ మరమ్మతులుగా మట్టి కుప్పలను,



మొరం కుప్పలను పోసి చదును చేయించడం జరిగిందని మాజీ ఎంపీపీ ఉట్కూరు వెంకటరమణారెడ్డి తెలిపారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు పూర్తిచేసుకుని, నిమజ్జనం శోభాయాత్రను ప్రజలందరూ, యువకులు, వినాయక మంటప నిర్వహకులు, ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జరుపుకోవాలని వారు కోరారు.

## గంగమ్మ ఒడికి గణపయ్యలు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 04 ( ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** జోగిపేట పట్టణంలో గత కొన్ని రోజులుగా, కొలువైన గణనాథులు భక్తుల పూజలు అందుకుంటూ, భక్తులకు దీవెనలు అందించారు, సూర్య యూత్ అసోసియేషన్ ( ఆరే కటిక సంఘం ) తో పాటు, పట్టణంలోని ఆయా మండపాలలో కొలువైన గణనాథులను, భక్తులు భక్తిశ్రద్ధలతో పూజించి, గణనాథులను శోభాయాత్రంగా అందోల్ పెద్ద చెరువు వద్దకు చేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం గణనాథులను గంగమ్మ ఒడిలోకి తరలించి నిమజ్జనం చేశారు....

## అసంపూర్తి పనులు వెంటనే పూర్తి చేయాలి.

### మధ్యాహ్న భోజనం గ్యాస్ స్టవ్ లపై సిద్ధం చేయాలి.

### డ్రైనేజ్, నీటి సమస్య పరిష్కరించాలి.

### ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్, రాగట్లపల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ.




**ఎల్లారెడ్డిపేట, ( ప్రజాబలం ),** గురువారం రోజున ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపురం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న గదుల నిర్మాణాలను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్, రాగట్లపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న తీరు, విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను ఆయన పరిశీలించారు. మధ్యాహ్న భోజనం తప్పనిసరిగా గ్యాస్ సిలిండర్ మీద తయారు చేయాలని నిర్వాహకులకు సూచించారు. డ్రైనేజ్, నీటి సమస్యలకు పరిష్కారం చూపాలని గ్రామపంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. రాగట్లపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు హాజరు నమోదు రిజిస్టర్లను పరిశీలించారు. విద్యాలయానికి ప్రహరీ నిర్మించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో నిత్యం అన్ని పాఠ్యాంశాలు చదివించాలని, రాయించాలని, అభ్యసన సామర్థ్యాల ఆధారంగా బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ సభేరా బేగం, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, ఈ ఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, తహసిల్దార్ సుజాత, ఎంపీడీవో సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



## వేములవాడ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రభుత్వ కళాశాలలు, పాఠశాల మరమ్మతులకు నిధులు విడుదల.

### హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు.





PROCEEDINGS OF THE DISTRICT COLLECTOR & CHAIRMAN, TELGANANA SMAGRA SHIKSHA,
RAJANNA SIRCILLA DISTRICT
Present: Sri Sandeep Kumar Jha, I.A.S.,

Proc. No. 1172/K2/2025. Dt.30.08.2025.

Sub:- Telangana Samagra Shiksha – Rajanna Sircilla District – Civil works – Repairs and Renovation of existing (13) KGBVs of Rajanna Sircilla District with an estimated cost of Rs.344.00 lakhs – According of administrative sanction – Orders – Issued.

Ref:- 1. Govt. Memo No. 2869/SE. Prog.I/2025, Dt. 28.04.2025.
2. The State Project Director, Telangana Samagra Shiksha, Hyderabad, Lr.No. 2042/T9/KGBV/CW/2025-2, Dt. 15.05.2025.
3. The State Project Director, Telangana Samagra Shiksha, Hyderabad, Lr.No. 2042/T9/KGBV/CW/2025, Dt. 31.07.2025.
4. The DPRE, Rajanna Sircilla, Line estimates vide Lr.No. D83/KGBV/2025, Dt. 22.08.2025.
5. Note approval of the Dist. Collector, Rajanna Sircilla, Dt. 29.08.2025.

*******

ORDER:

The State Project Director, Telangana Samagra Shiksha, Hyderabad vide ref. 1st & 2nd cited has allocated the funds of Rs. 344.00 lakhs from the funds of Samgra Shiksha and requested to accord administrative sanction to take up the Repairs and Renovations of (13) KGBVs situated in Rajanna Sircilla District through the suitable executing agency.

The details are as follows:

| Sl. No. | Name of the KGBV | Estd. cost (Rs. in lakhs) |
|---|---|---|
| 1 | KGBV, Boinpally | 5.000 |
| 2 | KGBV, Chandurthy | 58.000 |
| 3 | KGBV, Ellanthakunta | 8.000 |
| 4 | KGBV, Gambhiraopet | 13.000 |
| 5 | KGBV, Konaraopet | 56.000 |
| 6 | KGBV, Mustabad | 58.000 |
| 7 | KGBV, Rudrangi | 8.000 |
| 8 | KGBV, Sircilla | 8.000 |
| 9 | KGBV, Thangallapally | 53.000 |
| 10 | KGBV, Veernapally | 8.000 |
| 11 | KGBV, Vemulawada (Rural) | 8.000 |
| 12 | KGBV, Vemulawada (Urban) | 5.000 |
| 13 | KGBV, Yellareddypet | 56.000 |

**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలకు 1 కోటి35 లక్షల రూపాయలు మంజూరు అయినవి. ఇందులో చందుర్తి కేజీబీవీ కి 58 లక్షల రూపాయలు, కొనరావుపేటకు 56 లక్షల రూపాయలు, రుద్రంగికి ఎనిమిది లక్షల రూపాయలు, వేములవాడ రూరల్ మండలానికి ఎనిమిది లక్షల రూపాయలు, వేములవాడ అర్బన్ కు 5 లక్షల రూపాయలు సర్వ శిక్ష నిధులు, రుద్రంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 36 లక్షల 90000 /-, వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 24 లక్షల 15 వేల రూపాయలు, 19 లక్షలు, చందుర్తి 18 లక్షల 47 వేల రూపాయలు, మొత్తం 96 లక్షల 62 వేల రూపాయల నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు.

ఈ నిధులతో ఆయా కళాశాలలో, పాఠశాలలో బిల్డింగ్, మరమ్మత్తులకు, విద్యుత్, త్రాగునీటి మరమ్మతులు, పారిశుద్ధ్య అవసరాలకు వినియోగించుకోనున్నారు. నిధులు మంజూరుకు కృషి చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కళాశాలల సిబ్బంది, విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. పాఠశాలల్లో, కళాశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com